ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు, fb.com/vaartha

PUBLISHED FROM ONGOLE GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, , WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA,TADEPALLIGUDEM,SRIKAKULAM

23-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 112, పేజీలు : 12 వెల : 6.50

**మణిపూర్‌లో మళ్లీ టెన్షన్**
**రంగంలోకి దిగిన ఆర్మీ** 9లో

**శ్రీనగర్‌లో జి-20 సన్నాహక సదస్సు**



ప్రముఖ నటుడు

## శరత్ బాబు కన్నుమూత

దీర్ఘ అస్వస్థతతో ఆసుపత్రిలో మృతి

1973లో 'రామరాజ్యం'తో చిత్రరంగ ప్రవేశం

300 పైగా చిత్రాలలో నటించి విలక్షణ నటుడుగా ఖ్యాతి

నేడు చెన్నైలో అంత్యక్రియలు

ప్రధాని, సిఎంలు సహా పలువురు ప్రముఖుల నివాళులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 22 ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు శరత్‌బాబు (71) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. గత ఏప్రిల్ 20వ తేదీన ఏఐజీ ఆసుపత్రిలో చేరిన శరత్‌బాబు నెల రోజులపాటు మృత్యువుతో పోరాడి సోమవారం కన్నుమూశారు. కొద్దినెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న శరత్‌బాబు మొదట బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఏప్రిల్ 20వ తేదీన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి శరత్‌బాబును కుటుంబ సభ్యులు తరలించారు. వయస్సు మీద పడడంతో వచ్చిన అనారోగ్య సమస్యలకు తోడు శరీరం మొత్తం విషతుల్యం కావడంతో ≫2



## కారును ఢీకొట్టిన టిప్పర్ ముగ్గురు యువకులు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

**అమలాపురం బ్యూరో, మే22, ప్రభాతవార్త:** 216 జాతీయ రహదారి ముమ్మిడివరం మండలంలోని బొండాయి కోడు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఆదివారం అర్థరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేరూరు నారాయణ పేటకు చెందిన దొంగ నాగ వెంకటస్వామి (31), అదే గ్రామానికి చెందిన గంజా కృష్ణ (34), అమలాపురం రూరల్ మండలం రంగాపురంకు చెందిన యనమదల రమేష్ కుమార్ (32)లు మృతిచెందగా, కొంకాపల్లికి చెందిన అల్లు అనీల్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీరు నలుగురు టాటా ఇండికా కారులో యానం వెళ్లి తిరిగివస్తుండగా శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న టిప్పర్ను ఢీకొనడంతో అక్కడికక్కడే గంజా కృష్ణ మృతిచెందగా, నాగ వెంకట స్వామి ఏరియాఆసుపత్రిలో మృతిచెందాడు. రమేష్ కుమార్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. అల్లు అనీల్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న ఆహార కమిటీ సభ్యుడు జక్కంపూడి కిరణ్ ప్రమాదం జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను అంబులెన్స్‌లో అమలాపురం తరలించే పనిలో సహాయం అందించారు. వెంకటస్వామి వెల్డర్‌గాను, రామకృష్ణ తాపీ మేస్త్రీ గానూ, రమేష్‌కుమార్ ఆటోడ్రైవర్‌గా, అనీల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం వెంకటస్వామి పెళ్లి రోజు కావడంతో వీరంతా యానం వెళ్లి పార్టీ చేసుకున్నట్లు సమాచారం. పార్టీ ముగించు ≫2

బందరు పోర్టు నిర్మాణంతో

# 4 రాష్ట్రాలకు లాభం

పోర్టుకు శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్

24నెలల్లో బందరు రూపురేఖలు మారతాయి

4 నెలల్లో అందుబాటులోకి ఫిషింగ్ హార్బర్



సోమవారం బందరు పోర్టు శంకుస్థాపనకు ముందు సముద్రునికి పూజలు చేసి, గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం జగన్

**విజయవాడ, మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీతో సహా మరోనాలుగు రాష్ట్రాలకు బందరు పోర్టు నిర్మాణంతో ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పోర్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగాని 25వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. బందరుకు విపక్షనేత తీరని అన్యాయం చేసాడన్నారు. పేదల ఇళ్ళ స్థలాలు తన ప్రభుత్వహయంలో ఇవ్వలేని చంద్రబాబు తమిచ్చిన నివేశన స్థలాలను స్మశానాలతో పోలుస్తున్న సంస్కారహీనుడన్నారు. పోర్టు రాకుండా అడ్డంకులు పడ్డారన్నారు. ఆ అడ్డంకులన్నింటి అధిగమించామన్నారు. బందరులో మరో నాలుగు నెలల్లో ఫిషింగ్ హార్బరు అందుబాటులోకి వస్తుందన్నారు. మూడు నెలల్లో మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. బందరు పోర్టు నిర్మాణ పనులకు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేసారు. బందరు మండల పరిధిలోని తపసిపూడిలో సముద్రుడికి వేదమంతోచ్చరల నడుమ హారతిల్చిన తరువాత గంగమ్మకు పూజచేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. బందరు పోర్టు నిర్మాణ పనులను ఆరంభించారు. పోర్టు డెవలప్‌మెంట్ గ్రేటర్ పైలాన్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. తపసిపూడి తీరంలో బ్రేక్‌వాటర్ పనులను జెండా ఊపి శ్రీకారం చుట్టారు. పోర్టు నిర్మాణం మచిలీపట్టణం ప్రజల చిరకాల కలగా ఉంది. ఈ పోర్టు గతంలో నిర్మాణానికి గతంలో పలు ప్రయత్నాలు జరిగాయి. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి, దివంగతముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య హయాంలో నిర్మాణానికి కొన్ని అడుగులు ముందుకు పడినా అవి ముందుకు సాగలేదు, సీఎం జగన్ ప్రజా సంకల్పపాదయాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో బందరు పోర్టును తాను ముఖ్యమంత్రి అయితే నిర్మించి తీరుతానని స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో ఆయన పోర్టు నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించారు. ఇందుకు సంబంధించిన న్యాయ పరమైన సమస్యలు ఎదురైనప్పటికి వాటి పరిష్కారం తరువాత పోర్టునిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ అడుగులు ముందుకు వేసారు. పోర్టు నిర్మాణ మొదటి దశలో వివిధ పనులకు రూ.5,155,73 కోట్లు పెట్టుబడి అవసరమని అంచనా వేసారు. పోర్టు నిర్మాణాన్ని విడుతల వారిగా చేయాలని ప్రభుత్వం బావిస్తోందని వివరించారు. మొదటి విడుతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీపర్పస్ బెర్తుగా రెండు జనరల్ కార్గోబెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ≫2



సోమవారం పోర్టు మోర్స్‌బైలో ప్రధాని మోడీని పపువా న్యూగినియా అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరిస్తున్న గినియా గవర్నర్ జనరల్ సర్ బాబ్ దాదే

## మీతోనే ఉంటాం.. మీరే మా సౌత్ లీడర్

పపువా న్యూగినియా ప్రధాని జేమ్స్ మరాపే

**పోర్ట్‌మార్స్‌బీ(పపువాన్యూగినియా), మే 22:** పసిఫిక్ ద్వీపకల్ప దేశాలు నేడు భారత ప్రధాని నరేంద్రమోడీని దక్షిణాది ప్రపంచనేతగా పరిగణిస్తున్నాయని, భారత్ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికల్లో ఈదేశాల వాణిని ప్రధానిమోడీ వినిపించాలని పపువాన్యూగినియా ప్రధాని జేమ్స్ మరాపే విజ్ఞప్తిచేసారు. పసిఫిక్ దేశాలు ఇటీవలి కాలంలో రష్యా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ప్రధాని చెపుతూ ఇంధనధరలు, విద్యుత్ ట్యారిఫ్‌లు పెరిగాయని, ఆహార ఉత్పత్తులు పెరిగి ద్రవ్యోల్బణం ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తంచేసారు.
ఫిపిక్ సదస్సుకు సహాధ్యక్షునిగా వ్యవహరించిన గినియా ప్రధాని తన ప్రసంగంలో మాట్లాడుతూ మీరేఇపుడు గ్లోబల్‌సౌత్‌లీడర్. మాదేశాలు అన్నీ కూడా మీ వెంటే అంతర్జాతీయ ≫2

# అవినాష్ అరెస్ట్‌కు పోలీస్ ఆపరేషన్?

సిబిఐ వర్సెస్ స్టేట్ పోలీస్

కర్నూలులో విశ్వభారతి హాస్పిటల్ వద్ద హైడ్రామా

మరోమారు మీడియాపై దాడి చేసిన అవినాష్ టీం



తల్లి ఆనారోగ్యం కారణంగా విచారణకు రాలేనంటూ సిబిఐకి మరో లేఖ

సుప్రీం కోర్టులో బెయిల్ పిటీషన్‌పై విచారణనకు ఆటంకం

ముందస్తు బెయిల్ వచ్చే వరకు హైడ్రామా నడిపేందుకు సిద్ధం

బెయిల్ రాకముందే అరెస్ట్ చేయాలంటూ సిబిఐ పట్టుదల

**కర్నూలు, మే 22, ప్రభాతవార్త :** అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాల్సిందేనని ముందుకు కదులుతున్న సిబిఐ అధికారులు..తాము సహకరించమంటూ చేతులెత్తేసిన ఏపీపోలీసులు... అరెస్టు చేసేందుకు వస్తే ఎంతకైనా తెగిస్తామంటూ ఆందోళన చేస్తున్న అవినాష్‌వర్గీయులు... పోలీస్ ఆపరేషన్ చేసేందుకు కేంద్ర బలగాలను రంగంలో దింపుతున్న సిబిఐ..శాంతి భద్రతలకు భంగం కలగకూడదంటూ స్థానిక పోలీసులు.. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో జరగాల్సిన యాక్షన్ సన్నివేశం కానీ ఇది కర్నూలు నగరంలో జరుగుతుంది. గత మూడు రోజులుగా సాగిన అవినాష్ అరెస్ట్‌కు సంబంధించిన హైడ్రామా సోమవారం క్లైమాక్స్‌కు చేరుకుంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు పోలీస్ ఆపరేషన్ తప్పదా లేక అంతకు మించి కమాండో ఆపరేషన్ అవసరమా అన్న చర్చ ఆసక్తికరంగా మారింది. అయితే పోలీస్ ఆపరేషన్ చేస్తే ఎవరెవరి మధ్య ఉంటుంది అంటే ఇక్కడ వ్యంగ్యుక్తులు వినిపిస్తున్నాయి. పోలీస్ ఆపరేషన్ జరిగితే ఏపీ స్టేట్ పోలీస్ వర్సెస్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ మధ్యలో పోలీస్ ఆపరేషన్ జరుగుతుందా... లేక సిఆర్పీఎఫ్ వర్సెస్ అవినాష్ రెడ్డి టీం అన్న యాంగిల్‌లో జరుగుతుందా చర్చ జరుగుతోంది. అవినాష్ ఉన్న ప్రాంతం పూర్తిగా హాస్పటల్ జోన్ కావడంతో అక్కడకు పెద్ద సంఖ్యలో పోలీసులను అనుమతించం అన్న ధోరణిలో స్థానిక పోలీసులున్నారు. ఏది ఏమైనా కర్నూలు వేదికగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్‌కు సంబంధించి హై డ్రామ నడుస్తోంది.
కడప మాజీఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా ఉన్న అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరు కావడం లేదు అన్నది తాజా సంఘటనలో ప్రధాన అభియోగం. వారు విచారించి అరెస్టు చేస్తారా, లేక 41 సీఆర్పీసీ నోటీసులతో పంపిస్తారా అన్న విషయంలో ఇంకా స్పష్టతలేదు. కానీ అవినాష్ బృందంలో మాత్రం విచారణకు వెళితే అరెస్ట్ ఖాయమన్న ఆలోచన ఉంది. దీంతో ఈనెల 16వ తేదీ నుంచి విచారణకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్నారు. 16వ తేదీ నుంచి విచారణకు హాజరు కావాలన్న సిబిఐ నోటీస్‌కు రాజకీయ పనులను కారణంగా చూపించారు. తర్వాత 19వ తేదీ ఆయన తల్లి లక్ష్మమ్మ ఆరోగ్యం బాగోలేదంటూ మరో లేఖ రాశారు. చివరకు సోమవారం సిబిఐ విచారణకు హాజరు కాలేనంటూ మరోమారు లేఖ రాశారు. తన తల్లికి ఇంకా అనారోగ్యంగానే ఉందని కావున తాను విచారణకు హాజరు కాలేనని లేఖలో సూచించారు. అయితే ఇంకో విశేషమేంటంటే ఇక్కడ సిబిఐకి లేఖలు రాస్తూనే యాంటిసిపేటరీ బెయిల్ కోసం అవినాష్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. హైకోర్టు వేసవి సెలవులలో ఉండడంతో ఆయన పిటిషన్ విచారణకు స్వీకరించలేదు. దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు వస్తుంది అనుకున్నారు. హైకోర్టులో తమ యాంటీసిపేటరీ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు సుప్రీం కోర్టు సోమవారం విచారించి ఆదేశాలు ఇస్తుంది అనుకున్నారు. అయితే అక్కడ కూడా ఆయనకు చుక్కెదరయింది. వెకేషన్ బెంచెస్ పనిచేస్తున్నందున పిటీషన్‌కు వెకేషన్ బెంచ్‌కు సంబంధించిన నెంబర్ తీసుకోవాలని సూచించారు. దీంతో విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది. మంగళవారం సుప్రీంకోర్టు విచారించి ఒక రాజకీయనాయకుడు అందునా తన తల్లి అనారోగ్యకారణం ఇతర కారణాలతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పిటిషన్ను విచారించాలని హైకోర్టుకు సూచించే అవకాశం ఉందని న్యాయని పుణులు చెబుతున్నారు. సుప్రీం ≫2

## టీచర్ల బదలీ మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** బదలీలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏపీ ప్రభుత్వం తీపి కబరు చెప్పింది. ఇప్పటికే బదిలీ ప్రక్రియను ప్రారంభించామని విద్యాశాఖా మంత్రి బొత్ససత్యనారాయణ తెలిపిన నేపథ్యంలో సోమవారం ఇందుకు సంబంధించిన విధి, విధానాలు, మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మార్గదర్శకాలను అనుసరించి 8 ఏళ్ళు ఒకే చోట పని చేసిన ఉపాధ్యాయులు తప్పని సరిగా బదిలీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త జిల్లాలు యూనిట్‌గా టీచర్ల బదిలీలను ఏపీ ప్రభుత్వ విద్యాశాఖ నిర్వహిస్తోంది. ఈ నెల 31లోపుగా ఉపాధ్యాయుల పదవి విరమమణతో ఖాళీ అవుతున్న ఉపాధ్యాయుల పోస్టులతోనే రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టనుంది. బదిలీల ద్వారానే వాటి భర్తీ చేస్తోంది. టీచర్లు బదిలీ కోసం ప్రభుత్వం జీవో నెం 47ని విడుదల చేసింది. ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశమైన తరువాతనే బదిలీలపై నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబంధించిపలుపర్యాయాలు ఉద్యోగసంఘాల ≫2

## రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా..

మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ, మే22, ప్రభాతవార్తప్రతినిధి:** క్రియాశీలక రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నానని ఏపీ మాజీ మంత్రి, మచిలీపట్టణం ఎమ్మెల్యే వెంకట్రామయ్య(నాని) వ్యంగ్య వ్యాఖ్యానం చేసారు. సీఎం జగన్ సమక్షంలోనే నాని ఒక వ్యక్తి చేసిన కామెంటుకు బదులుగా సెటైరికల్‌గా అన్నారు. బందరుపోర్టుకు సీఎం జగన్ తపసిపూడిలో శంకుస్థాపన చేసారు. అనంతరం నగరంలోని జిల్లా పరిషత్ కూడలి సమీపంలోని మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సభలో నాని మాట్లాడుతూ బందరు భవిష్యత్తు రూపురేఖలు ఇక మారిపోతాయన్నారు. బందరు అభివృద్ధికి సీఎం జగన్ ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు. నగరంలో వైద్యకళాశాల వస్తుందని ఎవరైనా ఉహించారా? అన్నారు. 2021లో మంజూరు చేయడమే కాకుండా 2023లో పూర్తి స్థాయిలో కళశాల ప్రారంభమవుతుందన్నారు. ఇదంతా నాకే కలగా ఉందన్నారు. సుమారు 64 ఎకరాల్లో రూ.550కోట్లతో మెడికల్ కళాశాలను మంజూరు చేసారన్నారు. ఇప్పటి వరకు ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాలను బెజవాడకే తరించుకుని పోయారన్నారు.
పాత కలెక్టరేట్ కార్యాలయం తప్పితే ఏపీ ≫2



సోమవారం కావలిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

## భూకుంభకోణాలపై పోరాటం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**కావలి(నెల్లూరు), మే 22 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగిన అవినీతి, భూకుంభకోణాలు, గ్రావెల్ మాఫియా, అక్రమాలపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన, బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, గ్రావెల్ మాఫియా, అధికార దుర్వినియోగం తదితర వాటిపై వెంటనే ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కావలిలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో కావలి ఎమ్మెల్యే అవినీతిపై వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన బిజెపి నేతలపై పోలీసులు చేసిన దుర్మార్గపు దుశ్చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ చర్యలను నిరసిస్తూ మంగళవారం గవర్నర్‌ను కలుస్తున్నామని హెచ్చరికలు చేశారు. మండల, అసెంబ్లీ స్థాయిల్లో స్థానికంగా జరిగిన అవినీతిపై చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం 9 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. బూత్ స్వశక్తీకరణ అభియాన్‌లో భాగంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై అవగాహనతో కూడిన చర్చ జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సర్పంచ్‌లకు కేటాయించిన నిధుల దుర్వినియోగంపై, గ్రామస్థాయిలో జరిగిన అవినీతిపై చార్జ్‌షీట్ వేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బూత్ స్వశక్తీ అభియాన్‌లో భాగంగా 40 వేల పోలింగ్ బూత్‌లకుగాను 20 వేల పోలింగ్ బూత్‌లకు అధ్యక్షులు, కమిటీలను నియమించడం జరిగిందన్నారు.

**బిసిలను అణిచివేస్తున్న జగన్ ప్రభుత్వం:** బిసిలను జగన్‌రెడ్డి ప్రభుత్వం అణిచివేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు దుయ్యబట్టారు. బిసిల అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా కేవలం 2 లక్షలు మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. బిసిలపై జరిగిన అన్యాయం, దౌర్జన్యాలు, అక్రమాలపై బిసిల ≫11

# 4 రాష్ట్రాలకు లాభం

≫ ఒకటి మళ్లీ పర్సన్‌బెర్గ్‌గా రెండు జనరల్ కార్గోబెర్తులు,ఒక బెర్తు బొగ్గు ఎగుమతి కోసం కేటాయిస్తారు.ఈ పోర్టు నిర్మాణం పూర్తయితే 80వేల టన్నుల బరువుతో వచ్చే భారీ ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్టణం పోర్టుకు రాగలుగుతాయి.ఈ పోర్టు నిర్మాణ పనులు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కి అప్పగించారు.పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ జెడ్పీ సెంటర్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకున్నారు.అనుమ్యం సభా వాఖరైన సభా ప్రాంగణం నుంచి సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బందరు పోర్టు పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుతున్నందుకు,బందరు ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు.పోర్టు నిర్మాణ పనులకు సంబంధించి పేర్ని నాని అన్న పడిన తాపత్రయాన్ని సీఎం జగన్ ప్రస్తావించారు.బందరు పోర్టు ప్రజల చిరకాల స్వప్నం అన్నారు.అన్ని సమస్యలను అధిగమించి పోర్టుకు లైన్‌క్లియర్ చేసామన్నారు.బందరుకు సముద్రతీరంలో వందల ఏళ్ల చరిత్ర ఉందని గుర్తు చేసారు.పోర్టు నిర్మాణం గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. మేము వచ్చిన తరువాత బందరు వాసుల కలను నెరవేర్చామన్నారు.కృష్ణా జిల్లా చరిత్రను మార్చబోయే అద్భుతంగా పోర్టు మారబోతుందన్నారు.35.12 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో బందరు పోర్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు.పోర్టు కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను చేపడుతున్నామన్నారు.గుడివాడ- మచిలీపట్నం రైల్వేలైన్‌కు పోర్టు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు కూడా ఇది చేరువలో ఉంటుందన్నారు.పోర్టు ఆధారిత పరిశ్రమల వల్ల లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు.బందరుకు శతాబ్దాల చరిత్ర ఉందన్నారు.పోర్టు విషయంలో మనకు రావాల్సిన అన్ని మతులు వచ్చాయన్నారు.ఈ పోర్టు రూ.5156 కోట్లతో ,నాలుగు బెర్తులతో ఈ పోర్టు ప్రారంభమవుతుందన్నారు. ట్రాఫిక్ పెరిగే కొద్ది బెర్తులను పెంచి 116 మిలియన్ టన్నుల వరకు సామర్థ్యం పెంచే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు మచిలీ పట్టానికి తీవ్ర ద్రోహం చేసారన్నారు.బందరులో పోర్టు రాకూడదని చంద్రబాబు ఎన్నో కుయుక్తులు చేసాడు.పోర్టు ఇక్కడ రాకూడదని తపన, తాపత్రయపడ్డాడు.22 గ్రామాలు తీసుకోవాలి,33 వేల ఎకరాలు తీసుకోవాలని నోటిఫై చేసాడన్నారు.రైతులు భూములను అమ్ముకునే స్వేచ్ఛలేకుండా చంద్రబాబు చేసాడన్నారు.దీని వల్ల పోర్టు అడుగుడు చంద్రబాబు ఎత్తుగడ వేసాడన్నారు. ఇక్కడ ప్రజలు బాగుపడకపోతే అందరు అమరావతిలో తాను బినామీ పెట్టుకున్న భూములను విపరీతమైన ధరలు పెంచి అమ్ముకోవచ్చని భావించాడన్నారు. పోర్టుకు ఇప్పుడు చంద్రబాబువంటి వారి కుట్రల కారణంగా ఏర్పడిన గ్రహణాన్ని తొలగిపోయాయన్నారు.ఇక అడుగులు వేగంగా ముందుకు పడతాయనే నమ్మకాన్ని వ్యక్తం చేసారు.పోర్టుకు సంబంధించిన రోడ్డు, రైలు మార్గాలకు కేవలం 250 ఎకరాలను మాత్రమే తీసుకున్నామన్నారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వులు చూడాలంటూ నానికి చెప్పాను.రైతులందరి సంతోషం మధ్య ఆ భూములు తీసుకుని మంచి పోర్టు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.ప్రభుత్వ భూముల్లో 4వేల ఎకరాల్లో ఆధారిత పరిశ్రమలు వచ్చేట్లుగా కార్యచరణ చేస్తున్నామన్నారు.24 నెలల్లో ఈ ప్రాంత రూపు రేఖలు మారుతాయన్నారు. పెద్ద,పెద్ద ఓడలు మచిలీపట్టణంలో కన్పిస్తాయన్నారుమచిలీపట్టణం రూపు రేఖలు మారుతున్నాయన్నారు.గతంలో బందరు జిల్లా హెడ్ క్వార్టర్‌గా ఉన్నప్పటికి జిల్లా కలెక్టరుతో సహా ఒక్క అధికారి ఇక్కడ ఉండేవారు కాదన్నారు.వారం రోజుల్లో ఒక రోజు వస్తే అదే పదివేలు అన్నట్లుగా అధికారులు ఉండేవారన్నారు.ఇప్పుడు కలెక్టర్‌తో సహా మొత్తం యంత్రాంగం ఇక్కడే ఉంటుందన్నారు.బందరు విద్యార్థులు ఇక్కడే మెడికల్ విద్య పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కళాశాల ప్రారంభం కావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బందరు పోర్టు నిర్మాణంతో కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణకు,ఛత్తీస్‌గఢ్,కర్నాటకకు ప్రయోజనం ఉంటుందన్నారు. ఎరువులు,బొగ్గు, వంట నూనెలు, కంటైనర్లు దిగుమతులకు ఈ పోర్టు అనువుగా ఉంటుందని అంచనా అన్నారు.ఈ పోర్టు క్లింకర్,గ్రానైట్ బ్లాక్,మొక్క జొన్న వంటి ఎగుమతికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.పోర్టు అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేలమందికి ఉపాధి లభించనుందన్నారు.మన పిల్లలకు బందరులోనే స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏ సమయంలోనైనా మత్స్య సంపదను ఒడ్డుకు తెచ్చుకునేందుకు ఇక్కడే రూ.420కోట్లు ఫిషింగ్ హార్బర్ పనులు కూడా జరుగున్నాయన్నారు.60శాతం పనులు పూర్తయ్యాయన్నారు.మరో నాలుగు నెలల్లో అందుబాటులోకి ఈ హార్బర్ వస్తుందన్నారు.అందులో ఐమిటేషన్ జ్యూయలరీ తయారీకి మద్దతుగా ,పాదయాత్రలో ఇచ్చిన హామీకి తగ్గట్టుగా రూ.7.60 యూనిట్ ధరను రూ.3.75 అడుగులకు తగ్గించామన్నారు. రాష్ట్రంలో పోర్టులకు సంబంధించి మన ప్రభుత్వం వాటిక మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని 2025-2026 నాటికి అదనంగా మరో 110మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని జోడిస్తున్నామన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయితే ఉన్న పోర్టులు నాలుగు అన్నారు.అయితే అదనంగా రూ.16వేల కోట్లతో రామాయపట్నం,మచిలీపట్నం మూలపేటలో జోరుగా అడుగులు పడుతున్నాయన్నారు.కాకినాడ గేట్వే ప్రాజెక్టు అడుగులు ముందుకు పడ్డాయన్నారు.పేదలకు ఇళ్ల స్థలాలను మనం అందిస్తే వాటిని చంద్రబాబు స్మశానంతో పోలుస్తూన్నాడన్నారు.అతని తాను అధికారంలో ఉన్నప్పుడు ఒక్క సెంటు పేదలకు ఇవ్వలేదన్నారు.మనం ఇస్తే కుళ్లు మోతుతనంతో వాటిని స్మశానంతో పోలుస్తున్నాడన్నారు. మంచిచేసిన మీ బిడ్డ ఎన్నికల్లో గెలవడమే కష్టమని, మీ బిడ్డ పొరాన్ని మీకు మంచి జరిగి ఉంటే,మీరే సైనికులుగా నాకు తోడుండడన్నారు.మంత్రులు ఆర్కె రోజా,గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్,ఎంపీ వల్లభనేని బాలశౌరి.మాజీ మంత్రి పేర్నినాని,ఎంఎల్ఎలు సామినేని ఉదయభాను,కైలే అనిల్‌కుమార్,సింహాద్రి రమేష్,కొక్కిలగడ్డ రక్షణనిధి,కొలుసు పార్థసారధి, మేకా ప్రతాప అప్పారావు,మొండితోక జగన్మోహనరావు,దూలం నాగేశ్వరరావు,వసంత కృష్ణపసాద్,ఎంఎల్‌సీ జయ మంగళ వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బందరు పోర్టు శంకుస్థాపనకు సూచనగా పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం సీఎం జగన్,మంత్రులు,ఎంఎల్ఎలు

| SINGAM KUIL YELLOW MONDAY — DrawDate on:22/05/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:188 | DAY - KUIL SERIES Dr No:188 |
| 1st Prize Rs.100000/- 578894 | 1st Prize Rs.100000/- 936839 |
| 2nd Prize Rs.7000/- 58148 | 2nd Prize Rs.7000/- 52466 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11479 14752 15231 45736 45764 | 01295 11947 12045 16680 31647 |
| 49674 62720 64326 80051 93424 | 39194 62485 72828 79967 91228 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1097 2620 2786 3302 4878 5966 6832 | 0611 1384 2122 2513 3414 3491 6271 |
| 7561 8198 8814 | 6891 7907 8312 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1513 2022 2789 6454 8347 8349 8454 | 0378 0501 3114 3323 6358 7280 7483 |
| 9166 9376 9918 | 8818 9088 9488 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0415 1548 3051 4234 5454 7226 8876 | 0000 1180 2536 4223 5879 7900 9238 |
| 0439 1620 3087 4449 5701 7416 8972 | 0017 1188 2668 4431 5916 8148 9367 |
| 0488 1671 3233 4476 5800 7440 9121 | 0036 1345 2673 4610 6097 8152 9393 |
| 0519 1921 3437 4493 5811 7648 9202 | 0152 1382 2924 4738 6309 8274 9534 |
| 0812 1983 3450 4497 5907 7658 9289 | 0567 1467 3340 4766 6322 8451 9564 |
| 0813 2033 3506 4579 6093 7688 9305 | 0579 1499 3418 4924 6431 8530 9641 |
| 0941 2192 3582 4643 6137 7852 9327 | 0651 1704 3447 5083 6440 8551 9691 |
| 1058 2221 3809 4847 6138 7949 9709 | 0672 1708 3465 5097 6625 8583 9767 |
| 1081 2323 3888 4997 6334 8085 9787 | 0776 1924 3520 5137 7032 8587 9769 |
| 1146 2493 3904 5026 6712 8256 9975 | 0791 2075 3526 5223 7037 8687 9806 |
| 1371 2547 4009 5136 6744 8332 | 0884 2174 3577 5249 7063 8740 |
| 1433 2633 4058 5250 6962 8442 | 0948 2218 3585 5327 7089 8745 |
| 1437 2665 4092 5278 7035 8574 | 1010 2375 3634 5346 7486 8983 |
| 1497 2742 4150 5417 7208 8601 | 1065 2436 3836 5635 7563 9069 |
| 1539 2961 4180 5426 7212 8737 | 1173 2442 4083 5730 7751 9142 |

| ROSA DEAR ROYAL MONDAY — DrawDate on:22/05/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:188 | DAY - DEAR SERIES Dr No:188 |
| 1st Prize Rs.100000/- 471372 | 1st Prize Rs.100000/- 115966 |
| 2nd Prize Rs.7000/- 85960 | 2nd Prize Rs.7000/- 15983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20485 37672 40081 42835 55746 | 12091 18522 22109 25999 34860 |
| 56955 61306 61838 81486 97967 | 41103 46262 49878 78872 96910 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0424 4197 4476 5452 7028 7565 9192 | 0383 1355 1457 1701 3760 5341 5870 |
| 9573 9702 9849 | 7857 8596 8833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2249 3842 4659 4742 5264 5644 6266 | 0168 0660 1050 2097 2855 4230 6751 |
| 7851 7903 9959 | 6806 8160 8418 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0288 1318 2981 4560 6087 7607 9076 | 0267 1210 2159 3441 5518 7110 9017 |
| 0323 1327 3090 4569 6183 7653 9134 | 0273 1275 2264 3769 5567 7120 9073 |
| 0541 1353 3122 4782 6351 7739 9171 | 0335 1299 2330 3876 5765 7217 9294 |
| 0543 1358 3304 4824 6468 7756 9370 | 0356 1300 2450 4222 5829 7315 9306 |
| 0605 1374 3389 4915 6507 7785 9529 | 0363 1418 2753 4233 5835 7471 9356 |
| 0682 1461 3411 4965 6516 8091 9692 | 0390 1452 2931 4281 5853 7591 9384 |
| 0783 1588 3497 5300 6536 8251 9696 | 0411 1523 2968 4300 5915 7629 9437 |
| 0850 1821 3498 5326 6661 8262 9785 | 0542 1527 2989 4497 6083 7665 9753 |
| 0861 2034 3834 5518 6731 8329 9790 | 0543 1673 3025 4599 6401 7809 9778 |
| 1064 2358 3934 5626 6760 8425 9962 | 0616 1685 3160 4614 6432 7975 9986 |
| 1072 2539 4100 5666 7003 8475 | 0637 1803 3324 4843 6543 8255 |
| 1107 2598 4120 5841 7195 8486 | 0901 1945 3368 4906 6660 8433 |
| 1170 2671 4226 5883 7413 8653 | 0926 1991 3411 5091 6703 8732 |
| 1259 2686 4434 5967 7480 8920 | 1141 1995 3425 5309 6719 8812 |
| 1296 2710 4523 5972 7570 8982 | 1157 2110 3432 5358 7077 8818 |

| THANGAM VAIRAM LUCK MONDAY — DrawDate on:22/05/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:188 | DAY - VAIRAM SERIES Dr No:47 |
| 1st Prize Rs.100000/- 642527 | 1st Prize Rs.50000/- 964248 |
| 2nd Prize Rs.7000/- 90145 | 2nd Prize Rs.7000/- 03332 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09402 10241 14492 19731 27564 | 01667 06942 17766 19521 20116 |
| 35596 74096 80239 85553 98002 | 41163 41490 57151 63015 83456 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1074 2104 2395 2775 2841 3911 4317 | 0005 0356 2834 3403 3977 4269 4369 |
| 7116 8979 9943 | 4626 4799 9693 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1837 2127 5054 5837 6176 6596 7875 | 2141 2389 3143 3375 3437 3818 4927 |
| 8993 9246 9250 | 6051 7338 9267 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 2071 3412 4799 6149 7708 9191 | 0157 1161 2387 4294 6046 7483 9159 |
| 0434 2168 3425 4859 6206 7729 9309 | 0360 1165 2559 4351 6180 7512 9356 |
| 0515 2316 3485 5136 6213 7735 9314 | 0365 1276 2788 4516 6277 7636 9383 |
| 0553 2461 3512 5181 6257 7787 9359 | 0396 1305 2955 4560 6327 7659 9405 |
| 0841 2622 3696 5321 6510 7899 9415 | 0443 1352 3004 4883 6330 7708 9468 |
| 0906 2626 3741 5382 6806 7953 9695 | 0456 1394 3368 4926 6384 7751 9638 |
| 1017 2721 3769 5480 6841 8153 9701 | 0584 1540 3399 5258 6420 7821 9694 |
| 1408 2892 3799 5481 7107 8332 9768 | 0606 1553 3584 5428 6462 7852 9740 |
| 1569 2985 3848 5736 7278 8686 9918 | 0857 1788 3690 5593 6513 8027 9927 |
| 1710 3033 3989 5751 7338 8713 9949 | 0881 1829 3704 5709 6545 8080 9944 |
| 1798 3138 4077 5774 7342 8720 | 0923 1885 3802 5818 6831 8410 |
| 1822 3181 4315 5924 7491 8876 | 0926 2001 3902 5917 7014 8417 |
| 1854 3208 4487 6016 7537 8896 | 0985 2144 4154 5990 7016 8645 |
| 2033 3277 4746 6045 7619 9014 | 0987 2174 4184 5991 7200 8689 |
| 2067 3373 4788 6053 7697 9031 | 0999 2321 4205 5996 7353 9149 |

| NALLANERAM MANI LUCK MONDAY — DrawDate on:22/05/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:188 | DAY - MANI SERIES Dr No:47 |
| 1st Prize Rs.50000/- 346271 | 1st Prize Rs.50000/- 781776 |
| 2nd Prize Rs.7000/- 96774 | 2nd Prize Rs.7000/- 82193 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02545 04274 19133 40283 60066 | 06487 55544 64315 66999 69178 |
| 63488 64188 66991 67487 89264 | 78363 85063 87964 96318 96961 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0113 2913 3370 5287 5329 6653 6844 | 0425 0487 0623 0901 1112 1415 4576 |
| 7155 7508 9435 | 4676 4870 8096 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0224 0988 3195 3474 3682 4354 6035 | 2548 3463 4864 6086 6610 8053 8141 |
| 8636 9840 9853 | 9091 9591 9632 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1104 2749 4297 5882 7600 8985 | 0059 1460 2902 4509 6033 7194 8327 |
| 0034 1167 2974 4360 5895 7898 9000 | 0074 1467 2926 4766 6162 7229 8591 |
| 0358 1298 2975 4390 6048 8003 9397 | 0139 1693 3037 4897 6270 7330 8670 |
| 0391 1445 3000 4714 6491 8076 9416 | 0236 1856 3116 4979 6295 7353 8849 |
| 0484 1450 3095 4840 6542 8224 9637 | 0280 1884 3118 5054 6390 7418 8945 |
| 0577 1505 3267 4871 6590 8266 9646 | 0393 1885 3358 5091 6427 7477 9143 |
| 0661 1727 3364 5002 6722 8303 9801 | 0426 2018 3410 5106 6434 7579 9149 |
| 0762 1768 3387 5277 6971 8421 9825 | 0437 2056 3577 5114 6466 7606 9569 |
| 0766 2085 3433 5310 7067 8426 9876 | 0930 2142 3741 5610 6564 7628 9957 |
| 0795 2138 3543 5356 7139 8429 9942 | 1033 2304 3945 5614 6604 7762 9999 |
| 0808 2221 3569 5536 7150 8524 | 1040 2702 3962 5684 6625 7782 |
| 0866 2399 3679 5565 7299 8563 | 1061 2760 3972 5811 6837 7883 |
| 0874 2454 3896 5699 7401 8635 | 1292 2767 4172 5836 6902 7941 |
| 0940 2503 3979 5762 7472 8699 | 1355 2772 4303 5856 6983 8046 |
| 1073 2602 4275 5845 7551 8822 | 1423 2817 4444 5971 6997 8275 |

| KUMARAN VISHNU SUN MONDAY — DrawDate on:22/05/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:188 | DAY - VISHNU SERIES Dr No:188 |
| 1st Prize Rs.50000/- 452923 | 1st Prize Rs.50000/- 257679 |
| 2nd Prize Rs.7000/- 39332 | 2nd Prize Rs.7000/- 42890 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22755 25318 25903 34597 44680 | 03831 15040 17125 27072 43837 |
| 45019 50214 64216 81901 81950 | 44352 46402 70682 88090 89922 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0497 0771 2196 3268 5551 6367 7435 | 2872 3223 4391 4727 6442 6635 6730 |
| 7450 7575 7703 | 6827 6921 9789 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0763 0973 1362 2851 3205 3492 4146 | 2562 2693 2734 3128 4685 5228 5841 |
| 6194 6979 7625 | 7576 8068 9633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1875 2979 4140 5831 7031 9223 | 0074 1750 2929 4029 5616 7529 9145 |
| 0122 1898 2981 4203 5929 7137 9496 | 0118 1768 3096 4075 5699 7602 9182 |
| 0183 1904 3029 4235 6138 7170 9576 | 0159 1981 3125 4137 5711 7625 9274 |
| 0233 2178 3035 4486 6144 7412 9631 | 0507 2125 3204 4260 5734 7645 9290 |
| 0321 2207 3047 4519 6174 7480 9633 | 0717 2149 3217 4285 5883 7796 9320 |
| 0347 2220 3052 4697 6249 7482 9693 | 0730 2203 3264 4305 5909 8000 9530 |
| 0409 2371 3071 4756 6480 7532 9696 | 0737 2254 3332 4510 6014 8165 9614 |
| 0724 2404 3120 4965 6669 7622 9764 | 0769 2529 3438 4624 6211 8201 9780 |
| 1116 2451 3446 4992 6689 7755 9847 | 0849 2534 3465 4912 6378 8204 9839 |
| 1170 2579 3600 5112 6773 8488 9996 | 0994 2569 3637 5060 6441 8212 9975 |
| 1344 2639 3799 5277 6804 8711 | 1172 2622 3682 5101 6483 8273 |
| 1434 2752 3873 5341 6813 8736 | 1418 2624 3782 5187 6917 8548 |
| 1606 2765 3939 5473 6815 8877 | 1442 2625 3788 5262 7060 8788 |
| 1719 2914 4015 5554 6818 9008 | 1499 2639 3836 5553 7225 8794 |
| 1860 2929 4096 5695 6956 9079 | 1748 2775 3921 5611 7346 9026 |

| SWARNALAXMI LION PEARL MONDAY — DrawDate on:22/05/23 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:188 | DAY - LION SERIES Dr No:47 |
| 1st Prize Rs.50000/- 262407 | 1st Prize Rs.50000/- 237230 |
| 2nd Prize Rs.7000/- 51849 | 2nd Prize Rs.7000/- 59246 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16195 27719 38400 49821 51337 | 15120 26197 26784 37924 48647 |
| 51517 62226 62934 73654 84502 | 59774 61630 72658 83567 94343 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 1424 1464 5017 5806 5809 5978 | 0223 0836 2400 3241 3489 4215 4836 |
| 7293 8274 9433 | 6742 7021 8837 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2112 2297 2399 3358 3511 3519 4906 | 2060 3245 3618 3647 4030 5683 6702 |
| 6097 6345 6384 | 6884 6918 7217 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1989 2864 3898 5540 7068 8359 | 0080 1487 3216 4457 5779 6941 8784 |
| 0392 2005 2890 3975 5594 7098 8379 | 0107 1545 3520 4479 5781 7104 8840 |
| 0644 2091 2896 4028 5649 7198 8635 | 0246 1765 3674 4523 5819 7204 9140 |
| 0665 2259 2977 4646 5850 7206 8724 | 0320 1989 3715 4576 6037 7552 9158 |
| 0698 2287 2982 4661 5906 7342 9086 | 0363 2061 3792 4613 6133 7583 9312 |
| 0786 2488 3082 4761 6186 7349 9516 | 0647 2248 3897 4620 6141 7608 9394 |
| 0840 2616 3096 4820 6200 7492 9674 | 0763 2495 4017 4689 6172 7990 9583 |
| 0856 2653 3168 4911 6359 7511 9802 | 0798 2586 4044 4869 6234 8077 9739 |
| 0920 2694 3217 4935 6398 7725 9809 | 0900 2649 4145 5106 6322 8189 9816 |
| 0947 2712 3257 5083 6427 7793 9911 | 0934 2655 4241 5152 6426 8303 9821 |
| 0952 2773 3309 5162 6575 7935 | 1000 2677 4263 5200 6433 8352 |
| 1236 2785 3364 5192 6720 7965 | 1047 2725 4290 5345 6579 8397 |
| 1604 2792 3425 5259 6863 7981 | 1207 2743 4402 5372 6704 8451 |
| 1683 2809 3529 5370 6912 8126 | 1345 2969 4410 5682 6813 8578 |
| 1740 2856 3733 5508 6987 8254 | 1473 3087 4427 5777 6858 8754 |

# అవినాష్ అరెస్ట్‌కు పోలీస్ ఆపరేషన్?

≫ కోర్టు సూచన మేరకు హైకోర్టు బుధవారం లేదా గురువారం ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించే అవకాశం ఉంది. దీంతో ఆయనకు ముందస్తు బెయిల్ రావడానికి ఇంకా రెండు మూడు రోజులు సమయం పడుతుంది. ముందస్తు బెయిల్ వస్తే ఇక సిబిఐ అరెస్టుకు తాత్కాలికంగా చెక్ పడినట్లే. దీంతో సిబిఐ సైతం పట్టుదలగా ఆయనను అరెస్టు చేయాలని ప్రయత్నాలు ప్రారంభించింది.

సోమవారం ఉదయం సిబిఐ అధికారులు కర్నూలుకు చేరుకున్నారు. కర్నూల్‌లోని విశ్వభారతి హాస్పిటల్‌లో ఉన్న అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సహకరించాలని స్థానిక పోలీసులను కోరారు. ఆ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కు సిబిఐ అధికారులు అధికారిక లేఖ ఇచ్చారు. అయితే సిబిఐ రిక్వెస్ట్‌ను స్థానిక ఎస్పీ నిరాకరించారు. ఇప్పటికే సదరు హాస్పిటల్ వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తిందన్నారు. అవినాష్ రెడ్డి వర్గీయులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా ఉందన్నారు. సిబిఐ అధికారులకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తున్నారని, మీడియాపై దాడి చేస్తున్నారని,కాపలాకు వెళ్ళిన పోలీసులను కూడా రావద్దంటున్నారని, ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుకు తాము సహకరించలేమని జిల్లా ఎస్పీ సిబిఐ అధికారులకు స్పష్టం చేశారు. అంతే కాక తమ రాష్ట్ర పోలీస్ డిజిపితో చర్చించుకోవాలని సిబిఐకి ఉచిత సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో పట్టు వీడని సిబిఐ కేంద్రబలగాలను రంగంలోకి దింపి అరెస్టు చేసేందుకు సిద్ధమయింది. హైదరాబాదు నుంచి సిఆర్పిఎఫ్ బలగాలను రప్పిస్తున్నారు. అదే క్రమంలో కడపలో ఉన్న సిబిఐ బృందాలను కర్నూలుకు రప్పిస్తున్నారు. ఏది ఏమైనా ముందస్తు బెయిల్ వచ్చే లోపే అవినాశ్‌ను అరెస్టు చేయాలన్నది సిబిఐ ఆలోచన. ఇదిలా ఉండగా అవినాష్ వర్గం ఎట్టి పరిస్థితుల్లో అరెస్టుకు సహకరించే విధంగా లేదు. ఇప్పటికే ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున అవినాష్ వర్గీయులు అక్కడ మకాం వేశారు. ఈ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ అవినాష్ రెడ్డి తల్లిని పరామర్శించేందుకు కర్నూలు విశ్వభారతి ఆసుపత్రికి వచ్చారు. ఆమెను పరామర్శించి తిరిగి వెళ్లారు. విజయమ్మ స్వయంగా వచ్చి వెళ్ళింది అంటే ఈ విషయంలో జగన్ మద్దతు కూడా ఉంది అని చెప్పాల్సిన అవసరం లేదని ఆసుపత్రి దగ్గర ఉన్న వైసీపీ శ్రేణులు చెప్పున్నారు. దీంతో సిబిఐని అడ్డుకునేందుకు వారు మరింత గట్టిగా ముందుకు దూకేందుకు సిద్ధపడుతున్నారు. మొత్తానికి కర్నూలు నగరంలో సిబిఐ అధికారులు పోలీసు ఆపరేషన్ చేసి కాని అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏం చేసిన అవసరమైతే అడ్డుకున్న వారిని బలవంతంగా పక్కకు తప్పించి అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని సిబిఐ అధికారులు ఉన్నారు. కాగా శాంతి భద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగిన ఎవర్ని సహించేది లేదన్న కోణంలో స్థానిక పోలీసులు సిద్ధంగా ఉన్నారు. మరి ఈ క్రమంలో ఆందోళన జరిగితే సిబిఐ పక్షాన కేంద్ర బలగాలంటే ఆందోళనకారుల పక్షాన.. అలా కాదంటే శాంతిభద్రల పక్షాన సివిల్ పోలీసులు నిలబడతారా.. అదే జరిగితే ఇరు వర్గాల మధ్య ఎలాంటి పరిస్థితులు చోటుచేసుకుంటాయి అన్న ఆసక్తి నెలకొంది. ఏది ఏమైనా సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం లోపు అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు పథకం రచిస్తున్నారని సమాచారం.

# మీరే మా సౌత్ లీడర్

≫ వేదికలపై నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్దదేశాల్లో నెలకొంటున్న భౌగోళిక రాజకీయాలు, అధికార యుద్ధాలకు మాలాంటి చిన్నదేశాలు సతమతం అవుతున్నాయని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంతో మేం ద్రవ్యోల్బణం దిగుమతిచేసుకున్నామని, ఇంధనం, విద్యుత్ ట్యారిఫ్‌లు ఆకాశానికి చేరుకున్నాయని ఇవన్నీ పెద్దదేశాల క్రీనీడల కారణంగానే మాలాంటి చిన్నదేశాలు సతమతం అవుతున్నాయన్నారు. మా దేశాల సమస్యలను మీనాయకత్వంలోనే జి7, జి20 వంటి దేశాల సదస్సుల్లో వినిపించాలని, మా వాణిని వినిపించాలని, ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, వర్తకం, భౌగోళిక రాజకీయ పరిస్థితులపైనా మాతరపున వాణి వినిపించాలని మోడీని కోరారు. చిన్నదేశాలే అయినా కూడా మాదేశాలను వాటి వర్తకం, వాణిజ్యం ఇతర కార్యకలాపాలకు పెద్దదేశాలు వినియోగించుకుంటున్నాయని మరాపే ప్రస్తావించారు. పసిఫిక్ ద్వీపకల్ప దేశాలతరపున ప్రధానిమోడీ నాయకత్వం వహిస్తే మేం వెన్నంటి నిలుస్తామని, వర్ధమాన దేశాలు, వర్ధమాన ఆర్థివ్యవస్థల హక్కులకు పోరాటానికి సిద్ధం అవుతామని మరాపే పిలుపునిచ్చారు. దక్షిణా ది ప్రపంచదేశాల్లో ఇపుడు అభివృద్ధి సవాళ్లతోకూడుకున్నదని, తమ వనరుల వినియోగంలో లక్ష్యాలు సాధిస్తున్న దేశాలు వాటి ఫలాలను మాకు అందించడంలో వెనకడుగు వేస్తున్నాయని మరాపే చెప్పారు. భారత్ పపువాన్యూగినియా రెండుదేశాల మధ్య ఉన్న సత్సంబంధాలను ఈసందర్భంగా వేదికపై మరాపే ప్రస్తావిస్తూ 14 దేశాల సమస్యలు, ఇబ్బందులు, హక్కులసాధనకోసం అంతర్జాతీయ వేదికలపై సారథ్యం వహించాలని, ఈదేశాలన్నీ తమవెంటే ఉంటాయని పేర్కొన్నారు.

# కారును ఢీకొట్టిన టిప్పర్

≫ కుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాద సమయంలో కారును వెంకటస్వామి నడుపుతున్నాడు. ప్రమాదంలో ముగ్గురు యువకులు వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ముమ్మిడివరం సిఐ ఎం.కొండయ్య ఆధ్వర్యంలో ముమ్మిడివరం, కాట్రేనికోన ఎస్సైలు కే. సురేష్‌బాబు, టి.శ్రీనివాస్‌లు కేసు నమోదు చేసి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. టిప్పర్ డ్రైవర్ డి.ఏగులయ్యను అదుపులోకి తీసుకున్నారు.

# శరత్ బాబు కన్నుమూత


శరత్‌బాబు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జయసుధ, మురళీమోహన్

≫ కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం ఇతర అవయవాలు దెబ్బతిని మల్టి ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారి తీసింది. ఏఐజీ ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యబృందం శరత్‌బాబుకు వైద్య సేవలు అందించినా, చికిత్సకు ఆయన శరీరం సహకరించకపోవడంతో సోమవారం మధ్యాహ్నం 1.32 గంటలకు ఆసుపత్రిలోనే శరత్‌బాబు తుదిశ్వాస విడిచారు. శరత్‌బాబు పార్థీవదేహాన్ని కుటుంబ సభ్యులు చెన్నైలోని ఆయన నివాసానికి తరలించారు. మంగళవారం అంత్యక్రియలు జరుగుతాయి. కాగా శరత్‌బాబు అసలు పేరు సత్యం బాబు దీక్షితులు. హీరోగానే కాకుండా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అనేక సినిమాల్లో శరత్‌బాబు విలక్షణ పాత్రలు పోషించారు. 1973లో రామరాజ్యం సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమలోకి ప్రవేశించిన శరత్‌బాబు చాలా హిట్ సినిమాల్లో నటించారు. రామరాజ్యం, కన్నె వయస్సు,పంతులమ్మ, అమెరికా అబ్బాయి, చిలకమ్మ చెప్పింది, నీరాజనం, సీతాకోకచిలుక, ఓభార్యకథ, అన్వేషణ, ఇది కథకాదు, ఆపద్బాంధవుడు వంటి ఎన్నో సినిమాల్లో శరత్‌బాబు తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు. వెండితెర పైనే కాదు బుల్లితెర వేదికగానూ ప్రేక్షకులకు చేరువగా ఉండాలనుకున్నారు. అందుకే పలు దారావాహికల్లో నటించారు. శరత్‌బాబు నటించిన అంతరంగాలు సీరియల్ ఆయనకు మంచి పేరుతెచ్చిపెట్టింది.

శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసలో 1951 జూలై 31 జన్మించిన ఆయన పోలీస్ ఆఫీసర్ కావాలని కలలుకన్నాడు. కానీ ఆయన కళ్ల సమస్యల వల్ల పోలీస్ కాలేకపోయాడు. ఆతర్వాత ఓ పేపర్‌లో ఆడిషన్ ప్రకటన చూసి సినిమా యాక్టర్‌గా ఆడిషన్‌కు వెళ్లిన ఆయన ప్రముఖ దర్శకుడు బాలచందర్ దర్శకత్వం వహించిన 'నిళల్ నిజమా గిరదు' అనే సినిమా ద్వారా మొదట తమిళ చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా తెలుగులో ఇదికథకాదు సినిమాగా తెరకెక్కింది. ఇందులో శరత్‌బాబు సహచర నటులు కమలాసన్, చిరంజీవి, జయసుధ వంటి గొప్ప నటులతో కలిసి నటించారు. బాలచందర్ తెరకెక్కించిన తెలుగు సినిమాలన్నింటిలో ఏదో ఒక రోల్‌లో కనిపించారు. 'సాగర సంగమం'లో కమల్ స్నేహితుడిగా ఆయన నటన అందరి మనసులను హత్తుకుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఇలా ఆరు భాషల్లో హీరో, విలన్, సహాయనటుడిగా 300కి పైగా చిత్రాల్లో నటించారు. శరత్ బాబు తన సినీ ప్రయాణంలో మూడు సార్లు ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలను అందుకున్నారు. ఇక ఆయన వ్యక్తిగత జీవితంలో మొదట రమాప్రభను పెళ్లి చేసుకుని 1988లో విడిపోగా ..1990లో స్నేహ నంబియార్‌ను పెళ్ళి చేసుకుని ఆమెకు 2011లో విడాకులు ఇచ్చారు. ఇండస్ట్రీలో అందరితో స్నేహితుడిగా ఉంటూ అందరి ప్రేమను అందుకుని..సహజ నటనతో ప్రేక్షకుల హృదయంలో మంచి స్థానాన్ని దక్కించుకున్న శరత్‌బాబు ఆకాల మరణంతో తెలుగు సినీ లోకం మూగబోయింది. ఆయన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులు ఆయనకు నివాళులర్పించారు.

**శరత్‌బాబు విలక్షణ నటుడు: ప్రధాని మోడీ**

సీనియర్ నటుడు శరత్‌బాబు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన తన స్పందనను సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. శరత్‌బాబు గారు విలక్షణమైన, సృజనాత్మక నటుడు అని కొనియాడారు. తన సుదీర్ఘ సినీ జీవితంలో అనేక భాషల్లో అనేక పాత్రలతో ఎప్పటికీ గుర్తుండిపోతారని కీర్తించారు. శరత్‌బాబు ఈ లోకాన్ని విడిచి వెళ్లడం విచారకరం అని మోడీ పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి అభిమానులకు సంతాపం తెలియజేస్తున్నానని వెల్లడించారు.

**పలువురు నటుల నివాళులు:**కాగా..అభిమానుల సందర్శనార్థం శరత్‌బాబు భౌతికకాయాన్ని హైదరాబాద్‌లోని ఫిలించాంబర్ వద్దకు తీసుకువచ్చారు. శరత్‌బాబు భౌతికకాయానికి ఫిలిం చాంబర్ సభ్యులు, మా ప్రతినిధులు నివాళులు ఆర్పిం చారు. నివాళులర్పించినవారిలో సినీ ప్రముఖులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, జయసుధ, రఘుబాబు, మంచు విష్ణు, ప్రభాస్ శ్రీను, నరేశ్, పవిత్ర, శివాజీ రాజా, శివబాలాజీ తదితరులు శరత్‌బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ప్రముఖ నటులు జూనియర్ ఎన్టీఆర్,నాని, సాయిధరమ్‌తేజ్ తదితరు తమ సంతాప సందేశాన్ని పంపారు. ఆయన సినిమా ప్రపంచానికి చేసిన సేవలతో ఎప్పటికీ గుర్తుండిపోతారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

# రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా..

≫ లేకుండా చేశారు.ఆఖరికి సమావేశాలు కుడా బెజవాడలోనే నిర్వహించేవారు.దీంతో మచిలీపట్టణం తన ఉనికి కోల్పోయిందన్నారు.ఈ దశలో మచిలీపట్టణంకు పోర్టు,మెడికల్ కాలేజీ ఇచ్చి పూర్వవైభవాన్ని సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.వయస్సులో జగన్ చిన్నవాడయ్యాడని, లేకుంటే పాదాభివందనవ చేసేవాడినన్నారు. ఈ సందర్భంలోనే నాని ఎండ వస్తుండది,వాన వస్తుంది,వేడిగాలులు వీస్తున్నాయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీఎం జగన్ బాధపడుతున్నారన్నారు.నువ్వ స్టేజీ మీద నుంచి కొందరు అంటున్నారన్నారు.ఈ పరిస్థితి తనకు అర్థమైందని, మరో సారి సీఎం జగన్‌తో సమావేశం అవుతానో లేదో నాకే తెలియదని,అందుకే మాట్లాడుతున్నానని,తప్పదు బాధ భరించాల్సిందేనని నాని చలోక్తిగా మాట్లాడారు.దాంతో అంటే రాజకీయాలు వదిలేస్తున్నారా? అంటూ ఒకరు వ్యాఖ్యానించగా నాని కుడా వ్యంగ్యంగా మాట్లాడారు.నాని తన రాజకీయ భవితవ్యం గురించి వ్యంగ్యంగా మాట్లాడినా ఆయన వచ్చే ఎన్నికల బరిలో ఉండరనే ప్రచారం జరుగుతుంది. రాజకీయాలను వైదొలగక పోయిన తన కుమారుడిని వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిగా నిలపాలనే ఆలోచనతో ఉన్నట్లు ఇప్పటికే నియోజకవర్గంలో కథనాలు విస్తృతంగా వ్యాప్తిలో ఉన్నాయి.నాని రిటైర్‌మెంట్‌పై సెటరికల్‌గా మాట్లాడినా రాజకీయాల్లో ఇప్పుడది వాడివేడి చర్చగా మారింది.సభలో నాని సీఎం జగన్ దృష్టిలో పెట్టిన అంశాలపై ఆయన స్పందించారు. మెడికల్ కళాశాల వద్ద రూ.25 కోట్లుతో ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి, రూ.3కోట్లుతో ఆరు కమ్యూనిటి హాల్ నిర్మాణానికి అంబేద్కర్ భవన అభివృద్ధికి రూ.5కోట్లు కేటాయింపుకు సీఎం జగన్ సభాపూర్వకంగా ఆమోదం తెలిపారు. మరో 12 గ్రామాలకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేయిస్తామని, ఇళ్ళ స్థలాల పట్టాలు ఇస్తామని తెలిపారు.

# మార్గదర్శకాలు విడుదల

≫నాయకులతో చర్చలు జరిపారు,వారికి ఆమోద్యమైన రీతిలోనే ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి చేస్తామన్నారు. అంతే కాకుండా సబ్జెక్ట్ టీచరులు సమస్య తలెత్తకుండా నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ బొత్స ఉపాధ్యాయ సంఘాల నాయకులతో స్పష్టం చేసారు.బదిలీల ప్రక్రియలపై అనుమానాలు ఉంటే వెంటనే చెప్పాలన్నారు.న్యాయస్థానాలకు వెళ్ళిఇబ్బందులు కలిగించవద్దనివిజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

**23-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
చవితి రా.11-12; ఆరుద్ర ఉ.11-31
వర్జ్యం రా. 12-37 ల 02-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** అనుకోని ధన లాభం. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** గృహ యోగం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. మిత్రులతో మనస్పర్థలు.

**తుల:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనంతో ఉండండి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**మకరం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గిరిజనుల చెంతకే తిరుమల సేవలు

## ఏజెన్సీలో భక్తులకు శ్రీవారి దర్శనం ప్రారంభం, రంపచోడవరంలో ఆగమోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**రంపచోడవరం, మే 22 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలో టిటిడి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు ముఖ్య అతిధిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసారు. అనంతరం ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాక్యాత్తు దేశానికే కిర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన అల్లూరి సీతారామరాజు తిరిగిన ఈ ప్రాంతంలో అలానే ఎక్కువ శాతం గిరిజనులు ఉన్న ఈ ప్రాంతంలో కలియుగ ప్రత్యేక్ష ధైవం అయిన వెంకటేశ్వరస్వామిని తీసుకొచ్చి ఈ ప్రాంతంలో నివశించే గిరిజనులకు స్వామివారి దివ్య దర్శనం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో సుమూరు రూ.8 కోట్ల వెచ్చించి ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఆలయంలో ఈరోజునుండి ఈ ప్రాంతంలో ఉండే ప్రజలకు తిరుమలలో ఏవిధంగా అయితే దర్శనం కలుగుతుందో అదేవిధంగా అన్నివేలల స్వామివారి దర్శనం చేసుకోవ్చని తెలిపారు. గిరిజనులు, మధ్యతరగతి ప్రజలు



తిరుమల వచ్చి స్వామివారిని దర్శణం చేసుకోవడానికి ఆర్దికంగా ఇబ్బంది పడతారు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆదేశాలతో గిరిజనులకు చేరువలో ఏజెన్సీ ప్రాంతానికే స్వామివారిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో ఉండే గిరిజనులకు వివాహ శుభాకార్యలకు వివిధ కార్యక్రమాలు చేసుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రూ.2 కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని తెలిపారు. అలాగే గత నెలలో మన్యంజిల్లా సీతంపేట అయిన గిరిజన ప్రాంతంలో కూడా పది కోట్ల రూపాయలతో స్వామివారి ఆలయ నిర్మాణం చేపట్టి, కళ్యాణ మండపం కూడ నిర్మించడమైనదని తెలిపారు. అలాగే ఈ కళ్యాణ మండపాలలో గిరిజనులు ఉచితంగానే కళ్యాణాలు చేసుకునేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిరోజు తిరుమలలో స్వామివారికి ఏవిధంగా నైవేధ్యాలు ప్రసాధంగా అందిస్తారో అదేవిధంగా ఇక్కడకూడా స్వామివారికి నైవేధ్యాలు అందిస్తారని భక్తులకు ఉచితంగా ప్రసాధాలు అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపి మార్గాని భరత్, రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లిధనలక్ష్మి, జేఈవో. వీరబ్రహ్మం. సిఈ నాగేశ్వరరావు, పిఆర్వో డా.రవి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రంపచోడవరం జెడ్పిటిసి పండా లక్ష్మి, యం.పి.పి బంధం శ్రీదేవి, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 28న భోగ శ్రీనివాసమూర్తికి ప్రత్యేక సహస్ర కలశాభిషేకం



**తిరుమల,మే 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆనందనిలయం సన్నిధిలో కొలువైన పంచభేరాలలో ఒకటైన భోగశ్రీనివాసమూర్తికి విశేష పూజలు నిర్వహించనున్నారు. 28వ తేదీ ఆదివారం ఉదయం 6గంటల నుంచి రాత్రి 8.30 గంటల మధ్య శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలి చెంత భోగశ్రీనివాసమూర్తికి అర్చకస్వాములు ఏకాంతంగాప్రత్యేకంగా సహస్రకలశాభిషేకం నిర్వహించనున్నారు. 17 ఏళ్ళగా శ్రీవారి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## శాస్త్రోక్తంగా గోవిందరాజ స్వామి ఆలయ మహాసంప్రోక్షణ, విశేష హోమాలు



**తిరుపతి,మే 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం విశేష హోమాలు నిర్వహిం చారు. ఉదయం 8నుండి 11గంటల వరకు యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విష్వేక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధణ నిర్వహించారు. తరువాత ఉక్తహోమాలు, పంచసూక్త హోమాలు జరిగాయి. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఏఇఒ రవి కుమార్, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయులు పాల్గొన్నారు.



రాకెట్ ప్రయోగ కేంద్రం వద్ద యువికా విద్యార్థులు

## అంతరిక్ష కేంద్రంలో యువికా విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 22 ప్రభాతవార్త:** ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతున్న యువ వైజ్ఞానిక కార్యక్రమం యువికా బృందం సోమవారం శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగ కేంద్రాలను సందర్శించారు. 56 మందితో కూడిన విద్యార్థుల బృందం సోమవారం శ్రీహరికోటలోని పలు ప్రాంతాలను సందర్శించి అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిఎస్ఎల్వి ఎఫ్12ను త్వరలో ప్రయోగించనున్న సెకండ్ లాంచ్ ప్యాడ్ వద్ద విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల వారు ఆనందంగా, ఉత్సాహంగా ఫోటోలు దిగి జ్ఞాపకాలను తమ వెంట తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం ఇంకా కొన్నిరోజుల పాటు జరుగుతుందని ఇస్రో అధికారులు తెలిపారు.


## సాహితీవేత్త ఆచార్య కేతు విశ్వనాధరెడ్డి మృతి పట్ల గవర్నర్, సిఎం సంతాపం

**విజయవాడ,మే22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత సాహితీవేత్త,విద్యావేత్త ఆచార్య కేతు విశ్వనాధరెడ్డి అకాల మృతిపట్ల ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం వ్యక్తం చేసారు.అద్భుత రచనలు చేసిన కేతు విశ్వనాధరెడ్డి తెలుగు సాహిత్యానికి మణిమకుటమని వారు తమ తమ సంతాప సందేశాల్లో అభివృద్ధి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా ఇన్చార్జి దేవులపల్లి అమర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,ఏపీ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ తదితరులు కేతు విశ్వనాధరెడ్డి మృతి సంతాపం తెలిపారు.

# శివలింగం తొలగింపు, నంది చోరీ

## పనసకోనలో దారుణం

**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి చుట్టుపక్కల కొండ కొనల్లోనూ, దక్షిణకైలాసంగా ప్రసిద్దిచెందిన 22 కిలో మీటర్లలో పురాతన కాలం నాటి శివలింగాలు, శివాలయాలు వెలసి ఉన్నాయి.అయితే కొంత కాలం గా కైలాసగిరి కొండకొనల్లో వెలసిన శతాబ్దాల నాటి శివాలయాలు శిధిల మయ్యాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఒగా పని చేసిన ధనపాల్ కైలాసగిరి ప్రాంతాల్లోని శివాలయాలను జీర్ణోధ్ధారణ గావించుటకు ప్రయత్నించారు. గతంలో పనస కోన లో పురాతన కాలం నాటి శివాలయం ఉంది. ఇక్కడకు జనం వెళ్ళె వారు కాదు.కేవలం శివరాత్రి, సంక్రాంతి సందదర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ' సమయంలో మాత్రమే జనం కనబడతారు. ఈ ప్రాంతాన్ని 'హర హర తీర్థం' అంటారు. ఈ కోనలో భక్తులు భక్తి భావంతో వెళ్ళి 'హరోం హర' అంటే నీరు జల జల రాలుతుంది.



పనసకోనలోని శివాలయంలోని శివలింగాన్ని తొలగించిన దృశ్యం

**ఆగస్త్యమహాముని సంచరించిన ప్రాంతం:** శ్రీకాళహస్తి పరిసరాల్లోని కైలాసగిరుల్లో మహాముని ఆగస్త్యమహాముని తపస్సు చేసుకుంటూ ఇక్కడ తనుపూజలు చేసుకొనుటకు వీలుగా శివాలయాలు నిర్మించుకున్నట్లు స్థల పురాణాన్ని బట్టి తెలుస్తుంది.అయితే కాలక్రమంగా ఈ ప్రాంతాల్లో జన సంచారం లేకపోవటంతో ఆలయాలు శిధిలావస్థకు చేరుకున్నాయి.ఇక్కడి ఆలయాల జీర్ణోధ్ధారణకు గాను గతంలో ఇక్కడ ఎఇఒగా పని చేసిన ధనపాల్ ఆలయ ఇఒలను ఒప్పించి జీర్ణోద్ధారణకు చర్యలు తీసుకున్నారు. ఇఒగా రెండేళ్ళ క్రితం ఇక్కడ పని చేసిన చంద్రశేఖర్‌రెడ్డి హయాంలో పనస కోనలోని శివాలయాన్ని బాగు చేయటానికి టెండర్లు పిలిచారు. వర్షాకాలంతో రోడ్డు నిర్మాణాలు సాధ్యం కాలేదు. ఇక్కడ మంచినీటి సదుపాయానికి బోరు కూడా ఏర్పాటుచేసారు. తరువాత వచ్చిన ఇఒ పెద్దిరాజు హయాంలో కూడా ఎఇఒ ధనపాల్ ప్రయత్నాలు చేసారు.కానీ ఇఒ, ఎఇఒలు బదలీలు కావటంతో ఈ ప్రతిపాదనలు మూల పడ్డాయి.

**మూల విరాట్టును తవ్వేసిన దుండగులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పనస కోనలో పురాతన కాలం నాటి శివాలయాన్ని మరే ఉద్దేశ్యంతోనూ మూల విరాట్టును తొలగించారు. అక్కడ శివలింగాన్ని తొలగించారు. లింగం కింద నిధులున్నాయని భావించారేమో? తొలగించారు.ఈ ఆలయానికి ముందు ప్రతిష్టించిన' నంది రాతి విగ్రహాన్ని' తొలగించి తీసుకెళ్ళారు. ఇలా దేవస్థానంకు అనుబం ధంగా ఉన్న ఆలయాన్ని అందులోని లింగాన్ని తొలగించినా పట్టించుకునే దిక్కులేదు. ఇంతటి నిర్లక్ష్యమా? అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.



## కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి సేవలో మంత్రి పెద్దిరెడ్డి

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం ఉదయం తిరుపతిలోని కంచిమఠంలో విడిది చేసిన కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతిని దర్శించుకున్నారు. మర్యాదపూర్వకంగా స్వామివారిని కలిసి పుష్పఫలాలనుబహూకరించారు.స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఉన్నారు.

# మృత్యుంజయునికి కోటి దండాలు

## స్వామి అమ్మవార్లకు నిత్యోత్సవం

**శ్రీకాళహస్తి,మే22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. శ్రీకాళహ స్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురు దక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక సోమవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది.ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు అభిషేకాల్లో పాల్గొనటానికి' పరుగులు తీస్తుంటారు.ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇకస్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**మృత్యుంజయస్వామికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం



మృత్యుంజయస్వామికి విశేష అలంకరణ

పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అబిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనిస్వామి వారిని దర్శించుకున్నారు.


**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

## రైల్వే లోకో రన్నింగ్ సిబ్బందికి పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న మెయిల్/ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్ పోస్టులకు అర్హులైన 15 మంది పాసింజర్ లోకో పైలట్‌లకు మెయిల్/ఎక్స్‌ప్రెస్‌లోకో పైలట్‌లుగా పదోన్నతులు కల్పించి ఎక్కడి వారికి అక్కడే పోస్టింగ్‌లు ఇచ్చారు. ఎ.శ్రీనివాసులు, వై. మధన్‌మోహన్‌రెడ్డి, జి.భరద్వాజ్, ఆర్.మోహన్, పి.వి.రామకృష్ణ, ఎన్.వెంకటేశ్వర్లు,జె.రవిబాబు, నాగమల్లారెడ్డి యస్.కె.అహ్మద్‌బాషా, కెఎన్.మధుసూధన్, ఎస్.శ్రీకాంత్, ఎస్.ఈశ్వరయ్య, బి.రాజశేఖర్, యం.నాగరాజునాయక్, డి.నరసింహులకు మెయిల్/ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్‌లుగా కొనసాగుతున్న ఇద్దరికి అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌లో ధర్మవరం కోచింగ్ డిపోకు బదలీ చేసినట్లు అధికారులు తమ ఆఫీస్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.


## జీవవైవిధ్యాన్ని పునర్నిద్దాం: మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవనమనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే మనచుట్టు ఉన్న పరిసరాలలో పచ్చదనాన్ని పెంపొందించాలని, తద్వారా జీవవైవిధ్యాన్ని పునఃనిర్మించటంతోపాటు రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిచవచ్చని రాష్ట్ర విద్యుత్ ,అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ ఆడిటోరియంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మానవాళి మనుగడకు జీవవైవిధ్య పరిరక్షణ అవసరం అని పిలుపునిచ్చారని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవిద్యుత్,అటవీ, భూగర్భ గనుల శాఖమంత్రి మాట్లాడుతూ జీవవైవిధ్యచట్టం 2002,జాతీయ హరిత ట్రిబ్యునల్ జారీచేసిప ఉత్తర్వుల ప్రకారం 2006లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్యమండలి ఏర్పాటు చేసి రాష్ట్ర ,జిల్లా మండలి,పంచాయితీ స్థాయిలలో ప్రజాజీవవైవిధ్యరిజిస్టర్‌లను సిద్ధంచేశామని వివరించారు. జీవవైవిధ్యానికి సంబంధించి వివిధ అంశాలపై లఘుచిత్రాలను, ప్రచురణలు, పోస్టర్‌లు,మెటీరియల్స్,పుస్తకాలను ప్రచురించి గ్రామస్థాయి వరకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.మన జీవన మనుగడకు మొక్కలు,జంతువులు ప్రముఖపాత్ర పోషిస్తున్నాయని ఇంటింటికి జౌషధమొక్కలను ఎంపిణీ,నర్సరీల ద్వారా వాటిని అభివృద్ధిచేయండం జరిగిందని తెలపారు.జీవవైవిధ్యపార్కులు, మ్యూజియంలు,జీవవైవిధ్య వారసత్వ ప్రదేశాల అభివృద్ధి చేసి అనుకున్న లక్ష్యాలను చేరుకోవడంతోపాటు సురక్షితమైన,సుస్థిరమైన జీవవైవిధ్యాన్ని సాధించేందుకు సమిష్టి కృషిచేయాలని సూచించారు.అంతకుముందు ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వివిధ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప,బోర్డు చైర్మన్ బిఎంకెరెడ్డి,అడిషనల్ పిసిసిఎఫ్ కె గోపీనాధ ,టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్, ఆచార్య సర్జన్ రావు, రిజిస్ట్రార్ రవి,జుక్యురేటర్ సెల్వం,సిఎఫ్‌వో నాగేశ్వరరావు,ఎసిఎఫ్ నాగభూషణం, బయోట్రిం డిఎఫ్‌వో యశోదబాయి,డిఎఫ్‌వో సతీష్,చిత్తూరు,అన్నమయ్య,తిరుపతి జిల్లాల జీవవైవిధ్యమండలి అన్ని స్థాయి సభ్యులు పాల్గొన్నారు.



# సిలికా అక్రమ దోపిడీకి అడ్డే లేదు: సోమిరెడ్డి

**చిల్లకూరు, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సిలికా అక్రమ దోపిడికి అడ్డే లేదని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గూడూరు మాజీ ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న టిడిపి నాయకులతో కలిసి చిల్లకూరు మండలంలోని సిలికా డంపింగ్ యార్డులు, సిలికా మైన్‌లను పర్యటించారు. అనంతరం పల్లవోలు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న దోపిడి రాజ్యం నడుస్తుందన్నారు. చిల్లకూరు, కోట మండలాల్లో సిలికా మైన్లు మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాంటి భారీ దోపిడి జరగలేదన్నారు. గతంలో 73 మందికి సిలికా మైన్ అనుమతులు ఉండేవని వాటి ఆధారంగా వందలాది మంది జీవనం సాగించేవారని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఓ కంపెనీ వారికి 30 రూపాయిలకు టన్ను ఇసుకను రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాలలో 1470 రూపాయిలకు టన్ను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఇలాంటి దోపిడి దారులను ఎక్కడా చూడలేదన్నారు. బ్రోకర్ల ద్వారా వేల కోట్ల రూపాయిలు దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరగలేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పదే పదే చెబుతున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే సిలికా మైన్లు వద్దకు వచ్చి విచారించాలన్నారు. అదే విధంగా పల్లవోలు గ్రామంలో దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని ఎన్నో సంవత్సరాలు నుంచి సాగు చేసుకుంటున్నారని ఇప్పుడు ఓ కంపెనీ వారు దళిత భూముల్లోకి ప్రవేశించి సర్వేలు నిర్వహించడంతో దళితులు అడ్డుకోవడం జరిగిందని అడ్డుకున్న 34 మంది దళితులపై ప్రభుత్వ అండతో కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. అదే విధంగా ప్రభుత్వ భూములు సొనకాలువ గట్లు పై యదేచ్ఛగా అక్రమ సిలికా తరలిస్తున్నారని వారు మండిపడ్డారు. ఒక్కొక్క డంపింగ్ యార్డు వద్ద లక్షల టన్నులు ఇసుక దంప్ చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సిలికా మైన్లు ప్రతిపక్ష పార్టీలు పరిశీలించేందుకు రావడంతో ముందుగా పసికట్టిన అక్రమ దోపిడి దారులు మైన్లో యంత్రాలు, లారీలు లేకుండా చేయడం వంటి విషయం ఆశ్చర్యకరంగా వుందన్నారు. తెలుగు దేశం పార్టీతో పాటు జనసేన పార్టీ, సిపిఎం , సిపిఐ నాయకులు ఉమ్మడిగా అవినీతిని అడ్డుకుంటామన్నారు. అదే విధంగా పుల్లుగుంటపాల్యెం గ్రామస్తులు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటుంటే అక్కడ కూడా అధికార పార్టీ నాయకులు అండదండలతో అక్రమంగా సిలికాను తరలిస్తున్నారన్నారు. ఏపిఐఐసి పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో కూడా సిలికాను దోచుకోవడం చాలా భాదాకరమన్నారు. అక్రమాలు అరికట్టకపోతే న్యాయస్దానాన్ని ఆశ్రయిస్తామన్నారు. అనుమతులు వున్న ఓనర్లకు, దళితలకు, పేదలకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని అన్నీ పార్టీలు ఏకంగా పోరాటం చేస్తామన్నారు. ఒక్కో సిలికా మైన్‌లో 5 నుంచి 10 మీటర్లు లోతుకు సిలికా త్రవ్వడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి త్రాగు, సాగు నీరు లేక ఇంకిపోయే పరిస్థితి వుందని రాబోయే యువతకు ఉపాధి, పంటలు లేక ఇతర దేశాలకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొనివుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యేలు పురగుండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు అజీజ్, సతీష్ రెడ్డి, గుండాల లీలావతి, ఉచ్చూరు వెంక టేశులు రెడ్డి, కాలేష, తీగల సురేష్, రమణయ్య, శ్రీపతి బాబు, సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, ఎదనపర్తి భాస్కర్ రెడ్డి, గుడుమల గోపాల్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



సిలికా డంపింగ్ యార్డులను పరిశీలిస్తున్న సోమిరెడ్డి

# ప్రతి అధికారి జిల్లా అభివృద్ధికి పాటు పడాలి

## వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మంత్రి ఆదిమూలపు

**కడప, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా నాయకులు, అధికారులు జిల్లా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేసి ప్రజలకు మెరుగైన పాలన అంధించాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, జిల్లా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్‌లు అభిప్రాయపడ్డారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మెన్ అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజుతో పాటు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆది మూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా ఎమ్మె ల్సీలు రామ సుబ్బారెడ్డి, రామ గోపా ల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సి. రామచం ద్రయ్య, ఎమ్మెల్యేలు పి. రవీంద్రారెడ్డి, డాక్టర్ సుధ, మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ గణేష్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చెర్మెన్ పులి సునీల్‌కుమార్, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ ఎ. ఫక్రుబీ, డెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,ఎంపిపిలు, వివిధ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డెడ్పీ చెర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆన్ జిల్లాను రాష్ట్రంలోను ఆదర్శంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆధిమూలపు సురేష్ మాట్లాడుతూ ఇప్పవరకు చేపట్టిన అన్ని అభివృద్ది పనులకు సంబందించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతుందని, ఇంకానూ పెండింగ్ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని అన్ని రంగాల్లో మన జిల్లాను మెరుగ్గా అభివృద్ది చేసే దిశగా ప్రతి ఒక్కరూ అని చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక గడ్డు పరిస్థితుల్లో్లను సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి అందించాలన్నారు సర్వసభ సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబందిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకొని పరిష్కారం చేపాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యవసాయశాఖ, ఉధ్యానశాఖ, పశుసం వర్ధకశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సమగ్ర శిక్షశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, హౌసింగ్ శాఖ విభాగం, డా ్వమా ప్రాజెక్టు ద్వారా, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, డిఆర్డీఏ ప్రాజెక్టు, సాంఘిక సంక్షేమశాఖ, బీసీసంక్షేమశాఖ, పౌరసరఫరాలశాఖలపై సర్వసభ్య సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని అధికారులు,నాయకులు తెలిపారు.



సోమవారం వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

## శరత్‌బాబు మృతికి ముఖ్యమంత్రి జగన్ విచారం

**విజయవాడ,మే22, ప్రభాతవార్తప్రతినిధి:** విలక్షనటుడు శరత్‌బాబు మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేసారు. సీఎంవో నుంచి విడుదలైన ఒక ప్రకటనలో శరత్‌బాబు తెలుగు పలు చలనచిత్రాల్లో అద్భుత నటనను ఆవిష్కరించారన్నారు.పాత్రలో ఇమిడి నటించే శరత్‌బాబు మరణం తెలుగు చలనచిత్ర రంగానికి ఆశనిపాతమన్నారు.ఆయనకు ఆత్మశాంతి కల గాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.శరత్‌బాబు మృతికి రంగస్థల ప్రముఖులు, చలనచిత్ర నటుడు ప్రసాద్,సినీనటి అన్నపూర్ణ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.

వార్త


ప్రజలు విధానాలు విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

\- ఎడ్మండ్ బర్క్

# రైతు బతుకుతో ఆటలాడొద్దు

బాధపడటమే తప్ప బాధించటం తెలియని రైతన్నలు ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతనష్టం జరిగినా, ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులోనే బాధలు భరించి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసిన వారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించక పోయేవారు. పంటకు గిట్టుబాటు ధరలు రాకపోయినా కొన్ని సందర్భాల్లో కనీసం పంటను మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రాకపోయినా రోడ్లపై పారబోసి తమ ఖర్మకు తాము బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. అప్పుడప్పుడు కట్టలు తెంచుకున్న ఆగ్రహాన్ని, ఆవేశాన్ని అదుపు చేసుకోలేని దశలో వున్న రైతులకు కొందరు రాజకీయ నాయకులు ఇచ్చిన ప్రోత్సాహంతో రోడ్లపైకి వచ్చినా ప్రశాంతంగానే నిరసన కార్యక్రమాలు చేసేవారు. కానీ ఇటీవల కాలంలో ఇలా రోడ్ల పైకి రావటం, నిరసనలు-ధర్నాలు తెలిపేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి ఎక్కడికక్కడ జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా అధిక శాతం మార్కెట్లలో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా. ఒకటేమిటి.. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి వుంటూనే వున్నారు. రైతులు మోసపోతూనే వున్నారు. మోసపోయే వారు వున్నంత కాలం మోసం చేసేవారు ఉన్నారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ వున్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధమైనా ఏదో ఒక కారణం చూపి కొందరు అధికారులతో లాలూచీ పడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీసధర రాకుండా చూడగలుగుతున్నారు. కొన్నిసార్లు రైతులు విధిలేని పరిస్థితుల్లో దళారులు నిర్ణయించిన రేట్లకు వారికి అప్పగించాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు తాజాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు నెలలుగా కురిసిన వర్షాలతో ధాన్యం ఒక్కసారి కాదు, రెండు మూడు సార్లు తడిసిపోయాయి. ఈ తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొంటామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినా వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. తేమశాతం ఎక్కువగా ఉందంటూ కోతలు పెడుతున్నారు. అంతేకాదు, తరుగు కింద పది, పదిన్నెండు కిలోలు క్వింటాలుకు తీస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. అసలే గిట్టుబాటు కావడంలేదు, దీనికితోడు కోతలు, ఈ తరుగులతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగ మారుతున్నది. ధాన్యాన్ని తరలించేందుకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు స్వయంగా తమ వాహనాలతో మిల్లింగ్ కేంద్రాలకు తరలిస్తున్నారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు మూడు ఎకరాల్లో పండించే ధాన్యాన్ని పిఎసీఎస్ కేంద్రంలో విక్రయించారు. ప్రభుత్వ అధికారుల సూచన మేరకు పెద్ద నాగారం స్టేజీ వద్ద వున్న ఓ రైస్ మిల్లుకు తన ట్రాక్టరులో ఈ నెల 19న తరలించారు. అయితే ఆ రైస్ మిల్లుయజమాని తమకు ఆ ధాన్యాన్ని కేటాయించలేదని, దిగుమతి చేసుకొనే ప్రసక్తే లేదని తెగేసి చెప్పారు. తిరిగి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్తే వారు అదే మిల్లుకు వెళ్లాలని సూచించారు. మళ్లీ అదే రైస్‌మిల్లు వద్దకు వెళ్లి ఎంత ప్రాధేయపడినా దిగుమతి చేసుకునేందుకు నిరాకరించడంతో తన ట్రాక్టరులోని వడ్ల బస్తాల్లో ఎనిమిది బస్తాలను రోడ్డుపై వేసి మిల్లు గేటు ఎదుటనే దహనం చేసి ఆందోళనకు దిగారు. ఇలా ఒక రైతుకాదు, ఎందరో అన్నదాతలు తాము పండించిన పంటలు అమ్ముకునేందుకు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కొందరు దళారులు రైతుల జీవితాలతో ఆటలాడుకొంటున్నారు. ఆ బాధలు భరించలేక మరొక పక్క ఖరీఫ్ సాగు ముందుకు వస్తున్న దశలో ఆవేదనతో ఆందోళనకు దిగుతున్నారు. రోడ్లపైకి వచ్చి నిరసనలు, రాస్తారోకోలకు స్వచ్ఛందంగా దిగుతున్నారు. రైతు సమస్యలు ఒక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, దేశవ్యాప్తంగా ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. ఎన్నిసమస్యలున్నా, ఎంతటి సంక్షోభం వున్నా భారత్‌లో ఇప్పటికీ వ్యవసాయాధారంగా బతికేవారే అధిక సంఖ్యలో వున్నారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన పంటలో వారి చెమట పుణ్యమేననే వాస్తవాన్ని అందరం గుర్తుంచుకోవాలి. వ్యవసాయ విస్తీర్ణం పెరిగేకొద్దీ రైతులకు కష్టాలు కూడా పెరిగిపోతున్నాయి. ఏడాదికేడాదికి కుంగిపోతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగానికి ఈ పరిస్థితి ఎందుకు దాపురిస్తున్నదో? లోపాలు ఎక్కడున్నాయో? వాటిని ఎలా అధిగమించాలి? తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించాల్సిన తరుణమిది. అప్పు లేని రైతు లేడు. ఆత్మహత్యల్లో కూడా రైతన్నలే అగ్రస్థానంలో ఉన్నారు. విత్తనం దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ కష్టాలే. అన్ని స్థాయిల్లో దోపిడికి గురవుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రైతులు నిలదొక్కుకోవడానికి కావలసిన రాయితీలు, దయాదాక్షిణ్యాలు కాదు. సరైన సాంకేతిక సలహా, వ్యవస్థాపరమైన సహాయ సహకారాలు కావలసిన మేరకు వారికి అందడం లేదు. కర్షకులు మోసాలకు గురికాకుండా చేసిన చట్టాలువారిని రక్షించలేకపోతున్నాయి. రైతులమీద నిజంగా చిత్తశుద్ధి వుంటే రాజకీయ ప్రయోజనాలకోసం తాత్కాలిక పథకాలు సరే, వ్యవసాయ రంగాన్ని ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించే శాశ్వత పథకాలకు రూపకల్పన చేయాలి. చట్టాలు చేయడమే కాదు, అవి ఏ మేరకు అమలవుతున్నాయో పరిశీలించాల్సిన అవసరం కూడా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలా వరకు హాస్యాస్పదమైనవే.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగా వేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజా బలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్నిఎరగావేసి, ఫిరాయింపులపేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలనుఅపహాస్యం చేస్తున్నారు.సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు.అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు. రాజకీయ ముసుగులో జరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదం. ఇప్పటికైనా మేలుకోకపోతే కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

### మౌలిక సదుపాయాలు ఏవి?

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అపారమైన వనరులు ఉన్నాయి. అయితే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి కనీస మౌలిక సదుపాయాలు లేకుండాచేసుకునే ఒప్పందాలు కార్యరూపందాల్చడంఅసాధ్యం. జిల్లాకో విమానాశ్రయం అని గత మూడు సంవత్సరాల నుంచి ఊరదగొడుతున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రహదారుల పరిస్థితి దయనీయం. విద్యుత్ కోతలు ఇప్పటికే మొదలయ్యాయి. కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే అవకాశం ఉందా?

-ఎన్.కృష్ణా, కృష్ణాజిల్లా

### పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత.

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువతసులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు.మొబైల్‌ల ద్వారాకనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.దీనికిఅలుసుగాచేసుకొని,రుణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే ఫోన్లుచేసి అసభ్యకర విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం, మీడియా ఈ సులభతర రుణాల ఉచ్చులో పడవద్దని ఎంతగా ప్రచారంచేస్తున్నా, పాకెట్ మనీసులభంగా అందివస్తుండడంతో కనీసం తల్లిదండ్రులు, బంధువులసలహా కూడా తీసుకోకపోవడం వలన ఉచ్చులో పడిపోతున్నారు. బ్యాంకు అకౌంటు, ఆధార్ నెంబర్, పాన్‌కార్డు నెంబర్లు వంటి వ్యక్తిగత డేటా అంతా యాప్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### బాల్య వివాహాలను అరికట్టాలి

బాలికలుఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. చిన్న వయసులో జరిగే వావాహాలు, గర్భదారణ వలన అనేక ఆరోగ్యసమస్యలు వస్తాయి. కాబట్టి అమ్మాయికి 18ఏళ్ల వరకు పెండ్లిచేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజ బాధ్యత. ఇందుకోసం ప్రభుత్వంతోపాటు,స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, మేధావులు ఇతోధికంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-జి.అశోక్, కరీంనగర్‌జిల్లా

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీకావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడిరైతుల ప్రభుత్వం,పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రక్షణ ఇవ్వని కౌలు చట్టాలు!

**తెలంగాణలో రక్షిత కౌలుదారీచట్టం రాగానే సొంత సేద్యంపేరుతో భూస్వాము లు అత్యధికకౌలుదారులను చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూముల నుండి తొలగించారు. ఆ తర్వాత కౌలు ఒప్పందాలే జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కౌలు ఒప్పందాలు లేవు. అంతా ముజువాణి ఒప్పందాలే. గత్యంతరం లేనిపరిస్థితుల్లో భూస్వాములు షరతు లను కౌలుదారులకు అంగీకరించక తప్పదు. కాదంటే కౌలుభూమి దక్కదు. కౌలు ఒప్పందం లేకపోతే కౌలుదారు ఎటువంటి ప్రయో జనం ఉండదు.అందువలన కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయ మే. కౌలుదారీ చట్టాలు వచ్చిన తర్వాత కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.**

**బొల్లిముంత సాంబశివరావు**

కౌలు రైతుల సేద్యం నేడు తీవ్రమైన సంక్షోభంలో ఉంది. కౌలుదారునికి భూమిపై కౌలు హక్కు లేకపోవడం, పాలకులు అనుసరిస్తున్న విధానాలే అందుకు కారణం.కౌలు సేద్యానికి భూస్వామ్యవ్యవస్థకు ఉన్న అవినాభావ సంబంధమే కౌలు రైతుల సంక్షోభానికి కారణం. దేశ జనాభాలో అత్యధిక ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి గ్రామీణ ప్రాంతంలో నివసించడం, అత్యధిక మందికి సేద్యపు భూమిలేకపోవడం, కొద్దిమంది వ్యక్తుల ఆధీనంలో అత్యధిక భూమి ఉండటం,కూలి ద్వారా వచ్చే ఆదాయమే పేదలకు జీవనాధారం కావడం,ఆ ఆదాయం చాలక కుటుంబ పోషణ కోసం భూకామందుల వద్ద పేదలు భూమిని కౌలుకు తీసుకుని కౌలు రైతులుగా మారారు. బ్రిటిష్ వలస పాలనలోని రాజరిక వ్యవస్థలో సంస్థానాలు, జమీందార్లు, జాగీర్దారులు అనేక ప్రాంతాలపైన అధికారం పొంది వేలాదిఎకరాలపై హక్కు కలిగి ఉన్నారు. భూమి లేని గ్రామీణ పేదలు జమీందార్ల, బడా భూస్వాముల భూముల్లో వెట్టిచాకిరి చేయాలి. పేద రైతులు కూడా ముందు భూస్వాముల భూముల సాగు చేసిన తర్వాత వారి భూముల సాగు చేసుకోవాలి. భూస్వాముల భూములు సాగు చేసినందుకు కొంత నాసిరకం భూమిని పేద రైతుకు ఇచ్చేవారు. ఆ భూమి సేద్యం చేయడానికి నిరుపేద రైతు ఎంత కష్టపడ్డా వచ్చే ఆదాయం గొర్రెతోక బెత్తెడు మాదిరి ఉండేది. కౌలు విధానం స్పష్టమైన రూపంతీసుకున్న తర్వాత నికర కౌలు చెల్లింపు అమల్లోకి వచ్చింది.పండిన పంటలో భూస్వామికి ఇచ్చే వాటా ముందుగానే నిర్ణయం జరిగేది. పండిన పంటతో నిమిత్తం లేకుండా ధాన్యరూపంలో ఎకరానికి ఇన్ని బస్తాలుగా కౌలును భూస్వాములు నిర్ణయించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ప్రాంతాల్లో తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో డబ్బుల రూపంలో సేద్యానికి ముందే కౌలు చెల్లింపు విధానం వచ్చింది. కౌలు చెల్లింపులో వచ్చిన మార్పులు భూస్వాములకు లాభదాయకంగా ఉన్నాయి. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి అభివృద్ధి చెందడం, రైతు, కూలీ సంఘాల నిర్మాణాలు జరిగి భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ప్రారంభమైనాయి. పండించిన పంటలో రెండువంతుల హక్కు కోసం రైతాంగ ఉద్యమం, జమీందార్లకు సగం పంట ఇవ్వమని, మూడవ వంతు మాత్రమే ఇస్తామని బీహార్ రైతుల పోరాటం, కేరళలో కయ్యూరు రైతాంగ తిరుగుబాటు అందులో భాగమే. మరో మహత్తర రైతాంగ తిరుగుబాటు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాటం నైజాం నవాబు నిరంకుశ పాలనకు,జమీందార్ల, జమీందార్లకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా,భూమికోసం,విముక్తి కోసం గ్రామీణ పేదలందరూ సమిష్టిగా ఆయుధాలు చేతబట్టి నైజాం నవాబును గడగడలాడించి 10లక్షల ఎకరాల భూములు స్వాధీనం చేసుకుని తెలంగాణలో మూడవ వంతు భూభాగాన్ని విముక్తి చేసిన మహోన్నత పోరాటం. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగ ఉద్యమాల ఫలితంగా కొన్ని చట్టాలు చేయక తప్పలేదు. భూ సంస్కరణల చట్టాలు, కౌలుదారీ చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది.అనేక రాష్ట్రాల్లో కౌలుదారీ చట్టాలు చేయబడ్డాయి.1950 వరకు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో కౌలుదారీ చట్టమన్నది లేదు. భూస్వాములనుంచి ఎటువంటి రక్షణ లేక వారి దోపిడీకి గురవుతున్న కౌలుదారులు, తమకు రక్షణ కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా తెలంగాణలో 1950లో కౌలుదారీ చట్టం వచ్చింది. ఈ చట్టం భూ పరిమితికి మించి ఉన్న భూస్వాముల భూములు తప్పఎవరూ భూములు కౌలుకు ఇవ్వరాదని పేర్కొంది. దీనిపై వ్యతిరేకతరావడంతో 1950 సంవత్సరంలోనే చట్టాన్ని సవరించి, సాధారణ, రక్షిత కౌలుదారులుగా విభజించింది. సాధారణ చట్టం అమలులోకి వచ్చిన మూడు సంవత్సరాల అనంతరం భూములు కౌలుకు ఇవ్వకూడదు. చట్టంలో తెలిపిన కుటుంబ కమతానికి మించి మూడు రెట్లు అధికంగా భూమి ఉన్న భూస్వాములు తమ భూములు కౌలుకు ఇచ్చుకోవచ్చు. కౌలు కాలం ఐదు సంవత్సరాలు. నియమాలను అనుసరించి మరలా కౌలును పునరుద్ధరించవచ్చు. సొంత సేద్యానికి భూమిని భూస్వామి ఉంచుకోదలిస్తే కౌలుఒప్పందం రద్దు అవుతుంది. 1950 చట్టంలో నిర్ధారించిన కాలం నుండి ఆరు సంవత్సరాల పాటుకౌలుదారుగా భూమి సాగుచేసిన వ్యక్తి రక్షిత కౌలుదారుగా గుర్తింపు పొందుతాడు. ఆ కౌలుదారుడు భూమిని కొనుగోలు చేసుకోవడానికి హక్కు కలిగి ఉంటాడు. ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించకపోతే ఒప్పందం రద్దుఅవుతుంది. ఈ చట్టం ద్వారా రక్షిత కౌలుదారులుగా నమోదు అయ్యే అత్యధిక మంది రైతులను సొంత సేద్యం పేరుతో భూముల నుండి భూస్వాములు తొలగించారు. ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీ విధానంపాలనా ఎపి కౌలు చట్టం1956 అనుసరించి సాగుతుంది.న్యాయమైన కౌలు, భూములకు, కౌలుదార్ల మధ్య ఉండాల్సిన సంబంధాలను ఈ చట్టంలో పేర్కొన్నారు. భూమిపై అనుభవ హక్కు కల్పించడం ద్వారా కౌలుదారులకు రక్షణ ఉందనే భావన కల్పించడం. యజమానికి చెల్లించవలసిన గరిష్ట కౌలును చెల్లించడం చట్టం లక్ష్యంగా ఉంది. చట్టం అమలులోకి వచ్చే నాటికి ఉన్నకౌలు ఒప్పందాలన్నీ కొనసాగుతాయని చట్టం చెబుతుంది.కౌలు ఒప్పందం ఆరు సంవత్సరాలు. గడువు ముగియగానే ఆ ఒప్పందం మరో ఆరుసంవత్సరాలు కొనసాగుతుంది. కౌలుదారు, ప్రభుత్వానికి, సహకార సంఘాలకు, భూ తనకా బ్యాంకులతో సహా కౌలుభూమిని తనకాపెట్టుకోవచ్చు. లేదా తన ప్రయోజనాలు తెలుపుకుని లబ్ధిపొందవచ్చు. ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించకపోయినా, ఇతరులకు సబ్ లీజ్‌కు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దు అవుతుంది. చట్టాలు చేసే ప్రభుత్వాలు వాటిని అమలు జరపడంలో పేర్కొన్న నిబంధనలే ప్రభుత్వాల చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. తెలంగాణ, ఆంధ్రా కౌలుదారీ చట్టాల్లో పాలకులకు లోపించింది ఆ చిత్తశుద్ధే. చట్టంలో భూస్వాములు నష్టపోకుండా అనేక కంతులు కల్పించారు. తెలంగాణలో భూ పరిమితికి మించి భూములు ఉన్న భూస్వాములే భూమిని కౌలుకు ఇవ్వాలని, రెండు చట్టాల్లోనూ సొంత సేద్యం కోసం కౌలుదారు నుండి భూమిని తీసుకోవచ్చని,భూ యజమానితో కౌలు ఒప్పందం ఉండాలని అలా ఉంటేనే కౌలుదారు గుర్తింపు ఉంటుందని పేర్కొనడం జరిగింది. ఇది చట్టాలను నీరు గార్చటమే. తెలంగాణలో రక్షిత కౌలుదారీచట్టం రాగానే సొంత సేద్యంపేరుతో భూస్వాములు అత్యధికకౌలుదారులను చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూముల నుండి తొలగించారు. ఆ తర్వాత కౌలు ఒప్పందాలే జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కౌలు ఒప్పందాలు లేవు. అంతా ముజువాణి ఒప్పందాలే. గత్యంతరం లేనిపరిస్థితుల్లో భూస్వాములు షరతులను కౌలుదారులకు అంగీకరించక తప్పదు. కాదంటే కౌలుభూమి దక్కదు. కౌలు ఒప్పందం లేకపోతే కౌలుదారు ఎటువంటి ప్రయోజనం ఉండదు.అందువలన కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయమే. కౌలుదారీ చట్టాలు వచ్చిన తర్వాత కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.కౌలు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. నేడు అత్యధిక ప్రాంతాల్లో డబ్బు కౌలు ముందుగానే చెల్లించే విధానం అమలులోకి వచ్చింది. ఇది ఎకరాకు రెండు పంటలకు కలిపి 30వేలకు చేరుకుంది. ధాన్య రూపంలో కౌలు కూడా 30 బస్తాలైంది. ఎరువుల, విత్తనాల, పురుగు మందుల ధరలు పెరగడంతో పాటు సేద్యపు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. సంస్థాగత రుణాలు లభించక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయడం, పంటలకు న్యాయమైన ధరలు లభించకపోవడంతో కౌలు రైతులు అప్పులపాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.రైతుల ఆత్మహత్యల్లో వీరే అత్యధికులు. 2019 మేలో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం 1956, 8-6-11 కౌలుదారీ చట్టాలను రద్దుచేసి 2019లోనే పంట సాగుదార్ల హక్కుల చట్టం చేసింది. ఈ చట్టంలోకూడా కౌలుదారు గుర్తింపునకు భూయజమాని ఆమోదం తప్పనిసరి. అప్పుడు మాత్రమే భూమి సాగుదారుగా కార్డు ఇవ్వబడుతుంది. ప్రతి సంవత్సరం కార్డు పొందాలి. భూమిపై కౌలు హక్కులు కౌలుదారుకు ఉండవు.నూటికి 98 శాతం రైతులు కౌలుకు ఇస్తున్నట్లు ఆమోదం తెలపడం లేదు. అందువలన ఈ చట్టం కూడా ఏమాత్రం కౌలు రైతులకు ప్రయోజనంగా లేదు. భూమిపై కౌలు హక్కులు పత్రంరాసి ఇవ్వడానికి రైతులు భయపడుతున్నారని ప్రభుత్వాలు చెబుతున్నాయి.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల అనుమానాలు తొలగించడం సాధ్యమే. బెంగాల్, కేరళలో కౌలు చట్టాలు ఎలా అమలు జరిగాయి. కౌలు హక్కులు ఎలా కల్పించబడ్డాయి. చట్టాలు అమలు చేయలేనప్పుడు ప్రభుత్వాలువాటిని చేయడం ఎందుకువాటి వలన ప్రయోజనం ఏముంది. దేశంలో లక్షలాది ఎకరాల సాగు యోగ్యమైన భూములను పేదలకు పంపిణీ చేయవచ్చు. పేద కుటుంబాలకు భూమి లభిస్తే కౌలు భూమి అవసరం ఉండదు. కాబట్టి భూ పంపిణీ ద్వారానే కౌలు రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ●



# అవినీతి, అక్రమాలకు అడ్డుకట్టవేయాలి


**తిరుమలశెట్టి సాంబశివరావు**

అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రభుత్వనేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ప్రజలు ఛీ కొడతారనీ వారు సుపరిపాలనకే జైకొడతారని తాజా కర్ణాటక ఎన్నికలు కూడా నిరూపించాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు ఎన్నికల్లో 20సంవత్సరాలకుపైగా ఏకధాటిగా విజయం సాధించడానికి కారణం వారి నిరాడంబర, నిజాయితీ పాలనే గాని జనాకర్షక పథకాలు కాదు. రాష్ట్రంలో డిటిపి ప్రభుత్వం కూడా గతంలో అక్రమాలను, రౌడీయిజాన్ని నియంత్రించి క్రమశిక్షణ గల పార్టీగా పేరొందింది కనుకనే బషీర్ బాగ్ కాల్పుల ఘటనతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకమై పోటీచేసినా కేవలం కొద్దిశాతం ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. మరోవైపు సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 2009 శాసనసభ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను భారీగా చీల్చిన కారణంగా అతికష్టం మీద గట్టెక్కింది. ఇక 2014 సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో అనుభవజ్ఞుడు, పరిపాలనా దక్షుడని చంద్రబాబును మళ్లీ ప్రజలు గెలిపిస్తే ఈసారి ప్రజాకర్షక పథకాల వల్ల ప్రజలపై పెరుగుతున్న పన్నుల భారం, సమాజంలో పెరిగే అవినీతి, అక్రమాల గురించి ప్రజలను చైతన్యపరచకుండా గతంలో వలె పరిపాలనపై దృష్టి సారించకుండా తాను కూడా సంక్షేమ పథకాల మాయలో కుల కార్పొరేషన్‌లు,ఉద్యోగ, మైనారిటీ, వంటి వర్గాలకు ఎన్నో రాయితీలు ఇచ్చినా ప్రజలు ఓడించారు. వైయస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ప్రకటించినా వారికి ఎరువులు, గిట్టుబాటు ధరల వంటి ప్రధానమైన సమస్యలు తీరకపోగా, వారి ఆత్మహత్యలు ఇంకా పెరిగాయి. క్రాప్ హాలిడేతోపాటు కరెంట్ హాలిడే వచ్చి 2014 సంవత్సరంలో డిటిపి ప్రభుత్వం వచ్చేవరకు చంద్రబాబు చెప్పినట్లు ఒకదశలో విద్యుత్ వైర్లపై బట్టలు ఆరవేసుకునే స్థితి వచ్చింది. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలేమో సామాన్యులకు షాక్ కొట్టే విధంగా పెరుగుతున్నాయి. ఏ ప్రభుత్వాలైనా ఉచిత పథకాలైనా ఎటువంటి ఆసరా,సంపద, సంపాదన లేనినిరుపేదలకే దక్కాలి. గతంలో పేదల పింఛను 200 రూపాయలున్నప్పుడు ఎంతో మంది తీసుకోవడం నామోషీగా భావించారు. ఇప్పుడు రెండువేల రూపాయల నుంచి మూడువే రూపాయలకు అంటూ పెంచుతుంటే కోటీశ్వరులు, లక్షల రూపాయలు సంపాదించే వారి తల్లిదండ్రులు కూడా ఎగబడుతున్నారు. మనదేశం ఐటి, ఆటో, రియల్ ఎస్టేట్ గాల అనూహ్య వృద్ధితో ఆర్థికంగా ఎదిగినా సామాజికంగా ఇంకా ఎదగలేదు. పెద్దలు తాముకష్టపడి పిల్లలను చదివిస్తే మొదట బాధపడినా పెరిగి ప్రయోజకులైన పిమ్మట తమపెద్ద గురించి నలుగురితో గొప్పగా చెప్పుకుంటారు కానీ అక్రమార్జనుల సంతానం చెప్పుకోలేరు.అలాగే ప్రజలుకూడా మొదట సణుక్కున్నా పరిపాలనలో మంచిమార్పు కనిపిస్తే తప్పక ఆదరిస్తారు. ఇక పన్నుపోట్లలో మనరాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. క్రమశిక్షణ లేని జాతిపునాది లేని భవనం వంటిది.ఎవరూ కోరని అనుచిత పథకాలవల్ల ఈమధ్య మనసమాజంలో అవినీతి, అక్రమాలు, ప్రజల్లో బాధ్యతారాహిత్యం,పాశ్చాత్య విలాససంస్కృతి, తాగుడు, గంజాయి వంటి దుర్వ్యసనాలు బాగా పెరిగి వాటికి బానిసలై తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను కూడా కిరాతకంగాచంపే ఉన్మాద స్థితికి దిగజారిపోతున్నారు. ఈ పంచుడు పథకాలతో కొందరు అనుచిత లాభం పొందుతుంటే పెరిగిపోతున్న పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుగుతుంది.మన రాష్ట్రంఒడిశా, బీహార్, త్రిపుర రాష్ట్రాల కంటే వెనుకబడిలేదు. కనుక మన నేతలుకూడా ఆదర్శంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ బహిరంగసభలు, పాదయాత్రలకు వచ్చే జనసమూహాలను చూసి ఉబ్బిపోయిఅనుచితమైన హామీల్వికుండా,ప్రజాకర్షక పథకాలవల్ల భారీగా పెరిగిన అదనపు పన్నుల భారం తగ్గిస్తామని, బీహార్, కేరళరాష్ట్రాల్లోవలె మద్యపానం,మత్తుపదార్థాలను సాధ్యమైనంత వరకు నియంత్రిస్తామని హామీలిస్తేఅవి సమాజం మొత్తానికి ప్రయోజనమే. ●

# తెలంగాణలో కీలకం కాబోతున్న 'బిసి' అజెండా!

**డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్**

వచ్చే ఆరు నెలల్లో తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్షాల పార్టీలు ఇచ్చే వివిధ హామీల్లో వెనుకబడిన వర్గాలను (బిసి) ఆకట్టుకునే విధంగా, వారి ఓటు బ్యాంకుని పొందాలనే దిశగా పలు ప్రతిపాదనలు, డిక్లరేషన్ల పేరిట వారి హామీలను విడుదల చేస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల్లో కుల సమీకరణాలే కాంగ్రెస్ విజయానికి కీలకం కావడంతో రాష్ట్రంలోనూ అదే తరహాలో ముందుకెళ్లాలని రాష్ట్రంలో అన్నిపార్టీలు ఆలోచనలు చేస్తున్నాయి. ఆ దిశగా రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలపై ఇప్పటికే కసరత్తును మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా కుల సమీకరణాలపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టాయి. తెలంగాణ సమగ్రకుటుంబ సర్వే-2014 ప్రకారం, రాష్ట్ర జనాభా 3.63కోట్లు ఉండగా, అందులో సగానికిపైగా వెనుకబడిన తరగతుల వారేనని (బిసిలు) సర్వే తేల్చింది. మొత్తం బిసిల జనాభా 1,85,61,856 లక్షలు (51.08శాతం).ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 136బిసి కులాలుండగా తెలంగాణ రాష్ట్రంలో అవి 112కులాలకు తగ్గాయి.ఇంత పక్కాగా బిసిల జనాభా తేల్చటం ఇదే మొదటిసారిగా సర్వే తేలిపింది. తెలంగాణ జనాభాలో 52 శాతంపైగా వెనుకబడిన తరగతికి చెందిన వారు ఉన్నారు. వీరి ఓట్లే రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించేది. ఒకవైపు తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలే టార్గెట్‌గా వ్యూహాలను రూపొందిస్తున్నట్లు తెలుస్తుంది. వాటి ఆధారంగా సర్కారుపై పోరాడుతూనే, ఆయా కులాల ఓటర్లను ఆకర్షించేందుకు ఎత్తుగడలు వేస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రధానంగా వెనుకబడిన వర్గాలను టార్గెట్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇక అధికార పార్టీ అయిన బిఆర్ఎస్ పాలనలో వివిధ కులవృత్తులను ఆదుకునే విధంగా పలు పథకాలను, విధానాలను అమలు చేస్తున్నామని, బిసిల ఓటుబ్యాంకు మద్దతు ఉందనే ధీమాలో ఉంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ.లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. గతంలో రైతు బీమాపథకం తరహాలో చేనేత, కల్లుగీత కార్మికులకు బీమా పథకాలను, గొర్రెల పెంపకం యూనిట్లకు నగదు బదలీ ప్రకటించింది. కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పేర్కొంది. బిసి బంధు అమలు ప్రతిపాదనల దశలోనే ఉంది. కేంద్రంలో బిసి ప్రధాన మంత్రిని చేసిన బిజెపి రానున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, విదేశాల్లో చదివే బిసి విద్యార్థులకు స్టాచరేషన్ పద్ధతిలో ఆర్థిక సాయం అందిస్తామని,




నామినేటెడ్ పదవుల్లోనూ బిసిలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచి రాలేని కులాలకు పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని బిసి డిక్లరేషన్ పేరిట ఒకపబ్లిక్ మీటింగ్‌లో అనధికారికంగా చెప్పారు. ఇక కాంగ్రెస్ కర్ణాటకలో బిసికులాల జనాభాను లెక్కిస్తామని, 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చాలా సభల్లో ప్రకటించడం వంటివి పార్టీ గెలుపునకు దోహదంచేశాయి. కర్ణాటకలో ఎస్సీ,ఎస్టీలనూ ఆ పార్టీ కలుపుకొని ముందుకెళ్లింది. ఇప్పుడు తెలంగాణలోనూ ఈ ఫార్ములాపైనే పార్టీ కాంగ్రెస్ దృష్టి పెట్టినట్లు తెలుస్తున్నది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో ఒకవర్గానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారంటూ కొందరు నేతలు అసంతృప్తితోఉన్నారు. ఇతర సామాజిక వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. రాష్ట్ర నాయకత్వంతోపాటు జాతీయ నేతలూ దీనిపై దృష్టి సారించినట్లు తెలుస్తున్నది. పార్టీలో బిసిలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో మైనారిటీ ఓట్లతోపాటు జనాభాలో 17శాతానికిపైగా ఉన్న బిసిలైన లింగాయత్‌ల ఓట్లుకూడాకాంగ్రెస్‌కు మళ్లడం ఆపార్టీకి కలిసి వచ్చింది. తెలంగాణలో కూడా ఇక్కడి బిసిలను ఆకర్షించేలా అలాంటి ఫార్ములానే ఫాలో అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అన్నివర్గాల వారిని ఆకర్షించేలా గత యేడాది రైతు డిక్లరేషన్, ఇటీవల యూత్ డిక్లరేషన్ కూడా ప్రకటించింది.ఇప్పుడు ఇదేతరహాలో వివిధ కులాలవారీగా డిక్లరేషన్లు ప్రకటించే పనిలోఉంది. ప్రస్తుతం తెలంగాణ శాసనసభలో బిసి ఎమ్మెల్యేలు 21మంది మాత్రమే ఉన్నారు.జనాభా దామాషా ప్రకారం 65 మంది ఎమ్మెల్యేలు ఉండాలని మొదటి నుండి వెనుకబడిన వర్గాల వాదన. కొన్ని కులాలకు సంబంధించిన కులాల ప్రాతినిధ్యం శాసనసభలో లేకపోవడం, వారిని అధికార,విపక్షాలు కూడా నిర్లక్ష్యం చేయడం ప్రస్తుత రాజకీ యాలలో అన్ని పార్టీలకు నష్టమే. వెనుకబడిన వర్గాల్లో ఆర్థికలేమి, రాజకీయ సాధికారత లేకపోవడం, ప్రధానంగా బిసిల్లో ఐక్యత లేకపోవడమే అనే వాదనలు ఉన్నాయి. అలాగే బిసి వర్గాల్లో ఒకరికి టికెట్ ఇస్తే మిగతా వారు సహకరించరని భావన కూడా ఉంది. ఏదిఏమైనా వచ్చే తెలంగాణ ఎన్నికల్లో బిసి ఎజెండానే కీలకం కానుంది. ఎందుకంటే వారి జనాభా అధికం. బిసిలను ఆకర్షించి వారిఓట్లను పొందాలని అన్ని పార్టీలు చూస్తున్న మొత్తం అసెంబ్లీ సీట్లలో సగం వెనుకబడిన వర్గాలకు ఇచ్చి, అత్యధిక వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం వహించేలా ఉండాలని, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికై రచించే విధానాలు, రాజకీయ సాధికారత పొందే విధంగా ఇచ్చే హామీలు, దళితబంధు లాంటి పథకం బిసిలకు కూడా వర్తింపు లాంటి అంశాలు మాత్రమే వచ్చే ఎన్నికల్లో పలు పార్టీల గెలుపునకు కారణాలు అవుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీలు కులాల వారీగా, వివిధ వర్గాల వారీగా పలు డిక్లరేషన్లు ప్రతిపాదిస్తున్నప్పటికీ ప్రజలు ఎవరిని అధికారంలో డిక్లేర్ చేస్తారో అనే అయోమయం అన్నిపార్టీల్లో ఉంది. ●

## ఒంగోలులో రమేష్ సూపర్‌స్పెషాలిటీ క్లీనిక్ ప్రారంభించిన ఎస్పీ

**ఒంగోలు కార్పొరేషన్, మే 22, ప్రభాతవార్త**



రాష్ట్రం అత్యాధునిక గుండె, ఇతరవైద్య సేవలు అందిస్తూ ఎన్నో మన్ననలు పొందుతున్న రమేష్ హాస్పిటల్స్, సూపర్ స్పెషాలిటీ క్లీనిక్‌ను ఒంగోలులో సత్యనారాయణపురం, కరవాది వారి వీధిలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రమేష్ హాస్పిటల్స్ గ్రూపు చైర్మన్, ఎంఎస్ రామ్‌మోహన్‌రావు, ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ మలికాగర్గ్ ముఖ్య అతిదులుగా విచ్చేశారు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు, డాక్టర్ రాయిపాటి మమత, డాక్టర్ వై.కార్తీక్, డాక్టర్ కే.హరికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ మలికాగర్గ్ రిబ్బన్ కట్ చేయగా డాక్టర్ పోతినేని రమేష్‌బాబు, డాక్టర్ రాయిపాటి మమత, డాక్టర్ కే.హరికుమార్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో




సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు గాను రమేష్ హాస్పిటల్స్ పలు క్లీనిక్‌ను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా సోమవారం ఒంగోలులోని సత్యనారాయణపురంలో రమేషన సూపర్ స్పెషాలిటీ క్లీనిక్‌ను ప్రారంభించారు. దీనిని రమేషన హాస్పిటల్స్‌లో భాగమైన ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ నిర్వహిస్తుందని తెలియజేశారు. రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ మమత మాట్లాడుతూ త్వరలో మరికొన్ని స్పెషాలిటీ క్లినిక్స్‌ని ప్రజల సౌకర్యార్థం ప్రకాశం జిల్లాలో ప్రారంభించబోతున్నామని తెలియజేశారు. రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ సీఈఓ డాక్టర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పలు ప్రాంతాలు గ్రామీణ ప్రజలు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ బస్టాండ దగ్గరలో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, మనుముందు మరికొన్ని వసతులను ఈ క్లినిక్‌లో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## 60కిపైగా నగరాల్లో విస్తరించిన అమెజాన్ ఫ్రెష్

**ఒంగోలు, ప్రభాతవార్త**

భారతదేశంలో సుమారు 60 నగరాల్లో అమెజాన్ ఫ్రెష్ విస్తరించడమే కాకుండా కస్టమర్లకు పండ్లు, కూరగాయలు, రోజువారీ కిరాణాసరుకులు సరైన సమయంలో అందిస్తుందని అమెజాన్ ఫ్రెష్ హెడ్ శ్రీకాంత్ శ్రీరామ్ అన్నారు. రూ. 249 లకు పైన ఆర్డర్‌లు చేసిన వారికి ఉచిత షిప్పింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా విలువైన ఆఫర్లు, పర్సనలైజ్డ్ విడ్జెట్లు, మరలా కొనుగోలు ఆప్షన్‌లు, సేవ్‌చేసిన ప్రాధాన్యతలు మొదలైన సౌకర్యవంతమైన ఫీచర్లు లభిస్తున్నట్లు తెలిపారు. అమెజాన్ ఫ్రెష్‌యాప్-ఇన్-యాప్ ద్వారా పండ్లు, కూరగాయలు, శీతల ఉత్పత్తులు, సౌందర్య, శిశు, వ్యక్తిగత ఉత్పత్తులు, ఇతర కిరాణా సరుకులతో సహా విస్తృత శ్రేణి గ్రోసరీ ఉత్పత్తులను అందుబాటులో ఉంచిందన్నారు. అంతే కాకుండా వినియోగదారులకు ఆకర్షణీయమైన వారాంతపు సేల్, ప్రతినెల 1 నుండి 7 వరకు సూపర్ వాల్యూడేస్‌లో డెలివరీ పొందిన వారికి విలువైన ఆఫర్లు పొందవచ్చునన్నారు.

## క్రీడాకారిణి రాజేశ్వరికి ఘనసన్మానం

**ఒంగోలు, ప్రభాతవార్త**



సౌత్ కొరియా దేశంలో నిర్వహించిన ఏషియన్ ఫసిపిక్ మాస్టర్స్ గేమ్స్ 2023 లో అత్యంత ప్రతిభకనబరిచిన ప్రకాశం జిల్లా క్రీడాకారిణి కల్లు రాజేశ్వరికి ఒంగోలులో సోమవారం ఘనసన్మానం జరిగింది. ఈ పోటీల్లో జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు పాల్గొనగా డిస్కస్ త్రో క్రీడలో రాజేశ్వరి భారతదేశం తరుపున బంగారుపతకం సాధించింది. అదే విధంగా 5 కి.మీ రన్నింగ్ రేసులో భారతదేశం తరుపున రజతపతకం సాధించింది. ఈ పతకాలు సాధించిన రాజేశ్వరి సోమవారం ఒంగోలు చేరుకోక ఒంగోలు రైల్వేస్టేషన్ నుండి సమతానగర్‌లోని వారి ఇంటి వరకు పురప్రజలు, మిత్రులు, క్రీడాకారులు భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో రాజేశ్వరి మాట్లాడుతూ తన బాల్యం అంతా టెన్త్, ఇంటర్ సోషల్‌వెల్ఫేర్‌హాస్టల్ నందు జరిగిందని తెలిపారు. చిన్ననాటి నుండి ఆటలపై ఉన్న మక్కువే నన్ను స్టేట్, జోనల్, జాతీయస్థాయిలో పతకాలు సాధించడానికి దోహదపడిందన్నారు. తనకు వివహమై ఇద్దరు పిల్లలు ఉన్నా ఆటలపై ఆసక్తితో తన ప్రస్తానాన్ని భర్త సహకారంతో ప్రారంభించానన్నారు. వెనుతిరిగి చూడకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జరిగిందన్నారు. తనకు క్రీడలకు అవసరమైన ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి కల్లు రాజేశ్వరిని పలువురు క్రీడాకారులు, పాన్‌ఇండియా స్పోర్ట్స్ సెక్రెటరీ దాసరి భాస్కరరావు, ఏపిసిపిడిసిఎల్ ప్రెసిడెంట్ టంగా సాంబశివరావు, సెక్రెటరీ బెల్లంకొండ సురేష్, ట్రెజరర్ పున్నారెడ్డి, కెవి రవి, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, శానిటేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన కమీషనర్

**ఒంగోలు కార్పొరేషన్, మే 22, ప్రభాతవార్త**



ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ ఎం.వెంకటేశ్వరరావు సోమవారం తన కార్యాలయం నందు రెవెన్యూ, శానిటేషన్ విభాగం వారితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కమీషనర్ రెవెన్యూ విభాగంతో మొదటగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా గతవారంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం నగరంలోఎక్కడైనా సరే ఇప్పటి వరకు ఇంటి పన్ను వేయకుండా ఉన్న అసిగ్మెంట్స్ అన్నిటిని గుర్తించి వాటిని అన్నింటిని కూడా తొందరగా పన్ను పరిధిలో చేర్చాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. అలానే నీటి పన్ను లేక కుళాయి పన్ను వసూళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. ఇంటి పన్ను ఆస్తి పన్ను, కులాయి పన్ను సంవత్సరం డిమాండ్‌కు గాను నెలవారి టార్గెట్ పెట్టుకుని వాటిని అందుకునేందుకు కృషి చేయాల రెవెన్యూ సిబ్బందికి తెలియజేశారు. ఈ సమావేశం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రధాన కాలువలు పూడికతీత పనులను గుర్తించి శానిటేషన్ సిబ్బందితో చర్చించారు. దీనిలో భాగంగా ఇప్పటి వరకు సుమారు 36 కిలో మీటర్ల కాలువలో పూడిక తీయడం జరిగిందని, ఇంకా 318 కిలోమీటర్ల మేరకాలువలో పూడిక తీయవలసి ఉందని వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో నగరంలో గల అన్ని కాలువలోనూ పూడిక తీసేయాలని, దీని వళ్ళ రాబోయే వర్షకాలంలో వానలు వలన నీరు అంతా కూడా కాలువల ద్వారా వెళ్లిపోతుందని, లేనియెడల వర్షపు నీటికి ఈ పూడిక ఆడంకిగా ఉంది. రోడ్లమీదకు వస్తోందని తెలిపారు. దీనిని నివారించడానికి రాబోయే రోజుల్లో తప్పనిసరిగా అన్ని కాలువల్లో పూడిక తీయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ లేకుంలడా ఉన్న ఎన్ని వ్యాపార సంస్థలని గుర్తించారో వాటిలో ఎన్నింటికి యజమానులకు నోటీసులు ఇచ్చారో సచివాలయ వారీగా తమకు నివేదిక అందించాలని తెలిపారు. 120 మైక్రోన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్ల నిషేధం, సింగల్ యూస్ ప్లాస్టిక్ బాన్ గురించి వెంటనే నగరంలో తనిఖీలు జరిపి వాటికి విక్రయిస్తున్న డీలరు,షాపులు గుర్తించి వాటిని వెంటనే సీజ్ చేయాలని శానిటరీ సెక్రటరీలు, సిబ్బందికి ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు నగర పాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పాలక సంస్థ ఎం.హెచ్‌ఓ శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## వైద్య ఖర్చులకు రూ.10లక్షలు ఎల్‌ఓసీ సాయం అందించిన బాలినేని

**ఒంగోలు కార్పొరేషన్, మే 22, ప్రభాతవార్త**



సంపూర్ణ ఆరోగ్యంతో మరలా జీవన స్రవంతిలోకి రావాలని ఒంగోలుకు చెందిన గుంటక సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సూచించారు. సుబ్బారెడ్డి లివర్ సమస్యతో గత కొన్ని నెలలుగా బాధపడుతున్నారు. చికిత్స చేయించుకొనే ఆర్థిక స్థోమత లేదు. ఇటీవల ఎమ్మెల్యే బాలినేని సంప్రదించి తన ఆరోగ్య సమస్యను చెప్పుకున్నారు. స్పందించిన బాలినేని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఎమ్మెల్యే బాలినేని విజ్ఞప్తి మేరకు సుబ్బారెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం రూ.10లక్షలు ఎల్‌ఓసీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేశారు. నేడు ఎమ్మెల్యే బాలినేని ఎల్‌ఓసీని సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ తొలుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు ముఖ్యమంత్రి ఎప్పుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. సంపూర్ణ ఆయురారోగ్యాన్ని సుబ్బారెడ్డికి భగవంతుడు అందించాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలి

### - ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**గిద్దలూరు టౌన్, మే 22, ప్రభాతవార్త**






జగనన్నకు చెబుదాం ప్రత్యేక స ్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో ప్రతి ఒక్క అధికారి సహకరించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. గిద్దలూరులో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా అధికారుల ఆధ్వర ్యంలో చేపట్టిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సాంకేతిక పరమైన సమస ్యలతో పలువురు ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారని చెప్పారు. వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృషికి తీసుకొని వెళ్ళారు. అనంతరం చేపట్టిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. వాలంటీర్లు వారి పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సిఎం జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి జగనన్నకు అండగా నిలువాలన్నారు. వాలంటీర్లకు సత్కార కార్యక్రమం చేపట్టారు. అనంతరం వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 10 మంది విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం నుండి మంజూరు చేసిన స్కూటీలను పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌తో పాటు జిల్లా అధికారులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జేసి కే.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ ఐ.పి.ఎస్ అంకితా సురానా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, రామసుబ్బారెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాధా హత్య కేసులో భర్తే నిందితుడు

- ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ వెల్లడి
- భార్యను హత్య చేసి వేరే వారు చేసినట్లుగా చిత్రీకరించిన కేసును చేధించిన పోలీసులు
- హత్య కేసులో నిందితుడిని పట్టించిన గూగుల్ టేక్ అవుట్
- కేసును చేధించిన పోలీసుల అభినందించిన డీజీపి, ఎస్పీ

**ఒంగోలు క్రైమ్, మే 22, ప్రభాతవార్త**



భార్యని భర్తే హత్య చేసి వేరే వారు చేసనట్లుగా చిత్రీకరించిన కేసును స్వల్ప వ్యవధిలో చేధించారు. ప్రకాశం జిల్లా పోలీసులు ఛాలెంజింగ్ కేసును త్వరితగతిన చేధించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్‌ని, పోలీసు అధికారులను ప్రత్యేకంగా రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మిస్టరీ మర్డర్ కేసును చేధించుటలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు. హత్యకేసు వివరాలను జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మృతురాలు మేడం కోట రాధ భర్త కోటా మోహన్‌రెడ్డి అను ఆమెకు 2013వ సంవత్సరంలో కోట మోహన్‌రెడ్డి కోదాడ గ్రామం, మండలం సూర్యపేట జిల్లా అను అతనితో వివాహం అయింది. వీరు ప్రస్తుతం హైదరాబాద్ ఉంటూ మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వెలిగండ్ల మండలం, గండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డి, బాలకాశయ్య, అను వ్యక్తి రాధాకు క్లాస్‌మేట్, తన భార్య రాధ ద్వారా ముద్దాయి మోహన్‌రెడ్డికి పరిచయం అయింది.సదరు కాశిరెడ్డి నెలకి రూ.100రూపాయలకి రూ.2రూపాయలు వడ్డీ ఇస్తానని చెప్పి భార్య భర్తల మధ్య దగ్గర సుమారు రూ.50లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొద్దిరోజులు తరువాత రాధ ఎప్పుడు డబ్బులు గురించి కాశిరెడ్డిని అడిగినా తర్వాత ఇస్తాను అంటూ కాలయాపన చేస్తున్నట్లు, 2022 సంవత్సరం ఆగష్టు నెలలో కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, రాధాలకి ఐటీ నోటీసులు పంపించాడు. ఇవేకాక భార్య భర్త ఇరువురికి 77 లక్షలు అప్పులు ఉన్నాయి. అప్పటి నుంచి రాధకు, మోహన్‌రెడ్డికి మధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. అప్పుడప్పుడు గొడవలు జరుగుతూ ఉండేవి, మోహన్‌రెడ్డి రాధతో దీనికంతటికి నీవే కారణమని అప్పుడప్పుడు తిడుతూ కొడుతూ ఉండటంతో అప్పటి నుంచి వారి మధ్య దూరం ఏర్పడి విభేధాలు ఏర్పడ్డాయి. తరువాత రాధకి, ఆమె స్నేహితులతో సన్నిహితంగా ఉండటం గమణించిన మోహన్‌రెడ్డి రాధ మీద కోపం పెంచుకుని, మోహన్‌రెడ్డి రాధను చంపుటకు నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురు చూశాడు. ఈనెల 11వ తేదీన అతని భార్య రాధా వాళ్ళ అమ్మగారి ఊరైన వెలిగండ్ల మండలంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కొలుపులు నిమిత్తం వెలిగండ్ల మండలంలోని జిల్లెళ్ళపాడు గ్రామం వచ్చింది. ఇదే అదునుగా భావించి ఒక పథకం ప్రకారం ఈనెల 15వ తేదీన సంగారెడ్డినుంచి పటాన్ చెరువు వెళ్ళు రోడ్డు పక్కన చెరువు రసం బండి దగ్గర వెళ్ళి చెరుకు రసం తాగుతూ సదరు చెరుకు రసం అమ్మే వద్ద తన యొక్క సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, అతని అవసరం నిమిత్తం తన సెల్ ఫోన్ ఇవ్వమని అడిగి తీసుకొని ఆమెకు తెలియకుండా సెల్ ఫోన్‌లోని సిమ్ కార్డును ఆమెకు తెలియకుండా తీసుకుని సెల్ ఫోన్‌ను తిరిగి ఆమెకు ఇచ్చివేశాడు. అక్కడి నుంచి మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లో తన ఇంటికి వెళ్ళి తన భార్య రాధకు, కాశిరెడ్డి మెసేజ్ పెట్టినట్లు నమ్మించి ఆమెకు మెసేజ్‌లు చేస్తూ ఉన్నాడు. తదుపరి ఈనెల 16వ తేదీన ముద్దాయి హైదరాబాద్ మాదాపూర్‌లోని లాంగ్ డ్రైవ్ రెంటెడ్ కార్స్‌లో యూప్‌లో కేఐఎ కంపెనీ కి చెందిన సెల్టోస్ మోడల్ కారు బుక్ చేసుకొని రాధాకు ఎస్ఎంఎస్ మెసేజ్‌లు కాశిరెడ్డి చేసినట్లుగా పెట్టి కనిగిరిలో కలుద్దాం కనిగిరికి రమ్మని చెప్పాడు. అంతట అతను హైదరాబాద్ నుంచి బయలుదేరి వినుకొండకి వచ్చి అక్కడ ఒక కొత్త జియో సిమ్‌ని కొనుగోలు చేసి ఈ సిమ్ ద్వారా మరికొన్ని మెసేజ్‌లు చేశాడు. అక్కడ నుంచి ఒంగోలు వచ్చి మౌర్య ఇన్ లాడ్జి నందు బసచేశాడు. ఈనెల 17న విజయవాడ ముద్దాయి ఒంగోలు నుంచి సాయంత్రం సుమారు 4గంటలకు కనిగిరికి చేరుకున్నాడు. అక్కడ నుంచి పామూరు బస్టాండ్ సెంటర్ వచ్చి రాధ పామూరు బస్టాండ్ వద్ద ఉండగా ఆమెను తన కారులో ఎక్కించుకొని కనిగిరి నుంచి పామూరుకు పోవు రహదారి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ వద్ద రోడ్డు మార్జిన్‌వద్ద తన కారుని ఆపి తన భార్యతో కాసేపు మాట్లాడు. అక్కడ మరలా తన భార్యతో వాగ్వాదం జరిగింది. తరువాత ఆమె మెడలో ఉన్న చున్నితో మెడను గట్టిగా బిగించగా ఆమె కారులోనే చనిపోయింది. తరువాత రాత్రి 11గంటల సమయంలో ఆమెను అదే కారులో కనిగిరి వెలిగండ్ల రోడ్డులో జిల్లెళ్ళపాడు అడ్డరోడ్డు వద్ద రోడ్డుపైన పడుకోనబెట్టి ఆమె పైన నుంచి తన కారుని ఎక్కించి ప్రమాదంగా చిత్రించే ప్రయత్నం చేశాడు. తరువాత తన కారులోనే నేరస్తలం నుంచి మిర్యాలగూడ వెళ్ళాడు. తరువాత తన భార్య చనిపోయిన విషయం తెలుపగా వచ్చి ఏమి తెలియనట్లు నటించి ఆమె శవాన్ని తీసుకొని వెళ్ళి దహన సంస్కారాలు చేశారు. ఈ మిస్టరీ మర్డర్ కేసుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఎస్పీ మలికాగర్గ్ ఈ ఛాలెంజింగ్ కేసును చేధించేందుకు అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్, కనిగిరి ఎస్‌డీపీఓ, పామూరు సీఐ, ఎస్సైలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కేసును రాష్ట్ర స్థాయిలో దిశ సెల్ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుండగా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అన్ని కోణాల్లో, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి స్వల్ప వ్యవధిలోనే కేసును చేధించారు. అనంతరం ఈ కేసులో త్వరితగతిన ఛార్జ్ సీట్ కోర్టులో దాఖలు చేసి ముద్దాయికి శిక్ష పడేవిధంగా చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ అంతు చిక్కని అత్యంత సవాలైన మరియు సంచాలనాత్మక కేసును స్వల్ప వ్యవధిలో చేధించడం, నిందితులను గుర్తించడం, అరెస్టు చేయడం, నిందితుల నుంచి ఆస్తి రివకరి చేయడంతో రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడరెడ్, ఎస్పీ మలికార్గ్, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్, కనిగిరి ఎస్డఈపీఓ రామరాజు, పామూరు కుమార శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఎస్సై కే.అజయ్ కుమార్, వెలిగండ్ల ఎస్సై మహేష్‌కుమార్, పామూరు ఎస్సై సురేష్, వారికి దర్యాప్తులో సహకరించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించడం జరిగింది.

# ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలి





### - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

**గిద్దలూరు టౌన్, మే 22, ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. సోమవారం గిద్దలూరు పట్టణంలోని సివిఎన్ కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం చేపట్టారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక స్పందనకు 416 విన్నపాలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల పరిష్కారం కొరకు మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలో తహశిల్దార్, ఎంపిడివో, మునిసపల్ కమీషనర్, ఎస్‌హెచ్‌ఓ, మెడికల్ ఆఫీసర్ ఉంటారని చెప్పారు. మండల పరిధిలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం ప్రీ రివ్యూమీటింగ్‌లను ప్రతి మంగళవారం ఖచ్చితంగా నిర్వహించేలా ఆదేశాలిస్తామన్నారు. వారానికి ఒకసారి ఈ సమస్యలపై సమావేశమై పరిష్కరించే దిశగా ఈ కమిటీలు కృషి చేస్తాయన్నారు. భూ సంబంధిత సమస్యల నుండి ఇరువర్గాలు గొడవలు పడుతున్న నేపథ్యంలో ఎస్‌హెచ్‌ఓ, తహశిల్దార్, సర్వేయర్, ఎంపిడివో కలిసి సందర్శించడం వల్ల అలాంటి సమస్యలు పరిస్కారం అవుతాయని నమ్మకం ప్రజలకు కలుగుతుందన్నారు. ప్రతి వారం ఎన్ని సమస్యలు పరిష్కరించారో నివేదించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతి రోజు సచివాలయాల్లో 3 గంటల నుండి 5 గంటల వరకు ఖచ్చితంగా స్పందన కార్యక్రమం నిర్వహించి సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించాలన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు మాత్రమే డివిజన్, జిల్లా స్థాయికి రవాలన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎక్కువ అర్జీలు నివేశన స్థలాలు, శ్మశాన వాటికలు, బీమా సొమ్ము పరిహారం గురించి వచ్చాయన్నారు. ఈ సమస్యలను సచివాలయ స్థాయిలోనే పరిష్కరించాలన్నారు. కొమరోలు, అర్ధవీడు మండలాల నుండి ఎక్కువ అర్జీలు వచ్చాయన్నారు. ఈ మండలాల నుండి వచ్చిన అర్జీలు పునరావృతం అవుతున్నాయని వచ్చే వారంలోపు వాటిని పరిష ్కరించచాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలు పరిష్కరించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా అధికారులు పని చేయాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ గిద్దలూరు నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళి అర్జీలు ఇవ్వడం వ్యయప్రయాసలతో కుడిన పనిగా భావించి గిద్దలూరులోనే జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరులో కార్య క్రమం చేపట్ట వల్ల ప్రజల నుండి ఎక్కువ సమస్యలు వచ్చాయన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో జేసి కే.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ ఐ.పి.ఎస్ అంకితా సురానా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, రామసుబ్బారెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయితీ విత్తనాలను అందజేశారు.

## కూరగాయాల మార్కెట్ దుకాణ దారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**కంభం, మే 22, ప్రభాతవార్త**

కంభం బస్టాండ్‌లో కొందరు పంచాయతీ శాఖ నిబందనలకు వ్యతిరేకంగా కూరగాయాల దుకాణాలు పెట్టడంవల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని మార్కెట్‌కు కిలోమీటరు దూరంలోగా దుకాణాలునిర్వహించుకోకూడదన్న పంచాయతీ వారి నిబందనలకు వ్యతిరేకంగా దుకాణాలు నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని వ్యాపారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని దుకాణాల యజమానులు సోమవారం గిద్దలూరులో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరగలేదని ఇదే విధంగా గనుక కొనసాగితే తాముఅద్దెలు కూడాచెల్లించలేమ దుకాణాలను నిర్వహించుకోలే మని మా కుటుంబాలు రోడ్డు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.



# నేడు మినీ మహానాడు

**అద్దంకి, మే 22, ప్రభాతవార్త**
బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మంగళవారం సాయంత్రం 4.30గంటలకు బాపట్ల టీడీపీ కార్యాలయంలో మినీ మహానాడు, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు రైతు, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ముస్లిం మైనార్టీలతో పాటు ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు.

# అదుపు తప్పిన లారీ - తప్పిన పెనుప్రమాదం

**బల్లికురవ, మే 22, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన బల్లికురవలోని పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఒక గ్రానైట్ లారీ అదుపుతప్పి నివాస గృహాల సముదాయాల మీదకు దూసుకుపోయింది. ఈసమయంలో ఎవరు ఇంటి బయట లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఇంటి ముందు నిలబెట్టుకున్న ద్వి క్రవాహనాలు లారీ కందపడినుజ్జునుజ్జు అయ్యాయి. ఆటోలు, ట్రాక్టర్ డ్రైవర్ల సైతం భారీ గ్రానైట్ వాహనాలను నడుపుతూ ఉండటం, అవి కూడా ఎక్కువ భాగం దొంగ బిల్లుల మీద నడిచే వాహనాలు కావడంతో వేగ నియంత్రణ ఏమాత్రం పాటించకుండా ఇష్టానురీతిన ఈవిధమైన ప్రమాదాలకు కారణం అవుతున్నారు.ఇలాంటి సంఘటనలు మరింతగా శృతిమించక ముందే సంబంధిత అధికార యంత్రాంగం స్పందిస్తే ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించిన వారవుతారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



**బల్లికురవ, మే 22, ప్రభాతవార్త**
మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో గోగినేని రాంబాబు శ్రీమతి వెంకాయమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై వెంకటనాగసాయికుమార్, రుక్మిణిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రవికుమార్ వెంట మండల తెలుగు యువత అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు, గోగినేని అమన్నాథ్ తదితరులు ఉన్నారు.

# రోజురోజుకు పెరుగుతున్న విద్యార్థులు



**బల్లికురవ, మే 22, ప్రభాతవార్త**
స్థానిక శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులకు విద్యార్థులు రోజురోజుకు ఆకర్షితులవున్నారు. 10మందితో ప్రారంభమైన ఈ తరగతులు క్రమేపి రోజురోజుకు పెరుగుతూ 20మందికిపైగా విద్యార్థులు హాజరవుతున్నారు. స్థానిక గ్రంథాలయ పాలకుడు అడ్డగడ్డ రమేష్‌బాబు వారిని మరింతగా ప్రోత్సహించే దిశగా ఉత్సాహ పరుస్తున్నారు. సోమవారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో చిన్నారులు ఆహ్లాదకరంగా పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరికలు



**దొనకొండ, మే 22, ప్రభాతవార్త**
దొనకొండ మండలం ఆరవల్లిపాడు గ్రామంలో జనసేన పార్టీలో చేరికలు జరిగాయి. మండల పార్టీ అధ్యక్షులు నాగప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొటుకు రమేషన 50 కుటుంబాల వారిని కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. బొటుకు రమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని అధికారంలోకితీసుకొచ్చే విధంగా కష్టపడాలని, దానికి మీ వంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీ నాయకులు చిరంజీవి, జనసేన కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పొందాలి



**కొండపి, మే 22, ప్రభాతవార్త**
గ్రంథాయాలను వినియోగించుకుని ప్రతివిద్యార్థి విజ్ఞానాన్ని పొందాలని ఉపాధ్యాయులు మద్దిరాల శ్రీధర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులతో పుస్తకపఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను చదివి ఎందరో మేధావులు అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు బత్తుల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతి నిత్యం గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకోవాలని వారికి సూచించారు.

# ఫైనల్ విజేత శౌర్యక్లబ్ ఉత్తరప్రదేశ్

## - మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సాలూజ్





**పర్చూరు (మార్టూరు), మే 22, ప్రభాతవార్త**
ఏలూరి యూత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు క్రీడాభిమానులు అసక్తిగా తిలకిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అత్యంత ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చిక్కోల్ చీతాస్ వైజాగ్ జట్టు 19.5 ఓవర్లల్లో 10 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేశారు.ఎం.సూర్యకిరణ్ 31 బంతుల్లో ఐదు ఫోర్లు, మూడు సిక్స్‌లు కొట్టి 47 పరుగులు చేశాడు.సింహ 28 బంతుల్లో మూడు ఫోర్లు, 2 సిక్స్‌లతో 39 పరుగులు చేశాడు. బౌలింగ్ చేసిన ఉత్తరప్రదేశ్ శౌర్యక్లబ్ జట్టులో విపిన్‌చంద్ర 3.5 ఓవర్లల్లో 23 పరుగులు ఇచ్చి 2 వికె ట్లు తీశాడు. సాలూజ్ 4 ఓవర్లల్లో 3వికెట్లు తీసి 39 పరుగులు ఇచ్చాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శౌర్యక్లబ్ ఉత్తరప్రదేశ్ జట్టు 19.3 ఓవర్లకే 164 పరుగులు చేసి 6 వికెట్లతేడాతో భారీ విజయం సాధించారు.ఈ జట్టులో సత్యం 31 బంతుల్లో 4ఫోర్లు, 2సిక్స్‌లతో 51 పరుగులు చేశాడు. జీవిర్ 28బంతుల్లో 6 ఫోర్లతో 44 పరుగులు చేశారు.సాలూజ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.

# విశ్వనాథరెడ్డి మృతికి సంతాపం



**అద్దంకి, మే 22, ప్రభాతవార్త**
సృజన సాహితీ సంస్థ అద్దంకి వారి ఆధ్వర్యంలో ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి మృతికి సంతాపం తెలిపారు. ప్రఖ్యాత సాహితీవేత్త ,కథకులు, విమర్శకులు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి సోమవారం ఒంగోలులోని వారి కుమార్తె నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. రాయలసీమ ప్రజాజీవితాన్ని కథలలో కళ్లకు కట్టినట్లు చిత్రించిన రచయిత ఆచార్య విశ్వనాథరెడ్డి అని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదుత్త కేశవమఠం అనీల్‌కుమారసూరి,సంకా బాబు,రఫీ,శ్రీరామచంద్రమూర్తి, శేషతల్పసాయి,నాగిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు , లేవీ ప్రసాద్, జ్యోతి చంద్రమౌళి,బిసిహెచ్ కోటయ్య, సృజన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి చిత్రపటానికి వీరు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

**కొండపి, మే 22, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కొండపిలోని కొండపి-టంగుటూరు రోడ్డులోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఆర్టీసీ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. గతంలో తహశీల్దార్ కార్యాలయ ప్రహరిని ఆనుకుని బస్సు షెల్టర్ ఉండేదని, టంగుటూరు వైపు ప్రతి ప్రయాణికుడు అక్కడే నుండే బస్సు ప్రయాణాలు చేసేవారని పలువురు ప్రయాణికులు తెలిపారు. ప్రస్తుతం పోలీసు స్టేషన్ సమీపంలో బస్టాండ్ నిర్మించడంతో బస్సులు బస్టాండ్ వరకు రావడం వలన తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ నిలబడేందుకు స్థానం లేక ఎండలోనే నిల్చొని బస్సు వచ్చే వరకు ఉండి బస్సులో వెళ్ళడం జరుగుతుందని, గతంలో మాదిరి ఇక్కడ బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికులు కోరుతున్నారు.

# దివ్యాంగుల హక్కులను కాపాడండి



**కొత్తపట్నం, మే 22,ప్రభాతవార్త**
మండల పరిధిలోని మోటుమాల గ్రామపంచాయతీలో దివ్యాంగులకు 2017లో ఇచ్చిన నివాసస్థలాలలో ఇప్పటి వరకు గృహాలు నిర్మించలేదని ఆ ప్రదేశంలో ఎక్కువగా ఇసుక మాఫియా జరుగుతుందని దీనిని వదిలిపెట్టేదిలేదని బిజెపి ఒంగోలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పి.వి.శివారెడ్డి అన్నారు. దివ్యాంగుల తరపున మండల అధ్యక్షులు నాడారు సుబ్రహ్మణ్యంతో కలిసి దివ్యాంగులకు న్యాయం చేయవల్సిదిగా తహశీల్దార్ రమణారావుకు వినతిపత్రం సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దివ్యాంగులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపాటి అజయ్‌కుమార్ , జిల్లా మీడియా కన్వీనర్ గనిశెట్టి రాము , జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జజ్జర క్రిష్ణవేణి,యువమోర్చా కార్యదర్శి నాయక్ , మండల మీడియా కన్వీనర్ నాడారు తులశీ వందమంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వలేటివారిపాలెంలో వాలంటీర్లకు వందనం

## - ముఖ్యమంత్రి మానసపుత్రికే వాలంటీర్లు వ్యవస్థ



**వలేటివారిపాలెం మే 22, ప్రభాతవార్త**
ప్రజా సేవలో నిమగ్నమైన వాలంటీర్లు కు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండలపరిషత్ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ ఆధ ్వర్యంలో పోలినేనిచెరువు గ్రామం, అయ్యవారిపల్లె గ్రామాల వాలంటీర్లును శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అయ్యవారిపల్లె సర్పంచ్ డేగా బుజి జ పోలినేనిచెరువ సర్పంచ్ యాళ్ల సుబ్బ రాజ్యమ్మ తరపున వైసీపీ యువనేత యాళ్ల శివకుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ మానసపుత్రికైన వాలంటీర్ వ్యవస్థ ప్రజా మన్ననలు పొందిందన్నారు. ప్రభుత్వ పధకాలు లబ్ది నేరుగా లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందించడం వాల ంటీర్ వ్యవస్థద్వారానే సాధ ్యమవుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని వ్యవస్థగురించి ముఖ్యమంత్రి ముందుగా ఆలోచించి దిగ్విజయంగా అమలు చేయడం వలన ఆంధ్రప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ప్రధానంగా సామాజిక పించన్లు లబ్దిచేకూరడంలో కడుపున పుట్టిన పిల్లలు కూడా చేయలేని సహాయం వాలంటీర్లు ద్వారా జగనన్న చేస్తున్నట్లు శివకుమార్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయా రామాలకు చెందిన వాలంటీర్లును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర ్పంచ్ పెగడ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# నాగంబొట్లపాలెంలో జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పర్యటన



**తాళ్లూరు, మే 22, ప్రభాతవార్త**
మండలంలోని నాగంబొట్లపాలెంలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పర్యటించారు. గ్రామానికి చెందిన దారం శ్రీనివాసరెడ్డి కుమార్తె జేస్విక మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఆమె సమక్షంలో చిన్నారితో కేక్ కట్ చేపించారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు చిమాట సుబ్బారావు, కోట శివ లక్ష్మి, వెంకట రామిరెడ్డి, మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి, మాజీ ఏఎంసీ డైరక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామకృష్ణ, నాయకులు దారం వెంగళరెడ్డి, వంకాయల బాలనాగిరెడ్డి, సోము నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకిందకు చేరాదం.. సేద తీరుదాం



**తాళ్లూరు, మే 22, ప్రభాతవార్త**
వేసవి ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. 44 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరడంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి ప్రజలు ఏసీలు, కూలర్ల వంక చూస్తుండగా, పశువులు మాత్రం పచ్చినిచెట్లు నీడకు చేరి సేద తీరుతున్నాయి.

# సమస్య పరిష్కరించలేనప్పుడు సమావేశాలు ఎందుకు..?

## - సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు సభ్యులు ధ్వజం



**కొనకనమిట్ల, మే22, ప్రభాతవార్త**
ప్రజా సమస్యలు పరిష్కరించలేనప్పుడు మూడు నెలలకు ఒక సారి జరిగే సర్వసభ్య సమావేశం వృధాయేనని జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పలువురు ఎంపీటీసీలు అధికారులపై ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతజరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గతంలో కూడా పలు శాఖల అధికారులు సమావేశాలకు డుమ్మా కొట్టారని వారికి కనీసం మెమోలు కూడా జారీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, సచివాలయాలను అధికారులు తనిఖీలు చేయాల్సి ఉండగా నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నారని, దీంతో సమయపాలన కూడా కొందరు పాటించడం లేదని విమర్శించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు దృష్టి సారించాలన్నారు. కాట్రగుంట పశువుల బీడు భూములు ఆక్రమణలకు గురయ్యాయని, రెండేళ్ల పైబడినప్పటి నుంచి ఆయా పరిధిలోని గ్రామాల ప్రజలు, పశుపోషకులు ఆందోళన చేస్తున్నా ఇప్పటికి పశువుల భీడు భూములా, పట్టా భూములా అని వాటిని నిర్ధారించి సమస్యను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. వాగుమడుగు సచివాలయం పరిధిలోని గనివానిపాడులో రైతులు భూములలో ఈకేవైసీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు కోరారు. 200లకు గృహాలకు పొజిషన్ పత్రాలు మంజూరు అయ్యాయని, ఇప్పటికి ఆగృహలబ్దిదారులు నిర్మాణాలు చేపట్టలేదని సూచించారు. త్వరగా నిర్మాణాలు చేపట్టాలని హౌసింగ్ ఏఈ బాలునాయక్ లబ్దిదారులను కోరారు. గనివానిపాడు గ్రామ పరిధిలో 18 మంది శనగ రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా ఒక్క రైతుకే నష్టపరిహారం అందించడం ఏమిటని సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు, వద్దిమడుగు సర్పంచ్ పిచ్చ్యలు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ ఆర్.జనార్ధన్, ఐసీడీఎస్ పీడీ సుధామారుతి, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, ఎంఈఓ ఎస్‌కే డాంగే షరీఫ్, పీఆర్ ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు నిరంజన్, నారాయణస్వామి, కొనకనమిట్ల, గొట్లగట్టు, ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎస్‌పీ బాలయ్య, డాక్టర్ నరేంద్రలు పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





**అద్దంకి, మే 22, ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం పలువురిని పరామర్శించారు. అద్దంకి పట్టణంలోని 9 వార్డులో యల్లాల శ్రీనివాసరావు,వారి సోదరుడు శ్రీనివాసరావు ఇరువురు ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకొని, విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఎమ్మెల్యే రవికుమార్ పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబ్ చేశారు. పట్టణ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుమర్తి సమే ్యలు తండ్రి యోహాన్ ఇటీవల స్వర్గస్తులుకాగా ఎమ్మెల్యే గొట్టిపాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 17 వార్డు పెరికపాలెంలో బొడ్డు చిన్న బ్రహ ్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి, కాలికి చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న బ్రహ్మయ్యను పరామర్శించారు. కటకం అనిల్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికెళ్లి పరామర్శించారు. సంతమాగులూరు మండలంలోని మామిళ ్లపల్లి గ్రామంలో మందలపు కోటయ్య నిర్యాణమునకు హాజరై కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.







## ఇల్లూరి వారి నవదంపతులను ఆశీర్వదించిన బాచిన కృష్ణచైతన్య



**అద్దంకిరూరల్ మే 22 ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో సోమవారం జరిగిన ఇల్లూరి చిన్న యోగిరెడ్డి కుమారుడు పూర్ణచంద్రారెడ్డి త్రిషల వివాహ వేడుకలో రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైన్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇప్పల ముసలారెడ్డి, దెద్దేల చిన్నగాలయ్య, చిలకల వెంకటేశ్వరరెడ్డి, ఇల్లూరి యోగిరెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమాన్ని పేదల గడపకు

## తీసుకువెళుతున్న వాలంటీర్లకు వందనం

**- బాచిన కృష్ణచైతన్య**

**- జె.పంగులూరు, కొండమంజులూరులలో వాలంటీర్లకు పురస్కారాల పంపిణీ**





**అద్దంకి రూరల్ మే 22 ప్రభాతవార్త**
పేదరికంలేని రాష్ట్ర ంగా తీర్చి దిద్దే ప్రణాళికతో దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యంత్రి వై యస్‌జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హుల గడపకు చేరుస్తున్న సచివాలయ వాలంటీర్లకు ప్రభుత్వం వందనాలు చెపుత ఒదని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్ చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. అద్దంకి నియోకవర్గంలోని జె.పంగులూరు అదే మండలంలోని కొండమంజులూరు గ్రామాలలో సోమవారం వాలంటీర్లరు సే వాజ్ర, సేవా రత్న,సేవా మిత్ర పురస్కారాలను కృష్ణ చైతన్య చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ దేశంలో మర్కెడాలేని విధంగా అన్ని ప్రబుత్వ పథకాలను అర్హుల గడపకు చేర్చే ఇటువంటి సంక్షేమ పాలనలో వాలంటీర్లుగా సేవా భావంతో జగనన్నకు తోడుగా సేవలు అందిస్తున్న వాలంటీర్లను రాష్ట్రప్రభుత్వం ప్రతి ఏటా పురస్కారాలతో మరింత ప్రోత్స హిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోనినాయకులు,కార్యకర్తలు,అధికారులు,లబ్ధిదారులైన వాలంటీర్ల పాల్గొన్నారు.





# జగనన్న పాలన దేశానికే ఆదర్శం

## - ముప్పవరం గడప గడపకు

## మనప్రభుత్వం కార్యక్రమంలో బాచిన కృష్ణచైతన్య





**అద్దంకిరూరల్ ,మే 22 ,ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన యావత్ దేశానికే ఆదర్శ:గా నిలచిందని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. జెపంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో సోమవారంనాడు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రయంలో రెండవరోజు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. గ్రామంలో త్రి ఇంటికి వెళ్లి గత మూడేళ్ల కాలంలో ఆయా కుటుంభాలకు ప్రభుత్వం ద్వారా చేకేరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు పేదలకు ముఖ్యంగా పార్టీలు, కులాలకు వ్యతిరేకంగా అర్హతే ప్రామణికంగా అందిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిదేనన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోన్ని అన్ని గ్రామాల నాయకులు , కార్యకరక్తలు, అధికారులు, బీకేసీ యూత్ పభ్యులు పాల్గొన్నారు.





## నేడు మేదరమెట్లలో వాలంటీర్లకు పురస్కారాల పంపిణీ

**అద్దంకిరూరల్ ,మే 22, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిప్తున్న వాలంటీర్లను మరింత ప్రోత్స హించే దశగా ప్రతి ఏటా వాలంటీర్లకు పురస్కారాలు అందిస్తున కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పురస్కారాలకుఎంపికైన వాలంటీర్లకు మంగళవారం నాడు కొరిశపాడు మండలకేంద్రంలో అందివ్వన్నుట్లు చైతన్య కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొని విజయవంతంచేయాలని వారుకోరారు.

### నేడు ముప్పవరంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం

గడప గపడకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం జెపంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో 3వ రోజు జరుగు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర శాప్‌నెట్‌చైర్మన్ మరియు అదద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. ముప్పవరం గ్రామంలో కార్యక్రమం నిర్ధేసించన ప్రాంతంలోని ప్రజలు, మండలంలోని నాయకులు , కార్యక్తలు పాల్గొని విజయవంతంచేయాలని వారు కోరారు.

## చంద్రబాబునాయుడు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- ఎమ్మెల్యే మద్దిశెట్టి**

**దర్శి, మే22, ప్రభాతవార్త**
చంద్రబాబునాయుడు ఈ మధ్య కాలంలో జగనన్న రాజధాని ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాల వారికి ఇళ్ల పట్టాలు కేటాయించడం నిర్ణయింపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇచ్చే సెంట్ స్థలం వారు చనిపోయాక సమాధులు కట్టుకోవడానికి పనికి వస్తుందనిఅన్నారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, దర్శిలో ముఖద్వారా శంకుస్థాపన చేసిన లేఅవుట్ అన్ని వసతులతో ప్రైవేటు లేఅవుట్లకి ధీటుగా 60 అడుగుల రోడ్లతో అందరికి కనపడుతుంది. ఆ చిన్న స్థలంలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతగా ఉపయోగపడుతుందో ఇక్కడ నివసిస్తున్న కుటుంబాలను అడిగి తెలుసుకోవాలి, చంద్రబాబునాయుడుకి చెప్తున్నాను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎన్ని కుట్రలు పొందిన 2024లో జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు.

## గ్రంధాలయంలో విద్యార్థులకు కథల పోటీలు



**దర్శి, మే22, ప్రభాతవార్త**
వేసవి శిక్షణా తరతుల్లో భాగంగా సోమవారం శాఖా గ్రందాలయంలో విద్యార్థులకు కథలు పోటీలు, పద్యాల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి వారికి ఓఆర్‌ఎస్‌లు అందజేశారు.

# భైరవకోనలో భక్తుల సందడి





**సీఎస్‌పురం, మే 22, ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన భైరవకోనలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. పాఠశాలకు వేసవి సెలవులు కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తమ చిన్నారులతో కలిసి సోమవారం భైరవకోనకు విచ్చేశారు. అక్కడి జలపాతాన్ని సందర్శించి త్రిముఖ దుర్గాదేవి, భర్గులేశ్వర, నగరేశ్వర, కాలభైరవ ఆలయాలలో పూజలు చేశారు. ఆలయ పూజారులు కంభాలదిన్నె వెంకట నర్స య్య, సుధాకర్ శర్మలు ఆలయాలలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు.

## కరెంట్ కోతలకు నిరసనగా నేడు పెద్దదోర్నాల

### విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టీడీపి ఆధ్వర్యంలో ధర్నా



**పెద్దదోర్నాల, మే22, ప్రభాతవార్త**
టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు పెద్దదోర్నాల మండల టీడీపీ ఆధ్వర్యంలో కరెంట్ కోతలకు, రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిన కరెంట్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ మండల కేంద్రమైన పెద్దదోర్నాల 133/32 విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మంగళవారం టీడీపీ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నిరసన తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.

## ఎస్సై, కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ




**వెలిగండ్ల, మే 22, ప్రభాతవార్త**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాధ హత్య కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహారించి తక్కువ సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నందుకు ఎస్సై మహేష్‌ను, కానిస్టేబుల్ వెంకయ్యను జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## ఎమ్మెల్యే మద్దిశెట్టిని కలిసిన డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి



**దర్శి, మే 22 ప్రభాతవార్త**
దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ని సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. సన్మానించిన వారిలో సీఐ జే.రామకోటయ్య, ఎస్సై డి.రామకృష్ణ, రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనింగ్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, కౌన్సిలర్ వీసీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మద్దిశెట్టి



**ముండ్లమూరు, మే 22, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని పులిపాడు పంచాయతీలోని బృందావనం కాలనీలో వైసీపీ నాయకులు కుంటా అచ్చారావు కుమారుడు అనిల్ వివాహానికి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించి న నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనింగ్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలి మూర్తి దేవప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్‌కేసనపల్లి నాగేశ్వరరావు, నాయకులు సుంకర బ్రహ్మానందరెడ్డి, జిల్లెలమూడి శివయ్య, అంబటి వెంకటేశ్వరరెడ్డి, గోను నారాయణరెడ్డి, మేడగం పుల్లారెడ్డి, ఆర్.కరుణానిధి, పాలెపోగు డగ్లస్, ఏలియా, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీడీపి ఆధ్వర్యంలో ధర్నా



**హనుమంతునిపాడు, మే 22, ప్రభాతవార్త**
నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెంచిన కరెంట్ కోతలు, పెంచిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ నేడు మంగళవారం సీతారాంపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉదయం 10గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు నరసయ్య తెలిపారు. కావున మండలంలోని 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జీలు, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా

**హనుమంతునిపాడు, మే 22, ప్రభాతవార్త**
మండలంలోని వేములపాడు గ్రామంలోని యల్లమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## దివ్యాంగుల ఉచిత మెగా క్యాంపును జయప్రదం చేయండి



**దర్శి, మే22, ప్రభాతవార్త**
ఈనెల 26వ తేదీన మార్కాపురం పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగు దివ్యాంగుల ఉచిత మెగా క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ ఎస్సీ విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలిమూటి దేవప్రసాద్ కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం దర్శి వాహనదారులు, భవనాల శాఖ అతిధి గృహంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల దివ్యాంగులకు సంబంధించి గత నెల 5వ తేదీన మెజర్‌మెంట్స్ తీయించుకున్న దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ చేయబడునని అన్నారు. వినికిడి లోపం ఉన్న దివ్యాంగులకు వినికిడి యంత్రాలు , శారీరక దివాంగ్యులకు వాకర్స్, చంక కర్రలు హ్యాండ్ స్టిక్స్, దృష్టి లోపం ఉన్న దివ్యాంగులకు బ్లైండ్ స్టిక్స్ ఉచితంగా ఇవ్వబడునని అన్నారు. అలాగేకృత్రిమ అవయవాలు, ట్రైసైకిల్స్ వీల్ చైర్స్ కావాల్సిన దివ్యాంగుల వివరాలు నమోదు చేసుకుని ఉచితంగా ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికేట్, ఆదార్ కార్డు, రేషన్ కార్డు, వైకల్యంతో ఉన్న పాస్ ఫొటోలు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగు పోస్టర్‌ని విడుదల చేసిన ఏటీఎం హనుమంతరావు



**ముండ్లమూరు, మే 22, ప్రభాతవార్త**
జిల్లా అధికారి శిరీష ముండ్లమూరు మండలంలోని అన్ని ఆర్‌బీకేలలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరితో మీటింగ్ ఏర్పాటు చేసి వారి పనితీరును రివ్యూ చేసి రిజిష్టర్స్‌ను తనిఖీ చేశారు. మండలంలో నవధాన్యాల సాగు ఈ సంవత్సరం పెంచాలని ప్రధాన పంట కన్నా ముందు భూమిలో కలియదున్ని పచ్చిరొట్టె ఎరువులుగా వాడుకోవాలని, ప్రధాన పంటలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల దిగుబడిని పెంచాలని సూచించారు. నవధాన్యాల సాగు పోస్టర్స్, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం హనుమంతరావు, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి శిరీష, మండల సిబ్బంది ప్రభాకర్, ఎంటి వెంకట రమణ, నరసింహులు, నాగిరెడ్డి, ఎల్‌వన్‌ఎల్ టు ఐసీ ఆర్పీలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

**- వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో మన జగనన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్**



**హనుమంతునిపాడు, మే 22, ప్రభాతవార్త**
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన లబ్దిదారులకు లబ్ది చేకూరుస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని స్థానిక ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. జగనన్న ఆశయ సాధకు వాలంటీర్లు చేస్తున్న సేవలు గొప్పవన్నారు. వరుసగా మూడో సారి అవార్డులు ప్రధానం చేయడం సంతోషకరమన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పై నుండి కింద స్థాయికి వచ్చే సరికి లబ్దిదారులకు మొండిచేయి మిగిలేదన్నారు. అటువంటి దుస్థితి నుంచి రాష్ట్ర ప్రజలకు రక్షించేందుకు లబ్దిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో వాలంటీర్లు కీలకపాత్ర వహించడం చరిత్రలో కొత్తమలుపు అన్నారు. వాలంటీర్లు అవార్డులు అందుకుని మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం మండలంలోని వాలంటీర్లకి సేవా మిత్రా 121 మందికి, సేవారత్న 5 మందికి అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలు, పథకాలు అందించారు. ముందుగా స్తానిక సర్పంచ్ కత్తి రాజారావు ఎమ్మెల్యేకి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, వైసీపీ మండల పార్టీ కన్వీనర్ ఎక్కంటి శ్రీనివాసులురెడ్డి, వైసీపీ మండల యూత్ అధ్యక్షులు భవనం కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయ కమిటీ అధ్యక్షులు గాండ్లపర్తి వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు పిచ్చిరెడ్డి, ఎస్సీ సెల్ గురుప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబి, సోషల్ మీడియా కోకన్వీనర్ కస్తాల బాలాజీ, నందనవనం సచివాలయం కన్వీనర్ పెరుగు ముసలయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



**దర్శి, మే22, ప్రభాతవార్త**
దర్శి నగర పంచాయతీ పరిధిలో సోమవారం దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. మొదటిగా దర్శి ఆఫీసులో ఐదు మండలాలకు చెందిన ఆరు మందినూతన అంగన్‌వాడీ టీచర్స్, ఆయా వర్కర్స్‌కి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం దర్శి పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరిగింది. అనంతరం దర్శి మండంలోని వెంకటాచలంపల్లి గ్రామం వద్ద జగనన్న కాలనీ ముఖ ద్వారా ఆర్చ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దర్శి పీజీఎన్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన వాలంటీర్లకు వందన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకి అందుబాటులో ఉండి ప్రతి ఒక్క పని చేస్తున్న వాలంటీర్లను అందరూ అభినందించాలని, సేవారత్న, సేవామిత్ర, సేవా వజ్రా లాంటి అవార్డులు ఇవ్వడం మంచి పరిణామం అని రాష్ట్రంలో మరలా సంక్షేమ పాలన కొనసాగుతుందని, సంక్షేమ పాలన వలన బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. అనంతరం అవార్డులు వచ్చిన వాలంటీర్లను సత్కరించి, అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైవి సుబ్బయ్య, ఎంపీపీ గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కౌన్సిలర్ మేడం మోహన్, కౌన్సిలర్ వీసీరెడ్డి, ఎంపీడీఓ కే.కుసుమకుమారి, కమీషనర్ వై.మహేశ్వరరావు, దర్శి సచివాలయాల మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు బట్టు రాము యాదవ్, పోతంశెట్టి మురళీమోహన్, నాయకులు దారం వాసుదేవరెడ్డి, గొపు ఎర్రయ్య, అంబటి వెంకటేశ్వరరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఈ సర్వేపై సమావేశాన్ని ఏర్పాటు చేసిన తహశీల్దార్

**దర్శి, మే22, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని ఇటీవల కాలంలో ఏర్పాటు చేసిన ఈ సర్వేపై తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతోటి సర్వేయర్లతోటి సమావేశాన్ని ఏర్పాటు చేసిన తహశీల్దార్ నయిమ్ అహ్మద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా రీ సర్వేని నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.పుల్లారెడ్డి, ఈ సర్వే తహశీల్దార్ టి.రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బాలికపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేయాలి

చీరాల టౌన్, మే 22, ప్రభాతవార్త



జార్ఖండ్ రాష్ట్రంలో హుస్సేనాబాద్ పరిధిలో 16 ఏళ్ల దళిత బాలికపై అత్యాచారానికి పాల్పడిన అగాంతకులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్లో నిరసన ప్రదర్శనం కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులుఎస్కే జిలాని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు దాటినప్పటికి దళితులపై దాడులు మాత్రం ఆగడం లేదని ఆరోపించారు. అతికిరాతకంగా బాలికపై అత్యాచారం చేస్తే ఇప్పటి వరకు నిందితులను అరెస్టు చేయకుండా పాలకులు నిద్రా వ్యవస్థలో ఉండటం సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రధానంగా దేశంలో బీజేపీ పాలనలో దళిత బడుగు, బలహీన వర్గాల మైనార్టీ వర్గాల ప్రజలకు రక్షణ పూర్తిగా కరువైందన్నారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ఎమ్మార్వో ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్, బుజ్జి, జిలాని భాష, నజీర్, విమలాకర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీరాల, మే 22, ప్రభాతవార్త

నేడు కొత్తపేట పంచాయతీ డీఎస్పీ కార్యాలయం రోడ్డు నందు ఉన్న విద్యుత్ లైన్లు పక్కకు మార్చడం జరుగుతుంది. కావున మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు డీఎస్పీ కార్యాలయం ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు గమనించి డిపార్టుమెంట్ వారికి సహకరించాల్సిందిగా కోరారు.

## అమ్మవారి హుండీ లెక్కింపు

వేటపాలెం, మే 22, ప్రభాతవార్త



వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రావూరి పేట శివారులో వేంచేసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. గత ఐదు నెలల నుంచి భక్తులు వేసిన కానుకలు సంబంధించిన మూడు హుండీ లెక్కించగా రూ.2,29,521 రావడం జరిగింది. వచ్చే నెల ఏరువాక పౌర్ణమి జూన్ 3వ తేదీన అమ్మవారి శిడి మహోత్సవం సందర్భంగా ముందుగా హుండీ లెక్కించడం జరిగింది. హుండీ లెక్కింపు ప్రత్యేక అధికారిగా బాపట్ల జిల్లా భావన్నారాయణ దేవస్థానం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో లెక్కించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏ.భానుమూర్తి, బండ్ల బాబు, ఈవో జీవీల్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసబాబు, అటెండర్ ప్రవీణ్‌కుమార్, ప్రసాద్, అర్చకులు, ఏడుకొండలు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పెల్లింగ్ బీ పోటీలు

చీరాల, మే 22, ప్రభాతవార్త




చీరాల గీతా యంగ్ సైంటిస్ట్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్పెల్లింగ్ బీ పోటీలను సైన్స్, మ్యాథ్స్, టెక్నాలజీ సబ్జెక్టు మీద పోటీలు వలివేటి మురళీకృష్ణ నిర్వహించారు. 25 స్కూళ్ల నుంచి 94 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 6,7వ తరగతుల వారిని జూనియర్స్‌గా 8,9,10 తరగతుల వారిని సీనియర్ కేటగిరిగా విభజించి వారికి వ్రాత పరీక్ష పెట్టి ఒక్కో విభాగంలో 10 మందిని ఫైనల్స్‌కి ఎన్నుకొని వారికి మౌఖికంగా పోటీ నిర్వహించి రెండు నిమిషాల సమయంలో ఎక్కువ పదాలకు, స్పెల్లింగ్ చెప్పిన వారిని విజేతలుగా నిర్ణయించడం జరిగింది. చీరాల ప్రాంత విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి పోటీలక సిద్దం చేయుట తమ ముఖ్య ఉద్దేశమని వలివేటి మురళీకృష్ణ అన్నారు. మొదటి బహుమతి రూ.1000లు, ద్వితీయ బహుమతి రూ.500లు, సర్టిఫికేట్లు, పుస్తకాలు ఇవ్వడం జరిగింది. జూనియర్స్ విభాగంలో విజేతలు ప్రథమ బహుమతి లేస్సికాన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కి చెందిన ఎం.ప్రణవి, ద్వితీయ బి.ప్రవణి, విజ్ఞానభారతి స్కూల్ సీనియర్స్ విభాగంలో ప్రథమ పి.వెంకట వంశీ, డీటీఆర్ హైస్కూల్, ద్వితీయ చొక్కి చెన్నా శ్రీదేవి, ఏకే అండ్ కేహైస్కూల్ గెలుపొందారు. కార్యక్రమంలో వలివేటి మురళీకృష్ణ, డాక్టర్ బాబురావు, బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, చీరాల కృష్ణమూర్తి, శివాంజనేయ ప్రసాద్, భారత్, వెన్నల, కిరణన, లావణ్య, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా యూత్ నేత పేరరాజుకు పితృవియోగం

- చిన్నకోటేశ్వరరావుకు నివాళ్లులర్పించిన అశోక్‌బాబు

టంగుటూరు, మే 22, ప్రభాతవార్త



మండల కేంద్రమైన టంగుటూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన వైకాపా యూత్ నాయకులు అశోక్‌బాబు అభిమాని అయిన దుగ్గిరాల పేరరాజు తండ్రి అయిన దుగ్గిరాల చిన్న కోటేశ్వరరావు ఇంటి వద్ద సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వెంటనే వైకాపా కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు స్థానిక పార్టీ నాయకులు, వైకాపా కార్యకర్తలతో కలిసి పేరరాజు నివాసానికి వెళ్ళి తండ్రి అయిన చిన్న కోటేశ్వరరావుకు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నకోటేశ్వరరావుకు వారి కుటుంబ సభ్యులు ఎనలేని సేవలు అందించారని, వారి కుటుంబ సభ్యుల సేవలను అశోక్‌బాబు కొనియాడారు. అనంతరం చిన్న కోటేశ్వరరావు దహనక్రియలు టంగుటూరులోని మహాప్రస్థానంలో బంధువులు, శ్రేయోభిలాషులు మధ్య దహన సంస్కారాలు నిర్వహించారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు వాలంటీర్లు



### - టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు టౌన్, మే 22, ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా, సంక్షేమ రథసారధులుగా గ్రామ వార్డు వాలంటీర్లు పనిచేస్తున్నారని, వారి పనితీరును బటిన ప్రశంసలు అవార్డులు, రివార్డులు అందజేస్తారని టీటీడీ పాలక మండలి సభ్యులు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు సీనియర్ నాయకులు, ఒమేగా విద్యా సంస్థల అధినేత కల్లూరి రామిరెడిడ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుర్రా మాట్లాడుతూ కుల,మతాలకు, రాజకీయాలకు అతీతంగా, ధర్మపాలనే ధ్యేయంగా, ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన వాలంటీర్ వ్యవస్థను రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మీరిచ్చే లబ్దిద్వారానే పేదలకు లబ్ది చేకూరుతుందని, నాయకులకు మాకు ఎలాంటి విలువ లేదని, ఎంతో గౌరవ ప్రతిష్టలు పొందుతున్న వాలంటీర్లు జగనన్నకు రుణపడి ఉండాలన్నారు. జగనన్న ఆదేశాలు పాటించండి అని అన్నారు. దుష్టచతుష్టయాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల్లోకి రావాలని చూస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 4.30 లక్షల మంది వార్డు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులను నియమించి ఉద్యోగ, ఉపాధి కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతి 50ఇళ్లకు మీరే నాయకులు, మీరే రాజులుగా వాలంటీర్లను ప్రశంసించారు. భవిష్యత్తులో వాలంటీర్లకు రూ.8నుంచి రూ.10వేల వరకు గౌరవ వేతనం పెంచేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు, కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సెంట్రింగ్ చాంద్ భాషా తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా ఉండేందుకు వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి జరిగిన మంచిని, లబ్దినితెలియజేయాలన్నారు. మీపై ఎటువంటి ఒత్తిడి ఉండదు, రాజకీయ జోక్యం ఉండదు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మంచి చేయండంటూ కితాబునిచ్చారు. బుర్రా మధుసూదన్ యాదవ్‌ను 2024లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఒక్క వాలంటీర్ తప్పు చేసినా ఎమ్మెల్యేతో పాటు నాయకులకు అపవాదు తప్పదని అన్నారు. చంద్రబాబునాయుడు జన్మభూమి కమిటీల వారికే లబ్దిచేకూర్చారని అన్నారు. నీరు-చెట్టు పేరుతో కోట్లు స్వాహా చేసిన చంద్రబాబును ప్రజలు ఏ విధంగా నమ్ముతారని అన్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహారు వైఎస్సార్ అంటూ నినదించారు. అనంతరం పామూరు మండలానికి మంజూరైన సేవా వజ్రా, సేవా మిత్ర, సేవా రత్నతో వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ జమీలాబేగం, మండల సచివాలయాల కన్వీనర్ షేక్ ఖాదర్‌భాషా, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చల్లా సుబ్బారావు, ఒగూరి ఏడుకొండలు, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎంపీటీసీలు పోలినేని శ్రీనివాసులు, షేక్ అబ్దుల్, నాయబ్‌రసూల్, ఏటా రాఘవేంద్ర, వార్డు మెంబరు జిలాని, సింగిల్ విండో డైరక్టర్ చెనికల శ్రీనివాసులు, సర్పంచ్‌లు బద్దిపూడి మార్క్, సిద్దమూర్తి లక్ష్మి నారాయణరెడ్డి, చప్పిడి అజయ్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, నీలం రమణయ్య, పాలేటి ప్రేమ్, రామ సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రవికుమార్ శర్మ, నీరుకట్టు రవిబాబు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు నిర్మూలించడంలో ప్రజాప్రతినిధులు పాత్ర కీలకం

కనిగిరి, మే 22, ప్రభాతవార్త




బాల్య వివాహాల నిర్మూలించడంలో ప్రజాప్రతినిధులు పాత్ర కీలకమని కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశం మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షన కమీషన్, రాష్ట్ర మహిళాభివృద్ది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీడీపీఓ పి.సరోజిని అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా బాల్య వివాహాల నిషేధం చట్టం 2006, జీఓఎంఎస్ 13పై కనిగిరి నియోజకవర్గం స్థాయి ప్రజా పతినిధులకు అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారమని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కొరకు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో పలు మార్పులు చేసి బాలలందరూ చదువుకోవాలని అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పలు రకాల పథకాలు ఏర్పాటు చేసి బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందేనని అన్నారు. బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని, శిక్షలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా డీప్యూటీ డీఎం హెచ్‌ఓ డాక్టర్ సృజన, ఎంపీడీఓ మల్లిఖార్జునరావు, జడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, లక్ష్మీకాంతం, ఒకరెడ్డి, ఎంపీపీ దొంతులూరి ప్రకాశం, హనుమంతునిపాడు ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడారు. బాల్య వివాహాల గురించి, వాటి వలన కలిగే నష్టాల గురించివివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌బీసీసీ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పంతగాని వెంకటేశ్వర్లు, స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు నాయబ్ రసూల్, కనిగిరి నగర పంచాయతీ పాలక మండలి, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రెవెన్యూ మండల స్థాయి విద్యాశాఖాధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, పోలీసులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న కుటుంబ సమావేశానికి జనం దూరం

నాగులుప్పలపాడు, మే 22, ప్రభాతవార్త



ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మన ఊరు మన ఎమ్మెల్యే జగనన్న కుటుంబ సమావేశం పేరుతో స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు నిర్వహించిన సభకు గ్రామ ప్రజలు కరువయ్యారు. సోమవారం మద్దిరాళ్ళపాడు గ్రామంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీల హడావుడి నాయకుల సందడి తారాజువ్వల చప్పుళ్లతో ఎంతో అట్టహాసంగా ప్రారంభమైన మన ఊరు మన ఎమ్మెల్యే జగనన్న కుటుంబంతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమం కార్యక్రమానికి స్థానిక నాయకత్వం ప్రజలను సభ వేదిక వద్దకు తీసుకురాలేకపోయారన్న విమర్శలు విచ్చాయి. గ్రామ ప్రజలు అతికొద్ది మంది మాత్రమే పాల్గొనడంతో అక్కడున్న అధికార వైసీపీ నాయకుల్లోనే రాజకీయ చర్చ మొదలైంది. అసలు జగనన్న కుటుంబ సమావేశాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు ఆయా గ్రామాల ప్రజలకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ది గ్రామాభివృద్దికి కేటాయించిన నిధులను సభలో గ్రామ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే ముఖాముఖిగా మాట్లాడి వివరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ప్రభుత్వ లబ్ది సంక్షేమ పథకాలు తదితర వివరాలను అక్కడున్న నాయకులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మాత్రమే పాల్గొనడం తప్ప గ్రామ ప్రజలు వేళ్ళమీద లెక్కించేంత మంది మాత్రమే కార్యక్రమంలో పాల్గొనడం పార్టీ నాయకత్వ బాధ్యతలను వేలెత్తి చూపిస్తుంది. అంతే కాకుండా తొలి రోజు ప్రారంభ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొనగా మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులతో పాటు పక్క మండలాల నుంచి కూడా వచ్చిన నాయకులు హడావుడితో గ్రామానికి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఇతర సంక్షేమ అభివృద్ది కార్యక్రమాల వివరాలను నాయకులు చదివి వినిపించడంతో పార్టీ నాయకుల నుండే విమర్శలు వెల్లువెత్తాయి. ఓ దశలో ఎమ్మెల్యే సుధాకర్ బాబు సైతం సభ వేదికపై నుండి వచ్చి ఖాళీగా ఉన్న కుర్చీల్లో నాయకులు కుర్చోవాలని కోరడం కొసమెరుపు మరో ట్విస్ట్ ఏంటంటే అక్కడున్న కొద్ది మంది నాయకులు సైతం కొద్దిసేపటికి సభ ప్రాంగణం నుంచి బయటకు వెళ్తుండటంతో గమణించిన నిర్వాహకులు ఎవరుబయటకు వెళ్ళకుండా ఉండేందుకు దారిలో అడ్డంగా ఇనుప స్టాండ్లను ఉంచి నిలువరించడం విమర్శలకు బలం చేకూరుస్తుంది.

## నైపుణ్యంతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కంభం నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లలో శిక్షణ పొందిన అభ్యర్థులకు సోమవారం నాడు శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు చేతులమీదుగా కోర్స్ కంప్లీషన్ సర్టిఫికేట్, ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్ హబ్ ద్వారానైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడం శుభపరిణామం అని, ఉద్యోగాలు పొందిన వారందరూ క్రమశిక్షణతో, ఆత్మస్థైర్యంతో మెలుకువలతో ఉద్యోగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మరో ముఖ్య అతిధి, గౌరవ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గంల శిక్షణ పొందినటువంటి యువతీ, యువకులను ముందుగా శుభ అభినందనలు తెలియజేశారు. మారుమూల ప్రాంతమైనటువంట గిద్దలూరు వెనుకబడినటువంటి ప్రాంతంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినటువంటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ పొందిన యువత అందరూ ఉద్యోగంలో చేరి కుటుంబానికి ఆసరాగా ఉంటూ ఆర్థిక అభివృద్ది సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ సబ్ కలెక్టర్, సరళవందనం స్పెషల్ డిప్యూటీ, కలెక్టర్‌సురానా అంకిత మహవీర్ డీఎస్పీ, పీడీ బాబురావు, జిల్లా ఉద్యోగ ఉపాధి అధికారి భరద్వాజ మాట్లాడుతూ జిల్లాలోని రెండో విడతలో భాగంగా ఏర్పాటు చేసిన గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కంభం స్కిల్ హబ్ నందు టెలికమ్యూనికేషన్ సెంటర్లో కష్టమర్ కేర్ ఎగ్జిక్యూటీవ్ కోర్సు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దృవపత్రం, ఉద్యోగ నియామక పత్రంను అందజేశారు.

## ప్రకాశం పోలీసు స్పందనకు 84 ఫిర్యాదులు

ఒంగోలు క్రైమ్, మే 22, ప్రభాతవార్త



ప్రజల నుంచి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిటీషనర్ల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సమగ్రంగా అడిగితెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులతో ఎస్పీ మాట్లాడి ఆయా ఫిర్యాదులపై వెంటనే చట్ట పరిధిలో విచారణ చేపట్టి నిర్ణీత సమయంలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, అలాగే స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని తనకు, మరొక వ్యక్తికి రైల్వే డిపార్టుమెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి నాగులుప్పలపాడు మండలానికి చెందిన కే.పెరేష్ బాబు అనే వ్యక్తి రూ.1,50,000 లు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని టంగుటూరు, కొత్తపట్నం మండలాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం కోసం తన భర్త, అతని కుటుంబ సభ్యులు కలిసి తనను పలు విధాలుగా వేదిస్తున్నారని హనుమంతునిపాడు మండలంకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కే.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, ఐసీసీ ఆర్ సీఐ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన హోంగార్డు కుటుంబాలను ఆదుకుంటాం - ఎస్పీ

ఒంగోలు క్రైమ్, మే 22, ప్రభాతవార్త



జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన హోంగార్డు సీహెచ్ పోలయ్య సతీమణి రాజమ్మ కుటుంబానికి ఆసరాగా ఉండుటకు జిల్లా హోంగార్డు అందరికి ఒక రోజు వేతనం రూ.4,87,770 జిల్లా వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.10,వేలు, ఫ్లాగ్ ఫండ్ నుంచి రూ.10వేలు చెక్కులను అలాగే అనారోగ్యంతో చనిపోయిన హోంగార్డు డి.వెంకటేశ్వర్లు సతీమణి రవణమ్మకు చీఫ్ ఆఫీసర్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ యొక్క రూ.15వేలు చెక్కును అనారోగ్యంతో మరణించిన హోంగార్డు ఎన్.మహేష్ తల్లి వెంకటమ్మకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

## స్నేహహస్తం ఆధ్వర్యంలో అన్నదానం

కనిగిరి, మే 22, ప్రభాతవార్త



కనిగిరి స్నేహహస్తం ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత నాయకులు మాజీ ఆంధ్రాబ్యాంకు మేనేజర్ ఎస్‌బీకే సాయి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సోమవారం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ డిపో, రోడ్ల వెంట ఉండే యాచకులు, మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహహస్తం అధ్యక్షులు సుధీర్‌బాబు మాట్లాడుతూ ఎస్‌బీకే సాయి వ్యక్తిగతంగా సమాజం పట్ల తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ ప్రతినిత్యం దళిత బహుజనుల పేద ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మాటలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని మనం కష్టపడి సంపాదించే వాటిలో పేదల కోసం కొంచెం కేటాయించడం ప్రతిఒక్కరూ అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీకే సాయి వారి సతీమణి సీజేఎస్ రాణి, సాయి, కుమార్తెలు, స్నేహహస్తం సభ్యులు శివశంకర్, విల్సన్, మోహన్ కుమార్, భాస్కర్, కండక్టర్, మల్లిఖార్జున్, వైద్య శాల సిబ్బంది శంకర్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ అవయవాల పంపిణీ కరపత్రాలు ఆవిష్కరణ

కనిగిరి, మే 22, ప్రభాతవార్త



కనిగిరి ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా కనిగిరి వైసీపీ భవన్‌లో ఈ నెల 26వ తేదీన జరగబోయే కృత్రిమ అవయవాల డిస్ట్రిబ్యూషన్ క్యాంపుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగు దివ్యాంగుల ఉచిత మెగా క్యాంపు ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోపాలరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల దివ్యాంగులకు సంబంధించి గత నెల 5వతేదీ మెజర్‌మెంట్ తీయించుకున్న దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ చేయబడునని అన్నారు. వినికిడి లోపం ఉన్న దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, శారీరక దివ్యాంగులకు వాకర్స్, చంక కర్రలు, హ్యాండ్ స్టిక్స్, దృష్టి లోపం ఉన్న దివ్యాంగులకు బ్లైండ్ స్టిక్స్ ఉచితంగా ఇవ్వబడునని అన్నారు. అలాగే కృత్రిమ అవయవాలు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ కావాల్సిన దివ్యాంగుల వివరాలు నమోదు చేసుకుని ఉచితంగా ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చే దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికేటు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వైకల్యంతో ఉన్న నాలుగు పాస్‌ఫొటోలు, తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దివ్యాంగులు జయప్రదం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే బుర్రాకు వివాహ ఆహ్వానం అందించిన సుంకిశాల

కనిగిరి, మే 22, ప్రభాతవార్త



జిల్లా ఎస్సీసెల్ మెంబరు సుంకిశాల బోయెజు కుమారుడు తేజ వివాహ వేడుకకు విచ్చేయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు సోమవారం ఆహ్వానపత్రికను అందించారు. ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డిపల్లి సర్పంచ్ చిన్న, పంచాయతీ కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దమూర్తి మధు మృతదేహానికి నివాళ్లులర్పించిన గంగసాని టీమ్

పామూరు టౌన్, మే 22, ప్రభాతవార్త



మండలంలోని ఇనిమెర్ల గ్రామానికి చెందిన యువనాయకుడు సిద్దమూర్తి మధు(38) మృతి పట్ల వైసీపీ శ్రేణులు విచారం వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి వింజమూరులో నివాసముంటున్న మధు ఆకస్మికంగా మృతిచెందారు. స్వగ్రామమైన ఇనిమెర్ల గ్రామానికి సోమవారం తీసుకురావడంతో స్థానిక సర్పంచ్ సిద్దమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి పిలుపు మేరకు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, కోట వెంకట కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, సిద్దమూర్తి మల్లిఖార్జునరెడ్డి, గురవయ్య, గోదా మాలకొండయ్య తదితరులు మధు పార్థివ దేహానికి ఘనంగా నివాళ్లులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.

## మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ రాష్ట్ర అధ్యక్షులు శివ చెర్రిని కలిసిన పామూరు నాయకులు

పామూరు టౌన్, మే 22, ప్రభాతవార్త



మెగాస్టార్ చిరంజీవి తనయుడు, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు శివ చెర్రిని పామూరుకు చెందిన పామూరుకు చెందిన యువనేతలు పిడుగు శ్రీనివాసులు, మద్దిల హరీష్, వాయినేని రాఘవ, సోమవారం నాడు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఓ శుభ కార్యానికివిచ్చేసిన శివచెర్రిని స్థానిక హోటల్‌లో కలిసి తమ అభిమానాన్ని, కృతజ్ఞతలు తెలియజేశారు. రామ్ చరణ్ అభిమానిగా, రాష్ట్ర అధ్యక్షులుగా మీరు చేస్తున్న అభివృద్ది కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. శివ, చెర్రికి వీరు ముగ్గురు ప్రత్యేక విందును ఏర్పాటుచేశారు.

## విద్యుత్ షాక్‌తో మృతిచెందిన వ్యక్తికి ఎమ్మెల్యే నివాళి

కనిగిరి, మే 22, ప్రభాతవార్త



కనిగిరి టౌన్‌లో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన కొలిపాకుల ధీరజ్ పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సందర్శించి నివాళ్లులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళ్లులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, కౌన్సిలర్ దేవకి రాజీవ్ తదితరులు ఉన్నారు.

# పడవమునిగి నలుగురు మృతి
## యుపిలోని బల్లియా జిల్లాలో దుర్ఘటన

**బల్లియా(యుపి), మే 22:** ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో ఒక పడవి మునిగిపోవడంతో కనీసం నలుగురు నదిలో కొట్టుకునిపోయారు. పడవలో మొత్తం 30 మంది ప్రయాణిస్తున్నారు.ఎక్కువ మంది మహిళలు చిన్నారులే ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాజిల్లా పరిధిలోని గంగానిధిలో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. అనేక కుటుంబాలు మాల్దేపూర్‌ఘాట్‌వద్దకు చేరుకుని అక్కడ పవిత్రకార్యక్రమం ముండన్ అంటేవారి పిల్లలకు కేశఖండన చేయిస్తున్నారు. అందుకోసమే వారు పడవలో బయలుదేరినట్లు సమాచారం. పరిమితికి మించి ఓవర్‌లోడ్‌చేయడంవల్లనే ఈ పడవ మునిగిందని అంచనా. జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ పడవ ఇంజన్ పనిచేయకపోవడంవల్లనే ఈప్రమాదం జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పడవ యజమాని పరారీలో ఉన్నాడని, ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపిస్తామని తెలిపారు. స్థానికు లసాయంతోనే రక్షణ చర్యలుచేపట్టారు. స్థానికంగా ఉన్న పడవల యజమానులు, సిబ్బంది కూడా ఈ రక్షణ చర్యల్లో పాల్గొంటూ ప్రభుత్వ సిబ్బందికి సహకరించారు.

# గజమాలలు వద్దు పుస్తకాలు తెండి



## ఆడంబరాలకు దూరమంటున్న కర్ణాటక కొత్త సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, మే 22:** డికె శివకుమార్‌తో ఢీకొట్టి ఎట్టకేలకు కర్ణాటక ముఖ్యమంత్రి అయిన సిద్ధరామయ్య సంచలన నిర్ణయాలు తీసుకవడంతో బెంగళూరు ప్రజలు ఫుల్ హ్యాపీ అయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సిద్ధరామయ్యను అభినందించడానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నాయకులు సిఎంను సన్మానించడానికి పోటీ పడు తున్నారు. గజమాలలు, శాలువలు, బహుమతులు తీసుకని సిఎం సిద్ధరామయ్యను సన్మానించడానికి ఆయన ఇంటికి క్యూకడుతున్నారు. ఇక బహిరంగ సభలు, సమావేశాలు, పలు కార్యక్రమాలకు సిఎం సిద్ధరామయ్య హాజరు అయితే ఆయన్ను ఘనంగా సన్మానించి ఆయన దగ్గర మంచి మార్కులు కొట్టేయాలని, రాజకీయంగా లబ్ధిపొందాలని నాయ కులు ప్లాన్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ఇక ముందు తనకు పూలమాలలు వేసి శాలువలతో సత్కరించడానికి ప్రయత్నించకూడదని, అయితే మీ అభిమానం, ప్రేమానురాగాలు తనకు నిత్యం అండగా ఉండాలని అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మనవి చేశారు. అనవసరంగా డబ్బులు ఖర్చు చేయడం తనకు ఇష్టం లేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంటున్నారు. బహిరంగ సభలకు తాను హాజరైన సమయంలో కూడా గజమాలలు, శాలువలతో తనకు సన్మానం చేయకూడదని, అక్కడ కూడా తనకు పుస్తకాలు బహుమతిగా ఇచ్చి అభిమానం చాటకుంటే చాలని కర్ణాటక సిఎం సిద్ధరామయ్యట్వీట్ చేశారు. సిఎం సిద్ధరామయ్య తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు సామాన్య ప్రజలు కూడా అభినందిస్తున్నారు. సిఎం సిద్ధరామయ్య హంగామాలకు దూరంగా ఉండాలని నిర్ణయించడం చాలా గ్రేట్ అని న్నడిగులు అంటున్నారు. సిద్ధరామయ్య ఆయన బెంగళూరులో సంచరించడానికి పోలీసు అధికారులు జీరో ట్రాఫిక్ సౌలభ్యం అందుబాటులోకి తీసుకువచ్చారు. మామూలుగా సిఎంలు సంచరించడానికి బెంగళూరులో జీరో ట్రాఫిక్ అమలు చేస్తున్నారు. అయితే తనకు జీరో ట్రాఫిక్ సదుపాయం వద్దు అని సిఎం సిద్ధరామయ్య అంటున్నారు. బెంగళూరులో ట్రాఫిక్‌తో నిత్యం ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడున్న ట్రాఫిక్ సమస్యలకు తోడు తాను జీరో ట్రాఫిక్‌లో తిరిగితే ప్రజలకు ఇంకా సమస్యలు ఎదురవుతాయని, అలా కాకుండా మామూలుగానే తాను సంచరిస్తానని బెంగళూరు నగర పోలీస్ కమీషనర్ ప్రతాప్ రెడ్డికి సిఎం సిద్ధరామయ్య లేఖ రాశారు. బెంగళూరులో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు, ప్రైవేట్ కంపెనీల ఉద్యోగులు సిఎం సిద్ధరామయ్య నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నమ్మిన వాళ్లే సాయం చేయలేదు: ప్రధాని నరేంద్ర మోడీ



**పోర్ట్ మోరెస్బీ, మే 22:** అభివృద్ధి చెందిన దేశాలపై ప్రధాని నరేంద్ర మోడీ తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. తాను నమ్మకం ఉంచిన దేశాలు అవసరకాలంలో అండగా నిలవలేదని వ్యాఖ్యా నించారు. సోమవారం పపువా న్యూగినియా పర్యటనలో ఉన్న ఆయన ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ మూడవ సదస్సులో మాట్లాడుతూ ఈ విధంగా స్పందించారు.

గ్లోబల్ సౌత్‌పై కొవిడ్ ప్రభావం తీవ్రంగా పడింది. వాతావరణ మార్పులు, ఆకలి, పేదరికం, వైద్యపరమైన సమస్యలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఇంధనం, ఆహారం, ఎరువులు, ఔషధాల సరఫరా వ్యవస్థ దెబ్బతింది. ఆ ప్రభావాన్ని మనమంతా అనుభవి స్తున్నాం. ఇంకా కొత్త సమస్యలు వస్తూనే ఉన్నాయన్నారు.


## లై డిటెక్టర్ టెస్ట్‌కు నేను సిద్ధమే, కానీ వాళ్లిద్దరు కూడా చేయించుకోవాలి
### ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్



**న్యూఢిల్లీ, మే 22:** భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మహిళా రెజ్లర్లపై ఆయన వేధింపులకు పాల్పడ్డారని పలువురు రెజ్లర్లు ఆరోపించారు. ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వారు ధర్నా కూడా చేశారు. ఈ నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని బ్రిజ్ భూషణ్ అన్నారు. నార్కోటెస్ట్ కానీ, పాలీగ్రాఫ్ టెస్ట్‌కానీ, లైడిటెక్టర్ కానీ, ఏ టెస్టుకైనా తాను సిద్ధమేనని చెప్పారు. అయితే తనతో పాటు రెజ్లర్లు వినేశ్ ఫోగట్, భజరంగ్ పునియాలు కూడా టెస్ట్ చేయించుకోవాలని కండిషన్ పెట్టారు. టెస్ట్ చేయించుకోవడానికి వాళ్లిద్దరూ సిద్ధమయితే మీడియా ముఖంగా ఆ విషయాన్ని వెల్లడించాలని అప్పుడు తాను కూడా టెస్ట్ చేయించుకుంటానని చెప్పారు. మరోవైపు రెజ్లర్లకు నానాటికీ మద్దతు పెరుగుతోంది. హర్యానా రైతులు కూడా వీరికి సంఘీభావం ప్రకటించారు. నార్కో పరీక్షల విషయంలో రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లు వెల్లడించారు. తాను నార్కో అనాలిసిస్ పరీక్షలకు సిద్ధమే కానీ సాక్షి మాలిక్, వినేశ్‌ఫొగాట్, బజరంగ్ పునియాలకు సైతం పరీక్షలు చేయాలని బ్రజ్ భూషణ్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆందోళనకు నాయకత్వం వహిస్తోన్న వినేశ్ ఫొగట్ స్పందిస్తూ కేవలం తాను మాత్రమే కాకుండా బ్రిజ్ భూషణ్‌పై లైంగిక్ వేధింపుల ఫిర్యాదు చేసిన మహిళా రెజ్లర్లందరూ నార్కో పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అంతేకాదు, పరీక్షలను ప్రత్యక్ష ప్రసారం చేస్తే అతడి దుర్మార్గాలు దేశం మొత్తం తెలుస్తాయని అన్నారు. వినేష్ మాత్రమే కాదు, ఫిర్యాదు చేసిన అమ్మాయిలందరూ నార్కో పరీక్ష చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అది లైవ్‌లో జరగాలని బ్రిజ్‌భూషణ్‌కు చెప్పాలనుకుంటున్నాను, దీనిని ప్రత్యక్ష ప్రసారం జరగాలి. తద్వారా ఆడపిల్లలపై అతని క్రూరత్వం గురించి దేశం మొత్తం చూస్తుంది అని వినేష్ పేర్కొన్నారు. అతడు కేవలం ఇద్దరు ముగ్గురినే నార్కో పరీక్షలు చేయించుకోమని అడుగుతున్నాడు. ఫిర్యాదు చేసిన ఏడుగురూ పరీక్షలు చేయించుకుంటారు. మేము సిద్ధమే అని వినేష్ సవాల్ విసిరారు. వినేశ్ ఫొగట్, సాక్షిమాలిక్‌లతో పాటు మరికొంతమంది మహిళా రెజ్లర్లు డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసూనత ఢిల్లీలోని జంగర్‌మంతర్‌వద్ద గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. వారికి మద్దతుగా బజరంగ్ పునియా వంటి పురుష రెజ్లర్లు ఆందోళనలో పాల్గొంటున్నారు. ఇదే సమయంలో రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం సంయుక్త కిసాన్ మోర్చా మద్దతు తెలిపింది. మరోవైపు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహిళా రెజ్లర్ల ఫిర్యాదుతో బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అటు, మహిళా రెజ్లర్ల ఆరోపణలను బ్రిజ్ భూషణ్ ఖండించారు. ఉద్దేశపూర్వకంగానే తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఎదురుదాడి చేస్తున్నారు.

# భారీ వర్షానికి బెంగళూరులో మరో ఇద్దరు మృతి

**బెంగళూరు, మే 22:** చిన్న వానకు చివురుటాకులా వణికిపోయే బెంగళూరులో కుండపోత వర్షం భీభత్సం సృష్టించింది. అండర్‌పాస్‌లు, నాలాలు, మాన్‌హోల్స్ ఇవే కాకుండా మనుషులను మింగేస్తోంది ఈ భారీ వర్షం. సోమవారం మరో ఇద్దరు మృతి చెందడం కలకలం రేపుతోంది. ఇదే వర్షాలకు ఆదివారం తెలుగు అమ్మాయి మృతి చెందగా, సోమవారం మరో యువకుడు అదే వర్షానికి బలి అయ్యాడు. భారీ వర్షంతో వరద నీటికి కొట్టుకుపోయాడు. ఆదివారం కొట్టుకుపోయిన యువకుడు సోమవారం శవమై తేలాడు. ఇక బెంగళూరు మహానగరంలో కురిసిన కుండపోత వర్షం ఓ తెలుగు కుటుంబాన్ని అంతులేని విషాదంలోకి నెట్టింది. ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తోన్న భాను రేఖ అనే తెలుగు యువతి నీటమునిగిన కారులో చిక్కుకుపోయి చనిపోయింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5లక్షల నష్టపరిహారం ప్రకటించారు. బాధితులు కృష్ణా జిల్లాకు చెందిన తేలప్రోలు వాసులు. ఓ వారం రోజులు వేసవి సెలవులకు బెంగళూరుకి వచ్చిన ఈ కుటుంబం క్యాబ్ బుక్ చేసుకొంది. అదే ఆ కుటుంబానికి మృత్యుశకటంగా మారింది.



# బిబిసికి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ
## భారత్‌ను కించపరిచిన డాక్యుమెంటరీ వ్యవహారం

**న్యూఢిల్లీ, మే 22:** బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి)కి ఢిల్లీ హైకోర్టు సోమవారం సమన్లు జారీ చేసింది. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీలో భారతదేశం, దేశంలోని న్యాయవ్యవస్థ, ప్రధానమంత్రి మోడీ విరుచుక పడ్డారని, అలాగే దేశ పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్లిందంటూ దాఖలైన పరువునష్టం దావా మేరకు బిబిసికి ఢిల్లీ హైకోర్టు సమన్లు పంపింది. గుజరాత్‌కు చెందిన ఎన్‌జిఒ దాఖలు చేసిన పిటిషన్ మేరకు బ్రిటన్‌లోని బిబిసి కేంద్ర కార్యాలయంతోపాటు భారత్‌లోని దాని ఆ సంస్థ విభాగానికి కూడా స్పందన కోరుతూ జస్టిస్ సచిన్‌దత్తా నోటీసులు జారీ చేసింది. కాగా, 'ఇండియా: ది మోడీ క్వశ్చన్' పేరుతో రెండు భాగాల డాక్యుమెంటరీని బ్రిటన్‌లో ఉన్న బిబిసి కేంద్ర కార్యాలయం విడుదల చేసిందని దేశంలోని బిబిసి స్థానిక కార్యాలయం విజ్ఞప్తి చేసింది. పరువునష్టం దావా దాఖలు చేసిన గుజరాత్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ తరఫున సీనియర్ అడ్వొకేట్ హరీశ్‌సాల్వే కోర్టులో తన వాదనలు వినిపిస్తూ.. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ యావత్తూ భారత్‌తోపాటు దేశంలో న్యాయవ్యవస్థతో మొత్తం వ్యవస్థనే కించపరిచేలా, పరువు తీసేలా ఉందని అన్నారు. అంతేకాకుండా ఈ డాక్యుమెంటరీలో ప్రధానికి వ్యతిరేకంగా ప్రేరేపన తెచ్చేలా ఉందని హరీశ్‌సాల్వే వాదనలు వినిపించారు. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీలో దేశం పరువు ప్రతిష్టలపై దుమ్మెత్తి పోశారని ఆయన వాదించారు. ఈ కేసులో ప్రతివాదులందరినీ ప్రతిస్పందన కోరుతూ సమన్లు జారీ చేసినట్లు ఢిల్లీ హైకోర్టు పేర్కొన్నది. తదుపరి విచారణను సెప్టెంబరు 15కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు బిబిసికి, వికీమీడియా ఫౌండేషన్, బ్రిటన్‌కు చెందిన డిజిటల్ లైబ్రరీకి హైకోర్టు సమన్లు జారీ చేసింది. 'ఇండియా - ది మోడీ క్వశ్చన్' బిబిసి ఎపిసోడ్ ప్రసారాన్ని ఆయా సంస్థలు శాశ్వతంగా నిలిపివేయాలని కోరుతూ బిజెపి నాయకుడు బినయ్‌కుమార్‌సింగ్ పిటిషన్ వేశారు. జార్ఖండ్‌లోని బిజెపి కార్యవర్గ కమిటీ సభ్యుడు కుమార్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు.. బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ సిరీస్ ద్వారా ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బిజెపిలను లక్ష్యంగా చేసుకుని వాటి పరువు తీసింది. బిబిసి, వికీపీడియా తరఫున కోర్టుకు హాజరైన న్యాయవాది కోర్టు అదనపు జిల్లా జడి రుచికా సింగ్లాకు తన వాదనలు వినిపిస్తూ ఎటువంటి దావా కాపీలు అందలేదన్నారు



# 2000 నోట్ల మార్పిడి విధానంపై ఢిల్లీ హైకోర్టులో పిల్!'

**న్యూఢిల్లీ, మే 22:** రెండువేల రూపాయల కరెన్సీ నోట్ల మార్పిడిపై ఢిల్లీ హైకోర్టులో సోమవారం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. బ్యాంకుల్లో ఎలాంటి రిక్విజిషన్ స్లిప్పులు భర్తీచేయకుండా, గుర్తింపు కార్డులు లేకుండా బ్యాంకునోట్లను అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. న్యాయవాది అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ ఆర్‌బిఐ, ఎస్‌బిఐలు తీసుకున్న నిర్ణయాలు ఏకపక్షంగాను, సహేతుకంగా లేవని, రాజ్యాంగంలోని 14వ అధికరణాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. రెండువేల కరెన్సీనోట్ల రూపంలో భారీ మొత్తాలు వేర్పాడువాదులు, ఉగ్రవాదులు, మావోయిస్టులు, డ్రగ్ స్మగ్లర్లు, మైనింగ్ మాఫియా, అవినీతి ప్రముఖులవద్ద పోగయి ఉన్నాయని ఈకరెన్సీని ముందు లాకర్లలో భద్రపరుచుకున్నారని తెలిపారు. ఎక్కువ విలువలున్న కరెన్సీ రూపంలోనే అవినీతికి ఎక్కువ ఆస్కారం ఉందని, ఉగ్రవాదం, నక్సలిజం, వేర్పాటువాదం, విప్లవ వాదం, జూదం, స్మగ్లింగ్, మనీలాండరింగ్; కిడ్నాపింగ్, సొమ్ములు డిమాండ్‌చేయడం, లంచాలు, వరకట్నం వంటి వాటికి ఇవే వేదికలు అవుతాయని ఆర్‌బిఐ, ఎస్‌బిఐ రెండె ఊడా ఈ బ్యాంకు నోట్లను కేవలం వారి బ్యాంకుఖాతాల్లో జమ అయ్యేటట్లు చూడాలని అన్నారు.

# కిలో మీటర్ వెనక్కి నడిచిన రైలు



**తిరువనంతపురం, మే 22:** కేరళలో విచిత్ర ఘటన చోటు చేసుకుంది. స్టేషన్‌లో ఆగాల్సిన రైలు ఆగకుండా ముందుకెళ్లింది. కొంత దూరం వెళ్లిన తర్వాత విషయం తెలుసుకున్న లోకోపైలట్ దాదాపు కిలోమీటర్ వరకు రైలును వెనక్కి నడిపి ప్రయాణికులకు దింపాడు. ఈ వింత సంఘటన అలప్పుజ జిల్లాలో సోమవారం ఉదయం 7.45 గంటలకు చోటు చేసుకుంది. షోరనూర్ నుంచి వేనాడ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు మావెలిక్కర, చెంగన్నూర్ మధ్యనున్న చెరియానాడ్ రైల్వే స్టేషన్‌లో ఆగాల్సి ఉంది. కానీ రైలు ఆపకుండా ముందుకు వెళ్లిపోయింది. వెంటనే అటు స్టేషన్‌లో రైలు ఎక్కాల్సినవాళ్లు, ఇటు రైలు నుంచి దిగాల్సిన ప్రయాణికులు ఆందోళన చెందారు. కాసేపటికి లోకో పైలట్‌కు వెనక స్టేషన్‌లో ప్రయాణికులు ఉన్న విషయం గుర్తొచ్చింది. దీంతో రైలును వెనక్కి నడిపాడు. 700 మీటర్లు రైలును వెనక్కిపోనిచ్చి స్టేషన్‌లో ప్రయాణికులను ఎక్కించుకున్నాడు. కాగా ప్రయాణికులు ఇబ్బందిపడినట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రైల్వే అధికారులు తెలిపారు. అయినా రైలు సరైన సమయంలో గమ్యస్థానానికి చేరుకుందని వెల్లడించారు. అయితే చేర్యానాడ్ స్టేషన్‌లో సిగ్నల్ లేదా స్టేషన్ మాస్టర్ లేకపోవడంతో రైలు ఆగకుండా వెళ్లిపోయి ఉందని, ఇది లోకో పైలట్‌ని తప్పిదంగా అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అతని నుంచి వివరణ కోరనున్నాట్లు పేర్కొన్నారు. స్టేషన్‌లో ట్రైన్ ఆపకపోవడానికి కారణం ఏంటనే విషయంపై విచారిస్తామని చెప్పారు.

# ధారావి స్లమ్ నుంచి బ్రాండ్ అంబాసిడర్‌గా మలీషా



**ముంబయి:** ఆసియాలోనే అతిపెద్ద నోటిఫైడ్ మురికివాడగా పేర్కొంటున్న ధారావి స్లమ్‌నుంచి 14 ఏళ్ల బాలిక ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లగ్జరీ బ్యూటీ బ్రాండ్ ఫారెస్ట్ ఎస్సెన్షియల్స్ సంస్థ కొత్తగా ప్రారంబించిన ది యువతి కలెక్షన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైంది. స్లమ్‌ఏరియాలో ఉండే మలీషా యుపుడు యువతి కలెక్షన్‌ను ముందుండి నడిపించనున్నది. ఇది యువశక్తిని పెంపొందించే లక్ష్యంతోమొదలుపెడుతున్న ఒక సామాజిక కార్యక్రమంగా కంపెనీ ప్రకటించింది. ప్రతిభ ఉంటే చాలు అవకాశాలు వెదుక్కొంటూ వస్తాయనడానికి మలీషా ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. గత ఏప్రిల్‌లోనే మలీషాను తమ సంస్థలోకి స్వాగతం పలుకుతూ ఓ అందమైన విడియోను కంపెనీ షేర్‌చేసింది. బికాజ్ యువర్ డ్రీమ్స్ మ్యాటర్ అనే హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్‌మీడియాలో వైరల్ అయింది బ్రాండ్‌స్టోర్‌లోకి వెళ్లి అక్కడ ప్రదర్శనకు ఉంచిన తన ఫోటోలను చూస్తూ ఆనందంతో మురిసిపోతుంది.

ఈ విడియోకు ఐదు మిలియన్ల వ్యూస్, నాలుగు లక్షలకుపైగా కామెంట్లు వచ్చాయి. ఈ అంబాసిడర్‌పదవి తనలాంటి వారికి దక్కిన అరుదైన గౌరవంగా మలీషా వెల్లడించింది. భవిష్యత్తులో మోడల్‌గా రాణిస్తానని, చదువును ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయనంటూ చెప్పింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 472, మృతులు ఆరుగురు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,86,934

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 472 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,86,934కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,47,472మంది కోలుకోగా 7623మంది దేశం లోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కార ణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,839 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,889కి చేరగా,80,19,855 మంది వరకు కోలుకున్నారు. 1,48,549 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,053కి చేరింది. అందులో 68,30,388మంది కోలుకున్నారు. 71,916మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,109కి చేరింది. అందులో 40,47,490మంది కోలుకున్నారు. 40,355మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,404కి చేరింది.అందులో 35,72,225మంది కోలు కున్నారు. 38,079మంది మరణించారు.

# శ్రీనగర్‌లో జి-20 సన్నాహక సదస్సు



శ్రీనగర్, మే 22: ప్రతిష్టాత్మక సన్నాహక సదస్సుకు జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్ వేదిక కానుంది. జి-20 దేశాలకు సంబంధించి టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశంకు శ్రీనగర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇందుకోసం భారీగా భద్రతా ఏర్పాట్లు జరిగాయి. 2019 ఆగస్టులో కేంద్రం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసిన తర్వాత జరుగుతున్న తొలి అంతర్జాతీయ సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అంతర్జాతీయ సదస్సు సన్నాహక సమావేశం జరుగుతున్నందున శ్రీనగర్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఎటు చూసినా మిరిమిట్లు గొలిపే కలర్‌ఫుల్ లైట్స్‌తో శ్రీనగర్ చాలా అందంగా కనిపిస్తోంది. అంతేకాకుండా నగరాన్ని మొత్తం చక్కగా అలంకరించారు. షేర్-ఈ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ జీ-20 సన్నాహక సదస్సు జరుగుతుండడంతో అక్కడికి చేరుకునే మార్గమంతా చాలా అందంగా తీర్చిదిద్దారు. దేశవ్యాప్తంగా 118 నగరాల్లో జీ-20 సన్నాహక సదస్సులు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు చీఫ్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ షింగా. టూరిజంపై జరిగిన సమావేశాల్లో మిగతా రెండు సమావేశాలతో పోలిస్తే శ్రీగనర్ సమావేశంలో పాల్గొనేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపినట్లు హర్షవర్ధన్ చెప్పారు. జీ-20 సన్నాహక సదస్సుకు సభ్య దేశాల నుంచి 60 మంది అతిథులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు సింగపూర్ నుంచి వస్తున్నారు. అంతేకాకుండా శ్రీనగర్ సమావేశంలో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితులు కూడా వస్తున్నారు. జీ-20 సన్నాహక సదస్సును శ్రీనగర్‌లో నిర్వహిచండాన్ని చైనా వ్యతిరేకించగా, సౌదీ అరేబియా ఈ కార్యక్రమానికి రిజిస్టర్ చేసుకోలేదు. టర్కీ శ్రీనగర్ సమావేశానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. వివాదాస్పద ప్రాంతాల్లో ఎక్కడ నిర్వహించినా అక్కడ చైనా పాల్గొనకూడదని నిర్ణయించుకున్నట్లు ఆ దేశ విదేశాంగ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ చెప్పారు. ఇందుకు భారత్ కౌంటరిస్తూ తమ భూభాగంలో ఎక్కడైనా సమావేశాలు నిర్వహించుకునే హక్కు స్వేచ్ఛ తమకున్నాయని పేర్కొంది. ఇక భద్రతాపరంగా శ్రీనగర్‌లో గట్టి ఏర్పాట్లు చేశారు. మెరైన్ కమాండోలు, ఎన్ఎస్‌జి కమాండోలను భద్రత కోసం కేంద్రం ఏర్పాటు చేసింది. యాంటీ డ్రోన్ యూనిట్లు నిత్యం నిఘా పెడుతున్నాయి. ఆర్మీ నుంచి వేలాదిగా ట్రూప్స్‌ను దించాయి. సిఆర్‌పిఎఫ్, సహస్ర్త సీమా బల్, జమ్మూకశ్మీర్ పోలీసులు కూడా గస్తీలో ఉన్నారు.

# నోట్ల మార్పిడి నల్లధనం దాచుకున్నవారికి రెడ్‌కార్పెట్: పి.చిదంబరం



**న్యూఢిల్లీ, మే 22:** ఆర్థిక వ్యవస్థ నుంచి రూ.2వేల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేసిన ఆకస్మిక ప్రకటనపై విపక్షాలు భగ్గు మంటున్నాయి. ఈ చర్యను మరో డీమానిటైజేషన్‌గా అభివర్ణిస్తూ కేంద్రం పై విమర్శలు గుప్పించాయి. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం స్పందిస్తూ, ఈ నోట్ల మార్పిడితో నల్లధనం దాచుకున్నవారికి రెడ్‌కార్పెట్ వేసినట్లే అని మండిపడ్డారు. అసలు రూ.2వేల నోటును తీసుకురావడమే ఓ తెలివితక్కువ చర్య అని అన్నారు. ఎలాంటి పత్రాలు నింపకుండా, ఎలాంటి గుర్తింపుకార్డులు చూపకుండా నేరుగా తమ శాఖల్లోకి వెళ్లి రూ.2వేల నోట్లను మార్చుకోవచ్చని బ్యాంకులు స్పష్టంగా చెబుతున్నాయి. అంటే నల్లధనాన్ని వెలికితీసేందుకే ఈ నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు బిజెపి చేస్తున్న వాదన తప్పనే కదా! సామాన్య ప్రజల వద్ద రూ.2 వేల నోట్లు లేవు. 2016లో ఈ నోట్లను ప్రవేశపెట్టిన కొద్దికాలంలోనే ప్రజలు వాటిని ఉపయోగించడం మానేశారు. రోజువారీ అవసరాలకు వారికి ఈ నోట్లు పనికిరావు. అప్పుడు వీటిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎవరు దాచిపెట్టుకున్నారు? సమాధానం మీకు తెలుసు. కేవలం నల్లధనాన్ని దాచుకునే వారి సౌలభ్యం కోసం మాత్రమే ఈ రూ.2వేల నోటు ఉపయోగపడింది. ఇప్పుడు బ్యాంకుల నిర్ణయంతో నల్లధనం కలిగిన వారు తమ నోట్లను మార్చుకునేందుకు రెడ్‌కార్పొట్ వేసి ఆహ్వానం పలుకుతున్నారు. నల్లధనాన్ని సమూలంగా వెలికితీస్తామన్న కేంద్రం లక్ష్యం వెనుక ఇంకేదో ఉంది. రూ.2వేల నోటును తీసుకొస్తూ 2016లో తీసుకున్న నిర్ణయమే తెలివితక్కువ చర్య. కనీసం ఏడేళ్ల తర్వాతనైనా ఆ మూర్ఖపు చర్యను వెనక్కి తీసుకున్నందుకు సంతోషం అంటూ కేంద్ర ప్రభుత్వంపై చిదంబరం విమర్శలు గుప్పించారు.

# తన చిన్ననాటి గురువు ఆశీస్సులు పొందిన ఉపరాష్ట్రపతి
## కేరళకు వెళ్లి ప్రత్యేకంగా కలిసిన ధన్‌ఖడ్ కుటుంబం



**తిరువనంతపురం, మే 22:** తనకు చదువుచెప్పిన చిన్ననాటిటీచర్‌ను కలుస ుకుంటానని చేసిన వాగ్దానాన్ని ఉప రాష్ట్రపతి జగదీప్‌ధంకడ్ నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం కేరళలో నివసిస్తున్న ఆమెను కలిసి ఆమె ఆశీస్సులు పొందారు. రాజస్థాన్‌లోని చితోర్‌ఘర్ సైనిక్‌స్కూలులో చదివిన ధంకడ్‌కు రత్నానాయర్ టీచర్‌గా పనిచేసారు. తొమ్మిదినెలలపాటు టీచర్లు, స్టూడెంట్లు కలిసి మెలిసి ఉండేవారని, వారిమధ్య గురుశిష్యులబంధం మరింతగా ఉండేదని నాయర్ ఆనాటి అనుభవాలు నెమరువేసుకున్నారు. ధంకడ్ స్కూలులో ఫస్ట్‌బెంచ్‌లోనే కూర్చుని మొత్తం చదువుపైనే దృష్టిపెట్టేవాడని, మంచి క్రీడాకారుడు కూడా అని చదువుతోపాటే క్రీడల్లోకూడా రాణించాడని రత్నానాయర్ అభినందించారు. జగదీప్ తండ్రి కూడా తల్లితండ్రులతో నిర్వహించే సమావేశాలకు తప్పకుండా హాజరయ్యేవాడని, తన ఇద్దరుకుమారుల చదువుపై ఆరాతీసేవారన్నారు. ఇపుడు జగదీప్‌తోపాటు ఆయన సోదరుడు సురేష్‌ధంకడ్‌కూడా రత్నానాయర్‌ణు కలిసి ఆశీస్సులుపొందారు. కొబ్బరి నీటిని ముందుగా ఇచ్చి అనంతరం ఇంట్లోచేసిన ఇడ్లీ, అరటిచిప్స్‌తో ధన్‌కడ్ కుటుంబ సభ్యులకు ఉపాహారం అందించారు. తానుబోధించిన విద్యార్థి ఇపుడు దేశంలోనే అత్యున్నతస్థాయి రెండవ రాజ్యాంగపదవిలో ఉండటం గర్వకారణమని, ఇంతకంటే గురుదక్షిణ ఏముంటుందని రత్నానాయర్ సంతోషించారు. ఈకార్యక్రమంలో కేరళ అసెంబ్లీ స్పీకర్ ఎఎన్‌షమ్‌సీర్‌కూడా ఉన్నారు. 1951 మే 18వ తేదీన వ్యవసాయకుటుంబంలో జన్మించిన ధన్‌కడ్ రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాకు చెందినవారు. సైనిక్‌స్కూలు విద్యాభ్యాసం తర్వాత ఫిజిక్స్‌లో డిగ్రీచేసి రాజస్థాన్ వర్సిటీనుంచి ఎల్ఎల్‌బి పట్టాతీసుకున్నారు. రాష్ట్రంలో అగ్రశ్రేణి న్యాయవాదుల్లో ఒకరుగా నిలిచారు. 2019లో పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమితులయిన ధన్‌కడ్ తర్వాత జులై 17వ తేదీ రాజీనామాచేసారు. ఎన్‌డిఎ అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ వేసి ఎన్నికయ్యారు.

# ప్రపంచదేశాల్లో 68.90 కోట్లకుచేరిన వైరస్ బాధితులు
## 68.80 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 22:** ప్రపంచదేశాల్లో కరోనా మహమ్మారి వైరస్ మళ్లీ కనిపిస్తోంది. చిన్నచిన్నదేశాల్లో అయితే మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 68.90 కోట్లమందికి కరోనాసోకి 68.80 లక్షలమందిచనిపోయారు. మరో 38,293 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.59 లక్షలమందిచనిపోయారు. మరో 5863 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా ఉంటే మరో 19.91 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.32 లక్షలమంది చనిపోయారు. మరో 6255 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,418 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా ఉంటే మరో 1.47 కోట్లమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మణిపూర్‌లో మరోసారి టెన్షన్ - రంగంలోకి దిగిన ఆర్మీ, మళ్లీ కర్ఫ్యూ



**ఇంఫాల్, మే 22:** ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. ఇప్పుడిప్పుడే ప్రశాంతంగా మారుతున్న వేళ మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం తీనరవ ఆందోళన కలిగిస్తోంది. మెయితీ, కుకీ వర్గాల మధ్య జరుగుతున్న ఈ ఘర్షణలను అదుపు చేసేందుకు మరోసారి ఆర్మీ, పారామిలిటరీ బలగాలు రంగంలోకి దిగాయి. రాజధాని ఇంఫాల్‌లోని న్యూచెకాన్ ప్రాంతంలోఉన్న లోకల్ మార్కెట్ స్థలం విషయంలో తాజాగా వివాదం చెలరేగింది. దీంతో ఇరు వర్గాలు మరోసారి బాహాబాహీకి దిగాయి. ఆందోళనకారులు పలు ఇళ్లకు నిప్పంటించారు. విషయం తెలుసుకున్న అధికారులు భద్రతా బలగాలను భారీగా మోహరించాయి. పరిస్థితి తీవ్రతరం కాకుండా కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూను సడలించగా దాన్ని రద్దు చేశారు. మణిపూర్‌లోని ఇంఫాల్ లోయ ప్రాంతంలో రాష్ట్రంలో 10 శాతం భూభాగంలో 90 శాతం మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇక్కడ మెయితీ వర్గం వారు అత్యధికంగా నివసిస్తారు. రాష్ట్రంలోని 60 మంది ఎమ్మెల్యేల్లో 40 సీట్లు అక్కడి నుంచే ఉండటంతో రాజకీయంగానూ వారికి బలమైన పట్టు ఉంటుంది. ఇక మిగిలిన కొండ ప్రాంతాల్లో కుకీ, నాగాతో పాటు 30 రకాల ఆదివాసి తెగలున్నాయి. మెయితీలకు కొండ ప్రాంతాల్లో భూములు కొనేందుకు అనుమతి లేదు, కాని కొండ ప్రాంతాల్లో ఉన్నవారు లోయలో భూములు కొనడానికి అనుమతి ఇచ్చారు. మెయితీలు రిజర్వేషన్లకోసం పోరాడుతుండగా వారికి ఇవ్వవద్దని గిరిజన తెగలైన నాగా, కుకీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మెయితీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించేందుకు కేంద్రానికి లేఖ రాయాలని మణిపూర్ హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఘర్షణలు మొదలయ్యాయి.

# రాధా హత్య కేసులో భర్తే నిందితుడు

ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ వెల్లడి - భార్యను హత్య చేసి వేరే వారు చేసినట్లుగా చిత్రీకరించిన కేసును ఛేదించిన పోలీసులు
- హత్య కేసులో నిందితుడిని పట్టించిన గూగుల్ టేక్ అవుట్
- కేసును ఛేదించిన పోలీసులకు డీఐజీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఎస్పీ మలికాగర్గ్ అభినందనలు




**ఒంగోలు క్రైమ్, మే 22, ప్రభాతవార్త:** భార్యను భర్తే హత్య చేసి వేరే వారు చేసినట్లుగా చిత్రీకరించిన కేసును స్వల్ప వ్యవధిలో ఛేదించారు. ప్రకాశం జిల్లా పోలీసులు ఛాలెంజింగ్ కేసును త్వరితగతిన ఛేదించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్‌ను, పోలీసు అధికారులను ప్రత్యేకంగా రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మిస్టరీ మర్డర్ కేసును ఛేదించటంలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు. వెలిగండ్ల పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సంచలన సృష్టించిన హత్య కేసు పై జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించి వివరాలను తెలియజేశారు. ఈ ప్రెస్ మీటిలో నిర్వహించిన వివరాలను తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్‌లో అడిషనల్ ఎస్పీ ఎస్వి శ్రీధర్‌రావు, కనిగిరి డీఎస్పీ రామరాజు, సీఐ పామూరు సీఐ, సిబ్బంది పాల్గొన్నారు. మృతురాలు మేడం కోట రాధ భర్త కోటా మోహన్‌రెడ్డి అను ఆమెకు 2013 వ సంవత్సరంలో కోట మోహన్‌రెడ్డి కోదాడ గ్రామం, మండలం సూర్యపేట జిల్లా అను అతనితో వివాహం అయింది. కోట మోహన్‌రెడ్డి రాద అనువారు ప్రస్తుతం హైదరాబాద్ ఉంటూ మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లోని థర్మోఫిషర్ సైటఫిక్ కంపెనీలో సాఫ్టేవేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నట్లు వెలిగండ్ల మండలం, గండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డి, బాలకాశయ్య, అను వ్యక్తి రాధాకు క్లాస్‌మేట్, తన భార్య రాధ ద్వారా ముద్దాయి మోహన్‌రెడ్డికి పరిచయం అయింది. సదరు కాశిరెడ్డి నెలకి రూ.100రూపాయలకి రూ.2రూపాయలు వడ్డీ ఇస్తానని చెప్పి భార్య భర్త లమధ్య దగ్గర సుమారు రూ.50లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొద్దిరోజులు తరువాత రాధ ఎప్పుడు డబ్బులు గురించి కాశిరెడ్డిని అడిగినా తర్వాత ఇస్తాను అంటూ కాలయాపన చేస్తున్నట్లు, 2022 సంవత్సరం ఆగష్టు నెలలో కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, రాధాలకి ఐటీ నోటీసులు పంపించినాడు. ఇవే కాక భార్య భర్త ఇరువురికి 77 లక్షలు అప్పులు ఉన్నవి. అప్పటి నుంచి రాధకు, మోహన్‌రెడ్డికి మధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. అప్పుడప్పుడు గొడవలు జరుగుతూ ఉండేవి, మోహన్‌రెడ్డి రాధతో దీనికంతటికి నీవే కారణమని అప్పుడప్పుడు తిడుతూ కొడుతూ ఉండటంతో అప్పటి నుంచి వారి మధ్య దూరం ఏర్పడి విభేధాలు ఏర్పడ్డాయి. తరువాత రాధకి, ఆమె స్నేహితులతో సన్నిహితంగా ఉండటం గమనించిన మోహన్‌రెడ్డి రాధ మీద కోపం పెంచుకుని, మోహన్‌రెడ్డి రాధను చంపుటకు నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురు చూశాడు. ఈనెల అనగా 2023వ సంవత్సరం మే 11వ తేదీన అతని భార్య రాధా వాళ్ళ అమ్మగారి ఊరైన వెలిగండ్ల మండలంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కొలుపులు నిమిత్తం వెలిగండ్ల మండలంలోని జిల్లెళ్లపాడు గ్రామం వచ్చింది. ఇదే అదునుగా భావించి ఒక పథకం ప్రకారం ఈనెల 15వ తేదీన సంగారెడ్డినుంచి పటాన్ చెరువు వెళ్ళు రోడ్డు పక్కన చెరువు రసం బండి దగ్గర వెళ్ళి చెరుకు రసం తాగుతూ సదరు చెరుకు రసం అమ్మే వద్ద తన యొక్క సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, అతని అవసరం నిమిత్తం తన సెల్ ఫోన్ ఇవ్వమని అడిగి తీసుకొని ఆమెకు తెలియకుండా సెల్ ఫోన్‌లోని సిమ్ కార్డును ఆమెకు తెలియకుండా తీసుకుని సెల్ ఫోన్‌ను తిరిగి ఆమెకు ఇచ్చివేశాడు. అక్కడి నుంచి మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లో తన ఇంటికి వెళ్ళి తన భార్య రాధకు, కాశిరెడ్డి మెసేజ్ పెట్టినట్లు నమ్మించి ఆమెకు మెసేజ్‌లు చేస్తూ ఉన్నాడు. తదుపరి ఈనెల 16వ తేదీన ముద్దాయి హైదరాబాద్ మాదాపూర్‌లోని లాంగ్ డ్రైవ్ రెంటెడ్ కార్స్ లో యూప్‌లో కేఎఏ కంపెనీ కి చెందిన సెల్టోస్ మోడల్ కారు బుక్ చేసుకొని రాధాకు ఎస్ఎంఎస్ మెసేజ్‌లు కాశిరెడ్డి చేసినట్లుగా పెట్టి కనిగిరిలో కలుద్దాం కనిగిరికి రమ్మని చెప్పాడు. అంతట అతను హైదరాబాద్ నుంచి బయలుదేరి వినుకొండకి వచ్చి అక్కడ ఒక కొత్త జియో సిమ్‌ని కొనుగోలు చేసి ఈ సిమ్ ద్వారా మరికొన్ని మెసేజ్‌లు చేశాడు. అక్కడ నుంచి ఒంగోలుకి చేకి ఒంగోలు నందు మౌర్య ఇన్ లాడ్జి నందు బస చేశాడు. ఈనెల 17న విజయవాడ ముద్దాయి ఒంగోలు నుంచి సాయంత్రం సుమారు 4గంటలకు కనిగిరికి చేరుకున్నాడు. అక్కడ నుంచి పామూరు బస్టాండ్ సెంటర్ వచ్చి రాధ పామూరు బస్టాండ్ వద్ద ఉండగా ఆమెను తన కారులో ఎక్కించుకొని కనిగిరి నుంచి పామూరుకు పోవు ఎస్‌హెచ్ 565 గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వద్ద రోడ్డు మార్జిన్లో తన కారుని ఆపి తన భార్యతో కాసేపు మాట్లాడినాడు. అక్కడ మరలా తన భార్యతో వాగ్వాదం జరిగింది. తరువాత ఆమె మెడలో ఉన్న చున్నీతో మెడను గట్టిగా బిగించగా ఆమె కారులోనే చనిపోయింది. తరువాత రాత్రి 11గంటల సమయంలో ఆమెను అదే కారులో కనిగిరి వెలిగండ్ల రోడ్డులో జిల్లెళ్లపాడు అడ్డరోడ్డు వద్ద రోడ్డుపైన పడుకోబెట్టి ఆమె పైన నుంచి తన కారుని ఎక్కించి ప్రమాదంగా చిత్రించే ప్రయత్నం చేశాడు. తరువాత తన కారులోనే నేరస్తలం నుంచి మిర్యాలగూడా వెళ్ళాడు. తరువాత తన భార్య చనిపోయిన విషయం తెలుపగా వచ్చి ఏమి తెలియనట్లు నటించి ఆమె శవాని తీసుకొని వెళ్ళి దహన సంస్కారాలు చేశారు. ఈ మిస్టరీ మర్డర్ కేసుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ ఈ ఛాలెంజింగ్ కేసును ఛేధించేందుకు అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్, కనిగిరి ఎస్‌డీపీఓ, పామూరు సీఐ, ఎస్సైలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కేసును రాష్ట్ర స్థాయిలో దిశ సెల్ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుండగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అన్ని కోణాల్లో, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి స్వల్ప వ్యవధిలోనే కేసును ఛేధించారు. అనంతరం ఈ కేసులో త్వరితగతిన ఛార్జ్ సీట్ కోర్టులో దాఖలు చేసి ముద్దాయికి శిక్ష పడేవిధంగా చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ అంతు చిక్కని అత్యంత సవాలైన మరియు సంచాలనాత్మక కేసును స్వల్ప వ్యవధిలో ఛేధించడం, నిందితులను గుర్తించడం, అరెస్టు చేయడం, నిందితుల నుంచి ఆస్తి రివకరి చేయడంతో రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడరెడ్ ప్రకాశం జిల్లా ఎస్పీ మలికార్గ్, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్, కనిగిరి ఎస్డఈపీఓ రామరాజు, పామూరు కుమార శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఎస్సై కే.అజయ్ కుమార్, వెలిగండ్ల ఎస్సై మహేష్‌కుమార్, పామూరు ఎస్సై సురేష్, వారికి దర్యాప్తులో సహకరించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించడం జరిగింది.

# అమ్మవారి నివేదనకు వెండిగిన్నెలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గ మల్లేశ్వరుల స్వామివార్ల దేవస్థానమునకు ఎన్‌టీఆర్ జిల్లా గంపలగూడెంకు చెందిన శర్వాణి ఆల్కో బ్రూ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఈ.చంద్రారెడ్డి 2కేజీల 894 గ్రాముల బరువు గల 5 వెండి గిన్నెలు అమ్మవారికి నివేదన నిమిత్తం ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు అమ్మవారి దర్శనానంతరం, వేదపండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. ఈవోతో పాటు ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, వైదిక సిబ్బంది శంకర శాండిల్య, మురళీధర్ శర్మ పాల్గొన్నారు.

**- ప్రకృతి చల్లబడాలని సంకల్పిస్తూ పారాయణలు, జపాలు :** ఎండ తీవ్ర వేడిమి తగ్గి ప్రకృతి చల్లబడాలని సంకల్పిస్తూ దేవస్థానం నందు సోమవారం ఘాట్‌రోడ్డులోని ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ వేద పండితులు, అర్చక స్వాములచే విరాట్‌పర్వము పారాయణ, వరుణ జపాలు, రుద్ర పారాయణలు నిర్వహిస్తున్నారు. సోమవారం కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కమిటీ సభ్యులు కట్టా సత్తయ్య, అనుమోలు ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

**- హుండీ లెక్కింపులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సోమవారం ఆలయ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో నిర్వహించిన హుండీ లెక్కింపుల్లో 18 రోజులకు గాను రూ.3,16,30,662/-లు నగదుగాను, 752 గ్రాములు బంగారు రూపకముగాను, 7 కేజీల 628 గ్రాములు వెండి రూపకముగాను, ఈ హుండీ ద్వారా రూ.20,422/-లు లభించినది. కార్యక్రమ పర్యవేక్షణలో ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబతో పాటు పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, దేవదాయ శాఖ



అధికారులు ఎస్‌వి సుబ్బారావు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు సోమవారం ఏపి రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి కుటుంబ సభ్యులతో రాగా, వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అలాగే హైకోర్టు జస్టిస్ ఎన్.జయసూర్య కుటుంబ సభ్యులతో రాగా, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించగా పంచహారతుల సేవలో పాల్గొన్నారు. వారలకు అమ్మవారి దర్శనానంతరం, వేద పండితులు వేదాశీర్వచనము చేసి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# ఎసిబి ట్రాప్‌లో చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్

## బొగ్గులారీ కేసులో లంచం డిమాండ్ - కానిస్టేబుల్ ద్వారా రూ.1.80 లక్షల నగదు స్వీకరిస్తుండగా పట్టివేత

**జగ్గయ్యపేట, మే 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ దుర్గాప్రసాద్‌పై నిఘావేసి రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. సోమవారం రాత్రి ఈసంఘటన జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం గుంటూరుకు చెందిన ఒక వ్యక్తికి బొగ్గు అక్రమ రవాణా కేసుకు సంబంధించి స్టేషన్ బెయిల్ కోసం ఎస్ఐ దుర్గాప్రసాద్ డబ్బు డిమాండ్‌చేసినట్లు ఏసిబి అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ఇరువురు డిఎస్‌పిలు శరత్‌కుమార్, శ్రీనివాస్, నలుగురు సిఐలు సిబ్బంది ఈదాడుల్లో పాల్గొన్నారు. సునీల్ అనే కానిస్టేబుల్ ద్వారా రూ.1.80 లక్షల నగదు స్వీకరిస్తుండగా అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకుని ఎస్ఐ దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్ళిన అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. భారీ మొత్తంలో నగదు డిమాండ్ చేయటంపై అధికారులు విస్తుబోయినట్లు



తెలిసింది. ఈసంఘటనలో ఇంకా ఎవరి పాత్ర ఉంది అనే అంశంపై ఏసిబి అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి వుంది.

# బందరు ప్రజల చిరకాల కోర్కెను నెరవేర్చిన సిఎం జగన్: మారిటైమ్ బోర్డు చైర్మన్



**అమరావతి, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం పోర్టు నిర్మాణం పనులను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి బందరుప్రజల చిరకాల కోరిక నెరవేర్చారని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాలయ వెంకటరెడ్డి అన్నారు.. సోమవారం బందరు పోర్టుకు విచ్చేసిన సిఎం జగన్‌కు ఆయన బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తోందని అన్నారు..ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.5,156 కోట్ల వ్యయ ంతో ఈ కార్యక్రమాన్ని జగన్‌ప్రభుత్వం ద్విగ్విజయంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతిపెద్ద తీరప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వైకాపా ప్రభుత్వం సుమారు రూ.16 వేలకోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారంచుట్టిందన్నారు.

# చిత్తూరు మీదుగా ధర్మవరం - చెన్నై మధ్య రైలు సర్వీసులను నడపాలి : రైల్వే వినియోగదారుల విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికే తలమానికమైన గుంతకల్లురైల్వే డివిజన్ పరిధిలో ప్రఖ్యాత వాణిజ్య, వాయపార పట్టణాలైన ధర్మవరం, మదనపల్లి, చిత్తూరు పట్టణాలకు చెందిన ప్రజల, వర్తక, వాణిజ్య వ్యాపారస్తుల సౌకర్యార్థం ధర్మవరం-మదనపల్లె-చిత్తూరు మీదుగా చెన్నై మహానగరానికి రైలు సర్వీసులను నడపాలని రైల్వే వినియోగదారులు కోరుతున్నారు. మన ప్రాచీన సాంస్కృతిక, సంపద వారసత్వ నిత్యంజీవించాలంటే చేనేత రంగానికి ప్రోత్సహజంచేందుకు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ధర్మవరం పట్టణం చేనేత పట్టు వస్త్రాలకు ప్రసిద్ధి. అలాగే మదనపల్లె టమోటా మార్కెట్ నుంచి టమోటాను, చిత్తూరు జిల్లా ప్రాంతంలో పండే మామిడి పండ్లకు మంచి డిమాండ్. వీటిని సమీపంలోనిచెన్నై నగర మార్కెట్‌ఖు తరలించేందుకు ఇంత వరకు రైలు రవాణా సదుపాయం లేకపోవం శోచనీయం. ఈ ప్రాంతంలో తమ తమ వాణిజ్య వ్యాపార అవసరాలకు చెన్నై వెళ్లాంటే బెంగుళూరు లేదా తిరుమలకు వెళ్లాల్సిందే. ధర్మవరం పట్టణంలో రైల్వేకు సంబంధించి.. పార్శిల్ సర్వీసు, ప్రయాణికులకు సంబంధించిన రిజర్వేషన్, సాధారణ తరగతి ప్రయాణికుల టికెట్టుల విక్రయ బుకింగ్ కార్యాలయాలు, క్ర్యూ బుకింగ్ నిర్వహణ, బ్రేక్ పవర్ సర్టిఫికెట్ (బిపిసి) జారీ చేసేందుకు సంబంధించిన కోచింగ్ డిపో, ట్రైన్ లైటింగ్ డిపో, మెడికల్, ఆర్‌పిఎఫ్, జీఆర్‌పి, కార్యాలయాలతోపాటు వివిధ విభాగాల నిర్వహణకు సంబంధజంచిన కార్యాలయాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతవాసులైన పీలేరుకు చెందిన డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి, డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు దక్షిణ మధ్య రైల్వే, సదరన్ రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ధర్మవరం- మదనపల్లె-కాపాల-చిత్తూరుల మీదుగా చెన్నై నగరానికి రోజువారి రైలు సర్వీసులను నడిపితే ప్రయాణికుల, పార్శిల్ రెవెన్యూ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.. ఉంటుంది.

# మారుమూల గిరిజన జిల్లాను టాప్‌ర్యాంకుకు చేర్చిన ఐఎఎస్

## ఉమ్మడి ఆంధ్రకు చెందిన విజయభాస్కర్‌రెడ్డి ఇపుడు అసోం హీరో




**గువాహతి, మే 22:** రాష్ట్రంలో ప్రకటించిన పదో తరగతి పరీక్షల్లో ఆక మారుమూల గిరిజన జిల్లాను రాష్ట్రంలోనే టాప్‌స్థాయిలో నిలబెట్టిన ఘనత ఒక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐఎఎస్ దక్కింది. మారుమూల గిరిజన జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణతశాతం సాధించాడు. అస్సాంలో పదోతరగతి పరీక్షలకు 4,22,174 మంది హాజరుకాగా వారిలో 3,06,878 మంది ఉత్తీర్ణులయ్యారు. అసోం సెకండరీ విద్యాశాఖ బోర్డు మొత్తంగా 72.69శాతం ఉత్తీర్ణతశాతం నమోదుచేసింది. పరీక్షల ఫలితాలు వెల్లడించిన తర్వాత అంధ్రకు చెందిన ఒక యువ ఐఎఎస్ అధికారి పివిజయభాస్కర్‌రెడ్డి ఇపుడు అసోంలో హీరో అయ్యాడు. అసోం మేఘాలయ కేడర్‌కు చెందిన విజయ్‌భాస్కర్ అసోంలోని మారుమూల గిరిజన జిల్లాను ఇపుడు అస్సాంలోనే అత్యున్నతస్థాయికి తీసుకెళ్లాడు. పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 88.68శాతం నమోదుచేసాడు. విజయభాస్కరరెడ్డి ఈ గిరిజన జిల్లాలో డిప్యూటి కమిషనర్‌గా చేరాడు. చిరాంగ్ ప్రాంతం అసోం రాజధాని గువాహతికి 200 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కేవలం పదినెలల క్రితమే ఇక్కడ విధుల్లోచేరినప్పటినుంచి ఆయన తనదైన ఫార్ములాను అమలుచేసారు. అంతకుముందు పాఠశాల విద్యాపరంగా చిరాంగ్‌జిల్లా విసిరేసినట్లుగా ఉండేది. అతితక్కువ వ్యవధిలోనే ఈ జిల్లాను ఇపుడు రాష్ట్రంలోనే టాప్ ర్యాంకులో నిలిపాడు.

రాష్ట్రంలో ఉత్తీర్ణత 72.69శాతం ఉంటే చిరాంగ్‌ప్రాంతంలో మాత్రం 88.68శాతం నమోదయింది. అసోంలో ఉన్న 31 జిల్లాల్లో ఇపుడు కొత్తగా ఆవిర్భవించిన చిరాంగ్ గిరిజన జిల్లాను స్వల్ప వ్యవధిలోనే అగ్రస్థానంలో నిలిపాడు. ఈ ఉత్తీర్ణత శాతంతో ఈ యువ ఐఎఎస్ ఇపుడు అసోంలో పరీక్షల హీరో అయిపోయాడు.

# అరటి సాగు రైతులను ఆదుకోవాలి

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో** గాలి, వాన, పిడుగులు దాటికి కనగానపల్లి మండలంలో దెబ్బతిన్న అరటి పంట రైతులను ఆదుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. కనగానపల్లి మండలం బద్దలాపురంగ్రామానికి చెందిన రైతులు చంద్రాయుడు, కృష్ణారెడ్డి, నాగరాజుకు చెందిన అరటి పొలాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. వర్షానికి పంట పూర్తిగా దెబ్బతిందని రైతులు వాపోయారు. అనంతరం సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఎమ్మెల్యే పంట నష్టంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కనగానపల్లి మండలంలో దాదాపు 300 ఎకరాల్లో అరటిపంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడితోపాటు ఇన్సురెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. తలారి ప్రతాప్‌కుమార్‌కు రూ.50వేలు ఆర్థిక సాయం : బద్దలాపురం గ్రామానికి చెందిన తలారి ప్రదీప్‌కుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.

# రోడ్డు ప్రమాదంలో వత్సవాయి కెడిసిసి బ్రాంచి బ్యాంక్ మేనేజర్ రామన్ మృతి

**జగ్గయ్యపేట, మే 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి కెడిసిసి బ్రాంచి బ్యాంక్ మేనేజర్ రామన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. విజయవాడ నుండి వత్సవాయికి సోమవారం కారులో వస్తుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని ఫల్టీలు కొడుతూ డివైడర్ ఆవలివైపు నుండి ఎదురుగా వస్తున్న కారుపై పడటంతో ప్రమాదం జరిగింది. దీంతో రామన్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా విజయవాడ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. రామన్ ప్రయాణిస్తున్న కారులో ప్రమాదం జరిగినప్పుడు రక్షించే బెలూన్స్ లేకపోవటంతో రామన్ తీవ్రగాయాలతో ప్రాణం విడిచారు. ప్రమాదానికి కారణమైన కారులో బెలూన్స్ తెరుచుకోవటంతో అందులో ప్రయాణిస్తున్న వారు ప్రాణాలు దక్కించుకున్నారు. అయితే కాళ్ళు విరిగి తీవ్రంగా గాయపడటంతో వారికి అదనపు చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. కాగా జగ్గయ్యపేట ప్రాంతంలో జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండటం, ప్రజలు ప్రాణాలను కోల్పోతున్న సంఘటనలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక పరిశీలనచేసి రోడ్డుప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈప్రాంతవాసులు కోరుతున్నారు.



**గుండెపోటుతో వాలంటీర్ శ్రీదేవి కన్నుమూత**

జగ్గయ్య పేట పట్టణశివారులోని తొర్రగుంటపాలెం 15వ సచివాలయంలో వాలంటీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ముత్యాల శ్రీదేవి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న వెంటనే వార్డు కౌన్సిలర్, నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాద్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# పిఆర్ డిఇ రవి ఇంటిపై ఎసిబి దాడులు

**చిత్తూరు, మే 22 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ డిఇ రుద్రరాజు రవి ఇంటిపై సోమవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. తిరుపతిలోని డిఇ రుద్రరాజు రవి ఇంటిని ఎసిబి అధికారులు టార్గెట్ చేసుకొని దాడులు నిర్వహించగా డిఇ రవికి సంబంధించి ఇతర ప్రాంతాల్లో వున్న నివాసాలపై సైతం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. చిత్తూరు జైలుఖానా వీధిలో వున్న పంచాయతీరాజ్ డిఇ రవి తల్లి నివాసం వుంటున్నారు. ఈ మేరకు ఈ ఇంటిపై ఎసిబి అధికారులు సోమవారం ముకుమ్మడిగా దాడులు నిర్వహించి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకొన్నట్లు సమాచారం. పంచాయతీరాజ్ డిఇ రవికి సంబంధించి మరో నాలుగు ఇళ్ళపై ఎసిబి అధికారలు సోమవారం ఏకకాలంలో దాడులు నిర్వహించి పలు పత్రాలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొన్నట్లు సమాచారం.

# ఆర్థిక అసమానతల తగ్గింపు కన్నా పేదరిక నిర్మూలనకే ప్రాధాన్యం : ఎంపి విజయసాయిరెడ్డి


**విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త** ప్రపంచంలో ఇంకా సూటిగా చెప్పాలంటే భారతదేశంలో పేదరికం చెప్పుకోదగ్గ సా ్ధయిలో తగ్గుతున్న నేపథ్యంలో అదే సమయంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై ఇప్పుడు చర్చ కేంద్రీకృతమౌతోంది. దేశంలో దారిద్ర్యం మాయమౌతున్న క్రమంలో ప్రజల్లో ఆర్థిక వ్యత్యాసాలు వృద్ధి చెందడం అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తు ందని కొందరు ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. కిందటి దశాబ్దంలో (2011-2011) ఇండియాలో వరుసగా 2014, 2015లో అనావృష్టి పీడించింది. 2020-22 మధ్య కోవిడ్-2019 మహ్మారి దేశాన్ని అతలాకుతలం చేసింది. ఫలితంగా పేదరిక నిర్మూలన లక్ష ్యం అనుకున్నంతగా ముదుకు సాగలేదు అని సదుద్దేశంతో అమలు చేసిన పెద్ద నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను (జీఎస్టీ) దశాబ్ద చివర్లో ఆర్థిక వ్యవస్థను కొంత ఇబ్బంది పెట్టినా తర్వాత ఆర్థికరంగం తిరిగి ప్రగతిపథంలో పయనించింది. ఇప్పుడు పారిశ్రామిక దేశాల్లో మాదిరిగానే ఇండియాలో కూడా ఆర్థిక అసమానతలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయనే మాటలు అక్కడక్కడా వినిపిస్తున్నాయి. గత మూడు దశాబ్దాల్లో అర్థిక ప్రపంచీకరణ వల్ల అత్యధిక దేశాల్లో పేదరికం గణనీయంగా తగ్గింది. పూర్వం వర్ధమాన దేశంగా ముద్రపడిన ఇండియాలో దారిద్ర్యం మున్నెన్నడూ కనీవినీ ఎరగని స్థాయిలో అందరించింది. కాని, కోవిడ్ మహమ్మారి ఫలితంగా ప్రపంచంలో ఆర్థిక అసమానతులు తీవ్రస్థాయిలో చేరుకున్నాయని ప్రపంచ ఆర్థిక అసమానత నివేదిక 2022 మధ్య నుంచి ప్రపంచంలో అత్యంత ధనవంతులైన ఒక శాతం జనాభా ప్రపంచంలో 38 శాతం సంపదను తమ చేతుల్లోకి తెచ్చుకోగలిగారు 2020 తర్వాత ఇదే ధోరణి తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. పేదరిక నిర్మూలనే మొదటి లక్ష ్యం కావాలి అసమానతలు తర్వాత రూపుమాపవచ్చు! ఆర్థిక అసమానతలు రూపుమాపడం కన్నా కన్నా ఇండియాకు పేదరికం నిర్యూలనే ప్రధాన లక్ష్యంగా ఉండాలని నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అరవింద్ పనగఢియా ఇటీవల ఓ ఇంగ్లీషు దినపత్రిక ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అసలు ఆర్థిక అసమానతలు ప్రతి దేశంలో ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికివస్తే నేను ఎక్కువగా పట్టించుకునేది అక్కడ ఇంకా పూర్తిగా తొలగిపోని పేదరికం నాలెక్క ప్రకారం దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు ఆందోళన కలిగించే స్థాయిలో కనబడడం లేదు వాస్తవానికి 2021-22 పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (ఏటా చేసే శ్రామికశక్తులపై అధ్యయనం) చూస్తే భారత్‌లో అసమానతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) నగర ప్రాంతాల్లో కేంద్రీకృతమవ్వడం వల్ల ఆర్థిక సంక్షోభాల బ్రావం ఆకాలంలో రవాణా నిర్మాణ, రంగాలపై పడింది దీంతో ధణికవర్గంపై ప్రతి కూల ప్రభావం చూపింది.

ఆర్థిక వ్యత్యాసాలు దీని వల్ల కొద్దిగా తగ్గాయి అని పనగఢియా ఈ ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు. మొదట దారిద్ర్యం బాగా తగ్గిపోయి పూర్వపు పేదల ఆదాయాలు పెరిగితే ఆర్థిక అసమానతలను తర్వాత రూపుమాపడం కష్టమేమీ కాదనేది అత్యధిక ఆర్థికవేత్తల అభిప్రాయంగా కనిపిస్తోంది అదీగాక ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా ఆసియా ఖండం మారుతున్న నేపథ్యంలో భారతదేశానికి అనేక ఆర్థిక అవకాశాలు చేతికందుతున్నాయి. తయారీ సేవల రంగంలో ఇండియాలో ఉత్పత్తి ఎగుమతులు పెంచడానికి కొత్త పరిస్థితులు దోహదం చేస్తున్నాయి. దేశంలో సంపద సృష్టించే కార్యక్రమాన్ని వేగవంతం చేయడం ద్వారా పేదరికం మరింత తగ్గించడానికి అవకాశాలు కనిపిస్తున్నాయిని అంతర్జాతీయంగా ఆర్థిక నిపుణులు అంచనావేస్తున్నారు. ఈ లెక్కన ప్రభుత్వాలు ఆర్థిక వేత్తలు ఆర్థిక అసమానలతపై కాన్ని దారిద్ర్యం నిర్మూలనపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించడం ద్వారా మన లక్ష్యాన్ని సాధించవచ్చు పేదరికం లేని నవభారతాన్ని నిర్మించవచ్చు.

# నకిలీ విత్తనాల మాఫియాకు బాస్ జగన్

## నంద్యాల జిల్లా నకిలీ విత్తనాలకు అడ్డాగా మారింది - రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడ లేదు: నారా లోకేష్

**నంద్యాల, మే 22, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం నంద్యాల జిల్లాలోని ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో ఘనంగా భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి అధ్యక్షతన ఘన స్వాగతం పలికారు. గజమాలతో సన్మానించారు. ఈసందర్భంగా గ్రామాల వెంట లోకేష్ పాదయాత్ర ప్రశాంతవాతావరణంలో జరిగింది. ప్రతిగ్రామంలో ప్రజలు, మహిళలు నీరాజనాలు పలికారు. చిన్నారులు సైతం పూలవర్షం కురిపించారు.ఆళ్లగడ్డ నియోజకవర ్గంలోని రైతులతో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని నకిలీ పత్తివిత్తనాలు అమ్మకం అధికంగా ఉందని అధిక పెట్టుబడులు పెట్టి సాగుచేసినా పంట దిగుబడి రావడం లేదని అప్పులు తీర్చలేని దుస్థితితో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని రైతులు లోకేష్‌కు విన్నవించారు. వైసీపీ ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టడంతో విఫలమయిందని, ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ కూడ దరలు కూడ అధికంగా పెంచారని పేర్కొన్నారు. టిడిపి పాలనలో డిఎపి ధర రూ.900 ఉంటే నేడు రూ.1400లకు పెరిగిందన్నారు. కేజి పత్తి విత్తనాలు రైతుల నుంచి రూ.450లు కొనుగోలు చేసి తిరిగి రైతులకు రూ.1400లకు అమ్ముతున్నారని ఆరోపించారు. మొక్క జొన్న క్వింటాలుకు రూ.2500 మద్దతు ధర ఇవ్వాలని, విపత్తు సమయంలో పంట నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. ఈసందర ్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ విత్తనాల మాఫీయాకు కొమ్ముకాస్తున్నారని రైతు వ్యతిరేక విధానాల వల్ల ఆత్మహత్యలో ఏపీ దేశంలో మూడవ స్థానానికి వెళ్లిందన్నారు. ఎరువులు, పురుగుల మందుల విత్తనాలు ధరలు అమాంతంగా పెంచి రైతుల నడ్డివిరుస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో రైతులకు అందించిన సంక్షేమ పథకాలు, రైతు రథాలు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, సబ్సీడి పథకాలు పునరుద్దరిస్తామని హామిఇచ్చా ్చరు. కుందూనది చెంతనే ఉన్న రైతులకు సాగునీటికి ఇబ్బంది పడుతున్నారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుందూనదిని కెసికెనాల్‌కు అనుసంధానిస్తు సాగునీటికి ఇబ ్బందికరం లేకుండా చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచా ్చక పల్లెసీమలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని గ్రామ పంచాయితీలకు చెందిన రూ.8660 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దొంగలించిందని దీంతో గ్రామాలో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడ నిధులు లేని దుస్థితి నెలకొందన్నారు. సమావేశంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం సహకారం :సిఎం జగన్

## ముఖ్యమంత్రిని కలుసుకున్న పోలీసు ఉద్యోగుల సంఘం



సీఎం జగన్‌ను కలిసిన పోలీసు ఉద్యోగుల సంఘం నాయకులు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి క్షేత్ర స్ధాయి నుంచి ఉన్నత స్ధాయి వరకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.వీక్లీ ఆఫ్ సదుపాయాలు కార్యచరణకు చర్యలు అమలులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.పోలీసు ఉద్యోగులకు రూ.544 కోట్లు బకాయిలను సంబంధిత అధికార యంత్రాంగం సీఎం జగన్ ఆదేశాల మేరకు విడుదల చేసింది.ఈ సందర్భంగా సీఎం కార్యాలయంలో పోలీసు ఉద్యోగ సముచిత రీతిన సత్కరించారు.తమ సమస్యల పరిష్కారాని సీఎం జగన్ చేస్తున్న కృషిని,చర్యలను అభినందించారు.భారీగా బకాయిలు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.సామాజిక పోలీసులు అత్యంత బాధ్యతతో సేవలు అందిస్తున్నారని సీఎం జగన్ ఈ సందర్భంగా వారిని అభినందించారు.కోవిడ్ సంక్షోభ పరిస్ధితుల్లో , ప్రకృతి వైపరీత్యాల సందర్భంగాను, శాంతి భద్రతల సమస్యల విషయంలో పోలీసు బాధ్యత ప్రశంసనీయమన్నారు.ప్రజలు పోలీసులతో స్నేహపూర్వకంగా ఉండాలని సీఎం జగన్ కోరారు.ఫిర్యాదుదారుల పట్ల ప్రేమాభిమానాలు చేపించాలన్నారు.క్రైమ్ నియంత్రణలో ఏపీ పోలీసు నూతన సాంకేతికను అందిపుచ్చుకుని అమలు చేస్తున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.జాతీయ స్ధాయిలో ఏపీ పోలీసు స్కోచ్‌తో సహా పలు అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. సీఎం జగన్‌ను కలిసి వారిలో పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎండి మస్తాన్, ట్రెజరర్ ఎం.సోమశేఖరరెడ్డి,ఉప్పు శంకర్, కె.రామానాయుడు, బి.స్వర్ణలత, పి.శేషయ్య, సిహెచ్ హాజరత్తయ్య, డి.సురేష్, ఆర్,నాగేశ్వరరావు, జి,అక్కిరాజు, పి.ఓంకార్, కె,నాగిని,టి.మాణిక్యాలరావు ఉన్నారు

# ఆధునిక సాంకేతికపరిజ్ఞానం ఆర్థికాభివృద్ధికి దోహదం

## - ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ 55 వార్షికోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**బాపట్ల. మే22,ప్రభాతవార్త :** భారత దేశంలో 66 శాతం ప్రజా జీవనం వ్యవసాయ రంగంపై అధారపడి ఉందని,నేడు వ్యవసాయాన్ని పోషకాహార భద్రతే ప్రధానంగా పరిగణించి చేయడం శుభ పరిణామమని ఆ ంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్,ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాయ కులపతి ఎస్ ఆబ్దుల్ నజీర్ అన్నారు.స్ధానిక బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 55వ వార్షిక స్నాతకోత్సవ సభను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యా సంవత్సరంగా ప్రకటించి ప్రజలకు చిరుదాన్యాలను ఆహారంగా తీసుకోవలసిన అవశ్యకతను తెలియజేసిందన్నారు. చిరుధాన్యాలలో ఉండే ప్రోటీన్లు మనిషి ఆరోగ్యాన్ని మరింతగా వృద్ధి చేస్తాయన్నారు. ఈ చిరుధాన్యాల ఉత ్పత్తిలో కూడా భారత దేశ ముందంజలో ఉడటం సంతోషదాయకమన్నారు. ఈ పంటలపై మరింత దృష్టిపెట్టి చిరుధాన్యాల గ్రామాలను ఏర్పాటు చేయవలసిన అసరం ఎంతైనా ఉందన్నారు. అధునాతన సాంకేతికను సృష్టించుకుంటూ ,దాన్ని వినియోగించుకోవడంలో ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి మరువలేనిదన్నారు. నూతన సాంకేతికతతో గత ఏడాది 8 క్రొత్త వంగడాలను సృష్టించి చరిత్ర సృష్టించిందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానమే దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స ్థంబంగా నిలుస్తుందన్నారు.దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో 11వ స్థానాన్ని దక్కించుకుని అంచలంచెలుగా ఎదుగుతున్న విశ్వ విద్యాలయం నిర్వహాణ అభినందనీయమన్నారు. అత్యధిక సంఖ్యలో పోస్టు గ్రాడ్యూ యేషన్‌లో ఐసిఏఆర్ స్కాలర్షిప్పులను పొందటంలోవిద్యా ప్రమాణాలతో ఉన్నతస్ధానానికి తీసుకువెల్లిన భోధనా సిబ్బ ందిని ఆయన అభినందించారు. పెరుగుతున్న జానాభాకు ఆహారం అందించటం ఆహారం,పోషకాహారభద్రత కొరకు వ్యవసాయంలో మనకుఉన్న ప్రధాన సవాళ్ళయినపర్యావరణం ,గ్లోబల్ వార్మింగ్ పై వ్యవసాయం యొక్క ప్రభావాన్ని తగ్గించటం ,నీరుభూమి వనరులనుకాపాడుకోవడం చేయాలన్నారు. యువతనువ్యవసాయం వైపు మల్లించడానికి వ్యవసాయంలో యువతకుసమగ్ర చీడపీడల యాజమాన్యం ,బయో కంట్రోల్ ఏంజెట్స్,నానా టెక్నాలజీ.హైటెక్ హార్టికల్చర్,వర్టికల్ ఫార్మింగ్,అర్బన్ ఫార్మింగ్ పై శిక్షణలు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. నూతన విద్యా విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్లుకు విశ్వవిద్యాలయాల ద్వారా డిప్లోమా కోరు ్సలు,నైపుణ్య శిక్షణలు ఇవ్వబడతాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఐసిఏఆర్ డిసెంబర్3,2021 న అగ్రికల్చర్ యూనివర్శిటి ర్యాకింగ్ సిస్టం కింద జాతీయ ర్యాంకింగ్‌లనుప్రకటించగా 2020-21 సంవత్సరానికి జాతీయ స్ధాయిలో 11వ స్ధానం,రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 7వ స్థానాన్ని సముపార్జించుకుందన్నారు. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం జా జాతీయ స్ధాయిలో వ్యవసాయ పరిశోధన ,విద్య విభాగంలో స్కాచ్ సిల్వర్ అవార్డు 2022 స్కాచ్ అర్డర్ ఆఫ్ మెరిట్‌అవార్డు 84వ స్కాచ్ లో ఎఆర్‌ఎస్ విజయనగరం శాస్త్రవేత్తల బృందం జులై 16,2021న ఐసిఎఆర్ అవార్డు గిరిజన వ్యవసాయ వ్యవస్థలో అత్యుత్తమ పరిశోధన 2020కి ఫక్రుద్దిన్ అలీ అహామద్ అవార్డునుఅంద ుకుందన్నారు.ఆర్‌ఎఆర్‌ఎస్ తిరుపతిలో అభివృద్ధి చేయబడిన రెండు యంత్రాలు (మల్టి టాస్క్ టూల్ బార్ ,నాప్సాక్ వీడర్)వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ న్యూ ఢీల్లి ద్వారా వినూత ్న వ్యవసాయ యంత్రాలుగా ఎంపిక చేయబడ్డాయన్నారు.విశ్వవిద్యాలయం జాతీయస్ధాయిలో అనేకపురస్కారాలు అందుకున్నందుకుసహాకరించిన సిబ్బ ందికి,రా ష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాధాలుతెలియజేసారు.అనంతరం ఆగ్రికల్చర్ సైన్సెస్ లో అత్యుత్తమ పరిశోధనకులకు డాక్టర్ ఎం.వి రెడ్డి జాతీయఅవార్డు02023 ను డా.ఎ్రబహిమాలి అబూబకర్ సిద్దిక్ ప్రొఫెసర్ ఇన్సి ట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా స్టేట్ ఆగ్రికల్చర్ యూనివర్శిటి రాజేంద్రనగర్,హైదరాబాద్ వారికి ప్రధానం చేశారు. వ్యవసాయశాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకు వి.రామచంద్రరావు జాతీయపురస్కారం 2023 ను ప్రొఫెసర్ నాగేంద్రకుమార్‌సింగ్ నేషనల్ ప్రొఫెసర్ బిపి పాల్‌ఛైర్,నేషనల్ ఇన్సి ట్యూట్ ఫర్ కు అందచేశారు.అ దే విధంగా 939 మంది విద్యార్థులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.రామారావు,ఎపి లెజిస్లేటీవ్ కౌన్సిల్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




పిబిపిటి22: ఎం.విఎస్ ఆవార్డును ప్రొఫెసర్ జయశంకర్‌కు అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# భూకుంభకోణాలపై పోరాటం

≫ గొంతును బలంగా వినిపిస్తామన్నారు. జూన్ మాసంలో కర్నూలులో బిసి సామాజిక సభను నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 28న జరిగే మన్‌కీబాత్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని బిసి కాలనీల్లో ఏర్పాటు చేస్తామన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా అందాల్సిన రుణాలు, సబ్సిడీలు విడుదల చేసేలా పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. బుడగ జంగాలకు సర్టిఫికేట్ మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ కోలా ఆనంద్, బోర్డు ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనారాయణ, కిసాన్ మోర్చ జాతీయ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, రాజేష్, గడ్డం విజయ్‌కుమార్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు కందికట్ల రాజేశ్వరి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు, వివిధ మోర్చ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ ఇంట్లో మసాజ్ కేంద్రం - పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లో నిర్వహిస్తున్న పలు మసాజ్ సెంటరులపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఇక్కడ మసాజ్‌కు బదులుగా అశ్లీలత్తో కూడిన అంశాలు నిర్వహిస్తున్నారనే అభియోగంపై పోలీసులు గుర్తించి 19మందిని అదుపులోకి తీసుకున్నారు.వారిలో కొంతమంది సెక్ ్స వర్కర్లున్నట్లు సమాచారం.పోలీసులు దాడులు నిర్వహించిన ఒక మసాజ్ కేంద్రం పెనమలూరు పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కిశోర్‌దిగా గుర్తించారు.అతను తన సే ్నహితులతో కలిసి ఈ కేంద్రాన్ని తన ఇంట్లో నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో కిశోర్‌ను విచారణ పరిధిలోకి తీసుకోవాలని కృష్ణా జిల్లా ఎస్పీ జోసేప్ ఆదేశించారు.పెనమలూరు స్టేషన్ పరిధిలో తాడిగడప,ఇంజినీరింగ్ కాలేజీ దగ్గర.పోరంకిలో మసాజ్ కేంద్రాల్లో వ్యభిచారం జరుగుతుందనే అభియోగంప పోలీసులు ఈ దాడులు చేసారు.అయితే కొన్ని మసాజ్ కేంద్రాలకు పెడిక్యూర్ వంటి సేవలకు వచ్చిన విద్యావంతులైన మహిళలను పోలీసులు ఈ దాడుల్లో అరెస్ట్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

# రేషన్ డీలర్లతో మంత్రి గంగుల కమలాకర్ చర్చలు సఫలం



## సమ్మె విరమిస్తున్న ప్రకటన

## 22 సమస్యలపై 20 పరిష్కారానికి సానుకూలం

## గౌరవ వేతనం, కమీషన్ పెంపు సిఎం దృష్టికి తీసుకెళ్తాం

**హైదరాబాద్ మే 22, ప్రభాతవార్త:** పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సకాలంలో అందించవలసిన కనీస బాధ్యత, కర్తవ్యం తెలంగాణ ప్రభుత్వానికి ఎంతైతే ఉందో రేషన్ డీలర్లపై అంతే బాధ్యత ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం ఒక సామాజిక బాధ్యత అనే విషయాన్ని డీలర్లు మరవద్దని ఈ బాధ్యతను విస్మరించి రేషన్ బియ్యం పంపిణీకి ఆటకం కలిగించేలా రేషన్‌డీలర్లు సమ్మెకు పిలుపునివ్వడం బాధకరం అన్నారు. వచ్చేనెల 5వ తేది నుంచి రేషన్ డీలర్లు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సచివాలయంలో మంత్రి తెలంగాణ రేషన్ డీలర్ల ఐక్యకారాచరణ కమిటీతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు వినయ్‌భాస్కర్, పద్మాదేవేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, జెఏసి ఛైర్మన్ నాయికోటి రాజు, వైఎస్ ఛైర్మన్ రమేష్‌బాబు, కన్వీనర్ దుమ్మాటి రవీందర్, కో కన్వీనర్ గడ్డం మల్లిఖార్జున్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెఏసిసి ఇచ్చిన 22 డిమాండ్‌లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగ ఖఉందన్నారు. మొత్తం 22 సమస్యలపై 20 సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నామన్నారు. ఇందుకు సంబంధించి వారం రోజుల్లో ఉత్తర్వులను జారీ చేస్తామన్నారు. గౌరవ వేతనం, కమిషన్ పెంపు, ఈ రెండు సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

### సమ్మె విరమిస్తున్నాం

మంత్రి హామి మేరకు సమ్మెను విరమిస్తున్న మంత్రి సమక్షంలో జెఏసి ప్రతినిధులు ప్రకటించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌పై నమ్మకం ఉందని, ముఖ్యమంత్రి తమ సమస్యలను పరిష్కరిస్తారన్న నమ్మకంతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు.

# నాలా పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోండి: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మే 22, ప్రభాతవార్త:** నగరంలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం గుగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ప్రతిరోజు మేయర్ ఆఫీసుకు వస్తున్న ఫిర్యాదులపై జోనల్ కమిషనర్/ సిఇ ఎస్ఎన్‌డిపిలతో సీమక్షించారు. వర్షాకాలంలో ఎన్ఎస్‌డిపి కింద నాలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. నల్లకుంట పద్మకాలనీలో మూసి నాలా రిటైనింగ్ వాల్ కూలిపోవవడం ఘటనను సమీక్షించిన మేయర్ పది రోజుల్లో పనులు పూర్తిచేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పద్మాకాలనీ, వెజిటేబుల్ మార్కెట్, పాత రామాలయం, ఫీవర్ ఆసుపత్రి నుంచి నాలా ప్రవహిస్తుందన్నారు. నాగమయ్యకుంట నుంచి పద్మకాలనీ వద్ద ఏర్పాటు చేసిన రిటైనింగ్ వాల్ ప్రతి సంవత్సరం వరదలతో దెబ్బతింటుది. ఈ దెబ్బతిన్న వాల్ రీ కన్రస్ట్రక్షన్ కోసం డీ సిల్టింగ్ అనంతరం పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాలా పనులను అధికారులతో ప్రతి రోజు సమీక్షి చేస్తూ నిర్దేశిత సమయానికి ముందే పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నల్లకుంట పద్మకాలనీలో జరుగుతున్న నాలా పనులపై మేయర్‌కు వివరించారు. ఎస్‌ఎన్‌డిపి కింద నల్ల కుంట పద్మకాలనీలో 880 మీటర్ల నాలా వెడల్పులో రెండు స్ట్రెచ్‌లో నిర్మిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్మకాలనీ గురుదత్త స్కూల్ వద్ద 190 మీటర్ల పొడవు నాలాకు 71 మీటర్లు పూర్తి కాగా 119 మీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రెండవది హెరిటేజ్ నుంచి లెప్రసీ హాస్పిటల్ వరకు 690 మీటర్ల నాలా వెడల్పుకు 370 మీటర్లు పూర్తిగా కాగా 320 పురోగతితో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను వివరించారు. ఇక నుంచి ప్రతి రోజు ఎస్ఎన్‌డిపి పనులు, ఫిర్యాదులపై గుగుల్ మీట్, కాన్ఫరెన్సు నిర్వహిస్తామన్నారు.

# సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో సిఐడి కొత్త ఒరవడి

## సిఇఐఆర్ పోర్టల్‌తో నెల రోజుల వ్యవధిలో 1,016 ఫోన్లు బాధితులకు అందజేత

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి కొత్త ఒరవడిని సృష్టించింది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి నెల రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 1016 సెల్‌ఫోన్ చోరీల మిస్టరీని చేధించడంతో వాటిని బాధితులకు అందచేసింది. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సోమవారం మీడియా కు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను ఇటీవలే ప్రారంభి ంచడం తెలిసిందే. తెలంగాణ వరకు వస్తే ఈ పోర్టల్ గత ఏప్రిల్ నెల 13వ తేదీన ప్రారంభం కాగా దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ అమలు తెలంగాణలో మొద ట పైలట్ ప్రాజెక్టు నెల రోజుల ముందే చేబట్టారు. వాస్తవంగా ఈ పోర్టల్ ఈ నెల 17వ తేదీన దేశ వ్యాప్తంగా అధికారికంగా ప్రారంభమయ్యి ంది. కాగా తెలంగాణ వరకు వస్తే గత ఏప్రిల్ నెల 20వ తేదీ నుంచి మే నెల 22వ తేదీ వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16011 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందులో గుర్తించేందుకు అవకాశం వున్నవి 4226గా తేలింది. ఇదే సమయంలో 1016 ఫోన్లను ఆయా ప్రాంతాల లో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 24.05 శా తంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్‌లో 149 వుండగా, వరంగల్‌లో 91, కామారెడ్డిలో 79 వున్నాయి. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవ ంతంగా అమలులో సెక్యూరిటీ డిడిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి, సైబర్ క్రైం ఎస్పి లావణ్య జాధవ్ కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని అభినందించారు.

# జిఓ 111 ఎత్తివేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## కెసిఆర్‌ను కలిసిన ఎంపి రంజిత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 22:** హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి గుదిబండగా మారిన జీవో 111ను పూర్తిగా ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం సచివాలయంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో 111 జీవో పరిధిలోని 84 గ్రామాల ప్రజాప్రతినిధులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిఎం కెసిఆర్ 111 జీవోను ఎత్తివేసి, మాట నిలుపుకొన్నారని వారంతా సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కెఎస్ రత్నం, గుణేష్‌గుప్తా, శివారెడ్డిలతో పాటు 111 జీవో పరిధిలోని గ్రామాల మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గత మూడు దశాబ్దాల పాటు చేవెళ్ల ప్రాంత ప్రజల అభివృద్ధికి గుదిబండగా ఉన్న 111 జీవో ఎత్తి వెయ్యడం హర్షణీయమని రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. 111 జీవో ఎత్తి వెయ్యడంతో చేవెళ్ల,రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దాదాపు 84 గ్రామాల ప్రజలకు అనేక రకాలుగా లబ్ధి పొందనున్నట్లు ఆయన వెల్లడించారు.

# సర్కార్‌కు గుదిబండగా కార్పొరేషన్లు

## ఉక్కిరిబిక్కిరి చేస్తున్న అప్పులు

## నిలిచిపోయిన కార్యకలాపాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** తెలంగాణలో కార్పొరేషన్లు రాష్ట్ర సర్కార్‌కు గుదిబండగా తయారయ్యాయి. రాష్ట్ర అవసరాల కోసం కార్పొరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులు రోజు రోజుకూ భారమవుతూన్నాయి. బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా అప్పులు చేసేందుకు కేంద్రం విధించిన ఆంక్షల నేపథ్యంలో ఈ కార్పొరేషన్ల పరిస్థితి అయోమయంగా తయారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో పాటు, కార్పొరేషన్ల పేరుతో బడ్జెట్ వెలుపల అప్పులు చేసే అవకాశం లేక ఇప్పుడు వీటి కార్యాకలాపాలు దాదాపు నిలిచిపోయాయి. ఎఫ్ఆర్‌బిఎంకు సంబంధం లేకుండా ఉంటుందని బడ్జెట్ వెలుపల నుండి అదనంగా అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో రైతు బంధు, సాగు నీటి ప్రాజెక్టులతోపాటు, ఇతర అవసరాలకు అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్, హౌసింగ్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కారొ ్పరేషన్, కాళేశ్వరం కార్పొరేషన్ తదితర కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. గత ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా 94 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించారు.

ఈ కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఉంటూ అప్పులు తీసుకుంది. వాటిలో కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా 24 వేల కోట్ల రూపాయలు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ కోసం 20 వేల కోట్ల రూపాయలు, దేవాదుల కార్పొరేషన్ నుండి 20 వేల కోట్ల రూపాయలు, హౌసింగ్ కార్పొరేషన్‌కు 10 వేల కోట్ల రూపాయలు, పాలమూరు, రంగారెడ్డి కార్పొరేషన్ ద్వారా 10 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేసింది. ఇప్పుడా అప్పులన్నీ దాదాపు లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా చేరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం పోరాడుతా

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా


**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త :** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు మాట ఇస్తున్నా... లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం తమ పార్టీ తరుపున ఎన్ని పోరాటాలైన చేస్తామని, ప్రజలకు అండగా ఉంటామని వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల హామీ ఇచ్చారు. రైతుల కష్టాలు తెలిసిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలమూరు రైతుల బాగు కోసం పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాలని ఆకాక్షించారన్నారు. తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కేవలం రాజకీయ స్వలాభం కోసం, కమీషన్ల కోసం పనిచేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సోమవారం ప్రధాన ప్రతిపక్షాలు, పాలమూరు అధ్యయన వేదిక, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నాకు హాజరైన వైఎస్సార్‌టీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ షర్మిలమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో ఉన్న వైఎస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్, వైఎస్సార్‌టీపీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఎం.డి.ఇబ్రహీం, సీపీఎం, సీపీఐ నాయకులు, బీఎస్పీ నాయకులు, ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న, ప్రజా,కుల సంఘాల ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ప్రసంగిస్తూ... పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా తయారైందని మండిపడ్డారు.

గత ఎన్నికల్లో ఓట్ల లబ్ధి కోసం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను కుర్చీవేసుకొని నిర్మించి తీరుతామని హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమయ్యారని ఆమె ప్రశ్నించారు. ప్రాజెక్టులను రీడిజైన్ల పేరుతో కమీషన్లు సిఎం వెనుకేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. నీళ్లు నిధులు నియమాకాల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని పూర్తిగా విస్మరించారన్నారు.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత వాటిని పూర్తిగా విస్మరించారని అన్నారు. తాను ఇక్కడి మొగిలిగిద్ద వాసినేనని ఇక్కడ తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉందని ఆయన అన్నారు.

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ... స్థానిక ప్రజాప్రతినిధులకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌పై ఎలాంటి చిత్తశుద్ధిలేదని అన్నారు. కేవలం ప్రతిపక్షాలకు ప్రజా సంఘాలకు మాత్రమే ఇక్కడి ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని అందుకే రిజర్వార్ గురించి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు ఏకమై విమర్శిస్తుంటే అధికార పార్టీ నాయకులకు ఏం మాట్లాడాలో తెలియక అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, వైఎస్సార్టీపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ప్రజా, కుల సంఘాల నాయకులు, పాలమూరు అధ్యాయన వేదిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నాలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# దోపిడీ చేస్తున్న మిల్లులపై చర్యలు తీసుకోవాలి తెలంగాణ రైతు ఐక్యవేదిక డిమాండ్

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తరుగు పేరిట రైతులను దోపిడీ చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తప్పు, తాలూ పేరుతో తరుగు విధిస్తూ రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్ నర్సారెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ తాలు పేరుతో క్వింటాలుకు 5 నుండి 7 కిలోల వరకూ రైస్ మిల్లర్లు తరుగు తీయడం దారుణమన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను ఇష్టానుసారం దోచుకుం టున్నారని ఆరోపించారు. అక్రమాలను అడ్డుకోవాల్సి న అధికారులు, ప్రజా ప్రతి నిధులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేకూరుస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ఐపిఎల్‌లో ఇక నేటినుంచి ప్లేఆఫ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్ ముగింపుదశకు చేరుతోంది. సీజన్‌లో లీగ్‌దశ మ్యాచ్‌లు అన్నీ ముగిసాయి. ఇక నేటినుంచి ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు తెరలేస్తుంది. పాయింట్లపట్టికలో టాప్‌నాలుగులో నిలవడంద్వారా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాటపట్టాయి. టాప్‌టూలో నిలిచిన గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్లమధ్య చెన్నైలోని చేపాక్ స్టేడియంలో క్వాలిఫయర్ వన్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టుకి మాత్రం క్వాలిఫయర్2లో ఆడేందుకు మరోఛాన్స్ ఉంటుంది. పాయింటన లపట్టికలో టాప్2లో నిలిచిన ఈ రెండుజట్లకు మాత్రమే సెకండ్‌ఛాన్స్ ఉంటుంది. ఇకమూడు నాలుగుస్థానాల్లో ఉన్న లక్నో సూపర్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య బుధవారం రాత్రి ఏడున్నరకు చేపాక్‌లోనే ఎలిమినేటర్‌మ్యాచ్ ఉంటుంది.

ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్2లో ఆడుతుంది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం రాత్రి క్వాలిఫయర్‌వన్‌లో ఓడిన జట్టు ఎలిమినేటర్‌మ్యాచ్‌లో గెలిచిన టీమ్ మధ్య క్వాలిఫయర్2 మ్యాచ్‌జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఓడిన టీమ్ ఇంటిబాట పట్టనుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్‌వన్ విజేతతో ఈనెల 28న ఆదివారం ఫైనల్‌లో తలపడుతుంది. ఈ క్వాలిఫయర్2 ఫైనల్ మ్యాచ్‌కు అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది.



ఫైనల్ మ్యాచ్‌కూడా రాత్రి 7.30 గంటలకు జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

**ప్లే ఆఫ్స్ అర్హత మాటీమ్‌కు లేదు: ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్**

ఆర్సీబీ టీమ్‌కు ప్లేఆఫ్స్‌లో ఆడే అర్హత రాకపోవచ్చని కెప్టెన్ డుప్లెసిస్ ముందే చెప్పాడు. గుజరాత్ టైటాన్స్‌తో ముందురోజు జరిగిన మ్యాచ్‌లో బెంగళూరుటీమ్ 197 పరుగులుచేసినా పరాజయం చవిచూసింది. ప్లేఆఫ్స్‌కి అర్హత సాధించాలంటే తప్పక గెలిచేమ్యాచ్ కావడంతో విరాట్‌కోహ్లీ పట్టుదలగా ఆడి 101 పరుగులుచేసాడు. కానీ బౌలర్లు తేలిపోవడంతో ఛేదనలో శతకం బాదిన శుభమన్‌గిల్‌మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే గుజరాత్‌ను గెలిపించాడు. దాంతో బెంగళూరు ఇంటిబాట పట్టింది. లీగ్‌దశలో నిష్క్రమించడంపై కెప్టెన్ డుప్లెసిస్ స్పందించాడు. హైదరాబాద్‌పై గెలిచిన తర్వాత గుజరాత్‌తోమ్యాచ్‌కి ముందు ఆర్సీబీపై అంచనాలుపెరిగిపోయాయి. టేబుల్‌టాప్ గుజరాత్‌తో ఢీకొంటున్నామని మాకు తెలుసు.కానీ గత రెండుమ్యాచ్‌ల్లో లభించిన జోష్‌ని ప్లేఆఫ్స్‌కి చేరేందుకు ఉపయోగించ లేకపోయాం. గుజరాత్‌లాంటి స్ట్రాంగ్ టీమ్‌తో తలపడేటపుడు అత్యుత్తమ ప్రదర్శన కనబరచాల్సి ఉంటుంది. కానీ నిజాయితీగా చెప్పాలంటే ఐపిఎల్ 2023లో ఉన్న బెస్ట్‌టీమ్స్ జాబితాలో లేం. కానీ లక్కీగా మాకు కొన్ని విజయాలు వచ్చాయి. అయితే ఓవరాల్‌గా చెప్పాలంటే మాత్రం ప్లేఆఫ్స్‌కి వెళ్లే అర్హత మాకులేదు అని డుప్లెసిస్ అన్నాడు. ఈసీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఏడు మ్యాచ్‌ల్లో మాత్రమే విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో ఆరోస్థానంతో ఈ సీజన్‌ని ఆర్సీబీ ముగించింది.



## డబ్ల్యుటిసి ఫైనల్‌కు హేజిల్‌వుడ్ జోష్

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వచ్చేనెల ఏడునుంచి 11 వరకూ ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఫైనల్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్‌జట్టులోని సగంమంది ప్లేయర్లు మంగళవారం అక్కడికి వెళుతున్నారు. మరికొందరు ఆటగాళ్ల ఈనెల 28వతేదీ ఐపిఎల్ ఫైనల్‌ముగిసాక అక్కడికి చేరుకుంటారు. మరోవైపు ఆసీస్‌టీమ్‌నుంచి కూడా డబ్ల్యుటిసి ఫైనల్‌కి ప్రకటించిన టీమ్‌పై అప్‌డేట్ వచ్చింది. ఐపిఎల్ 2023 సీజన్‌మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సాధించాడు. కాలిమడమ గాయంతో ఈ ఏడాది ఆరంభంలో భారత్‌తో సిరీస్‌కి దూరంగా ఉన్న హేజిల్‌వుడ్ ఐపిఎల్ 2023సీజన్‌లోను ఆర్సీబీ తరపున కేవలంమూడు మ్యాచ్‌లే ఆడాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లోను కలిపి వేసిన ఓవర్లు తొమ్మిది మాత్రమే. అయితే ప్రస్తుతం హేజిల్‌వుడ్ పూర్తిఫిట్‌నెస్ సాధించాడని ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు వెల్లడించింది. నెట్స్‌లో బౌలింగ్‌చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చింది. డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపైనే యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్‌తో ఆసీస్ తలపడనున్నది. జూన్ 16 నుంచి జులై 31వరకూ యాషెస్ సిరీస్ జరుగుతుంది.

## కోహ్లీ మోకాలికి గాయం



**బెంగళూరు:** ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మోకాలికి గాయం అయింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయ్ శంకర్‌క్యాచ్ కోసం విరాట్‌కోహ్లీ డైవ్‌చేసాడు. ఈ క్రమంలో ఆతని మోకాలికి గాయం కావడంతో మైదానం వీడి మ్యాచ్ ముగిసేవరకూ డగౌట్‌లోనే కూర్చున్నాడు. ఈ మ్యాచ్‌లో చివరికి బెంగళూరు టీమ్ ఆరువికెట్ల తేడాతో గుజరాత్‌చేతిలో ఓటమి పాలయింది. అలాగే సీజన్‌నుంచి కూడా నిష్క్రమించింది. మ్యాచ్‌లో కోహ్లీ 61 బంతుల్లోనే 101 పరుగులుచేయడంతో బ్యాటింగ్ చేసిన టీమ్ ఐదు వికెట్ల నష్టానికి 197 పరుగులుచేసింది. అనంతరం ఛేదనలో శుభ్‌మన్‌గిల్ 52బంతుల్లోనే 104 పరుగులుచేయడంతో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. గిల్‌తోపాటు దూకుడుగా ఆడి అర్థసెంచరీ నమోదుచేసిన విజయ్‌శంకర్ 53పరుగులుచేసాడు. వికెట్‌కోసం ఫీల్డింగ్‌లో డైవ్‌చేసి కోహ్లీ గాయపడ్డాడు. అయితే అదేమీ అంత పెద్ద గాయం కాదని బెంగళూరుకోచ్ సంజయ్ బంగర్ వెల్లడించారు. కోహ్లీ మోకాలికి గాయం అయింది. కానీ అంత సీరియస్‌కాదు. నాలుగురోజుల్లోనే కోహ్లీ రెండుసెంచరీలుచేసాడు. ఒకమ్యాచ్‌లో 40 ఓవర్లపాటు ఆతడు బ్యాటింగ్, ఫీల్డింగ్‌చేస్తూ ఉన్నాడు. శారీరకంగా అలిసిపోయాడని, ఆందోళన అవసరం లేదని సంజయ్‌బంగార్ చెప్పాడు.

## పిచ్చి పోస్టులతో ఆర్సీబీ ఫ్యాన్స్ పైశాచికం

### శుభ్‌మన్‌గిల్, సోదరి షానీగిల్‌పై అసభ్య పోస్టులు



**బెంగళూరు:** అభిమానుల ఆగడాలు హద్దుమీరుతున్నాయి. ఆర్సీబీ ఓటమికి గుజరాత్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ కారణమని తేల్చేసుకున్న ఆర్సీబీ అభిమానులు జుగుప్సాకరమైన ట్రోలింగ్‌కు దిగారు. తమ ఆటగాళ్లనేకాకుండా అసాధారణ ప్రతిభచూపించిన ప్రత్యర్థి ఆటగాడిని సోషల్‌మీడియా వేదికగా టార్గెట్‌చేసారు. ఆతని చావును కోరడమే కాకుండా కుటుంబసభ్యులపైనా జుగుప్సాకరమైన రీతిలో కామెంట్లుపెట్టారు. ఈ సైకోల వ్యవహారం ఇపుడు హాట్ టాపిక్‌గా మారింది. మ్యాచ్ ఆరంభంలో బాగానే ఉఆన్న తర్వాత శుభ్‌మన్‌గిల్ ఆర్సీబీ పతనాన్ని శాసించాడు. ఆర్సీబీ సారథి డుప్లెసిస్ కూడా గిల్‌ను త్వరగా ఔట్‌చేసి ఉంటే మ్యాచ్ మాదేనని చెప్పాడు. గిల్ దూకుడును తట్టుకోలేని కొందరు సైకో ఫ్యాన్స్ ఆతడిని సోషల్‌మీడియాలో టార్గెట్‌చేసారు. ఆతని సోదరి షానీల్‌గిల్‌పైనా రాయలేని పదాలతో దూషణకు దిగారు. ఓకారు యాక్సిడెంట్‌కు సంబంధించినఫోటోషేర్‌చేసి ఈకారులో గిల్ ఉంటే బాగుండేది అంటూ పోస్టులు పెట్టారు. మరికొందరైతే గిల్ నువ్వు, నీట్రాన్స్ జెండర్‌సోదరి తలలు తెగిపడాలి. ఈ రోజునుంచి గుర్తుపెట్టుకో నీజీవితంలో అన్నీ అపశకునాలే అంటూ కొందరు పోస్టులు పెడుతూ మాశాపాలే నీ నాశనానికి బీజం వేస్తాయంటూ మరికొందరు దారుణంగా కామెంట్లు పోస్టుచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి షానీల్‌గిల్ బికినీ వేసిన ఫోటోను షేర్‌చేస్తూ ఖలిస్తానీ ఉగ్రవాది అని దూషించారు.

## రాజస్థాన్ రాయల్స్‌లో టైగర్ గ్లోబల్స్ పెట్టుబడి!



**జైపూర్:** ఐపిఎల్‌లో సక్సెస్‌ఫుల్ జట్లలో ఒకటిగా ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు అమెరికాకు చెందిన టైగర్‌గ్లోబల్ కంపెనీ సిద్ధం అయింది. ఈ ఫ్రాంచైజీకి ఏకంగా 650 మిలియన్ డాలర్ల విలువ కట్టిన ఈ కంపెనీ 40 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ముందుకు వచ్చింది. ఈడీల్ మరికొన్ని రోజుల్లోనే పూర్తవుతుందని అంచనా. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలో మరో షేర్ హోల్డర్ యుకెకు చెందిన మనోజ్ బదాలే ఉన్నారు. ఆయన వద్ద ఈఫ్రాంచైజీలో ఏకంగా 60శాతం షేర్లు ఉన్నాయి. ఈ మనోజ్‌బదాలేలో డైరెక్టుగా లేదా పరోక్షంగా 40 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని న్యూయార్క్‌లోని టైగర్ గ్లోబల్ నిర్ణయించింది. టైగర్ గ్లోబల్ ఇటీవలికాలంలో భారత్‌లోని వివిధ కంపెనీలపై ఫోకస్‌పెట్టింది. ఫ్లిప్‌కార్ట్, జోమాటో వంటికంపెనీల్లో పెట్టుబడులు పెట్టింది. చాలాకాలంగా ఐపిఎల్‌లోకూడా పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారం విస్తరించాలనిచూస్తోంది. ఈదిశగానే రాజస్థాన్ రాయల్స్‌తో ఈ డీల్ ఫైనల్‌చేసుకున్నట్లు సమాచారం. గతంలో 2021లో యుఎస్‌కు చెందిన రెడ్‌బర్డ్ క్యాపిటల్స్ రాజస్థాన్‌రాయల్స్‌లోని కొన్ని షేర్లు కొనుగోలుచేసింది. తాజా ఒప్పందంతో రాజస్థాన్ విలువ మరింత పెరుగుతందేమో చూడాలి.

## టిసిఎస్‌కు రూ.15వేల కోట్ల ఆర్డర్

**ముంబై, మే 22:** ప్రభుత్వ యాజమాన్యంలోని అతిపెద్ద టెలికం సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నేతృత్వంలోని కన్సార్టియం భారీ ఆర్డర్ చేజిక్కించుకుంది. మే 22, 2023న దాదాపు రూ.15వేల కోట్ల విలువైన అడ్వాన్స్ పర్చేజ్ ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రకటించింది. అమెరికా, యూకే మార్కెట్ మందగించిన



సమయంలో దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారు అతి పెద్ద డీల్ కుదుర్చుకున్నారు. దేశవ్యాప్తంగా 4జి నెట్‌వర్క్ విస్తరణ అమలు ప్రణాళికలో ఉన్నట్లు స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. కన్సార్టియంలో టాటా గ్రూప్ టెలికం గేర్ మేకింగ్ కంపెనీ తేజస్ నెట్‌వర్క్స్ ఉంది. ఇది రేడియో యాక్సెస్ నెట్‌వర్క్స్ పరికరాలను సరఫరా చేయడానికి, సర్వీసింగ్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. టిసిఎస్‌తో పాటు ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర రక్షణ ఐటిఐ లిమిటెడ్‌కి కూడా ఎపిఒ జారీచేయబడింది. ఈ ఒప్పందం టిసిఎస్‌కి ఆదాయాన్ని పెంచుతున్నప్పటికీ, ఇతరులతో జతకట్టడం కారణంగా మార్జిన్ తగ్గుతుందని తెలుస్తోంది. బిఎస్‌ఎన్‌ఎల్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా జరిగిన మూడో అతిపెద్ద ఒప్పందం ఇదని తెలుస్తోంది. దీనికి ముందు అమెరికా, బ్రిటన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. జులై 2022లో కేంద్ర మంత్రి వర్గం బిఎస్‌ఎన్‌ఎల్ పునరుద్ధరణకు రూ.1.64 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో రూ.43,964 కోట్ల నగదు మద్దతు, రూ.1.20 లక్షల కోట్ల నగదు రహిత సహకారం ఉన్నాయి. పునరుద్ధరణ ప్యాకేజీలో బిఎస్‌ఎన్‌ఎల్ సేవల నాణ్యతను మెరుగుపరచడం, బ్యాలెన్స్ షీట్‌ను తగ్గించడం, భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్‌తో విలీనం ద్వారా ఫైబర్ రీచ్‌ను విస్తరించడం అనే మూడు ప్రధాన అంశాలున్నాయి.

## రూ.50వేలు మించితే పాన్ తప్పనిసరి: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 22:** నగదు నిర్వహణలో భాగంగానే రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నామని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. 2016లో నోట్ల రద్దు తర్వాత వ్యవస్థలోకి



వేగంగా నగదును చొప్పించడంలో భాగంగానే రూ.2వేల నోటును తీసు కొచ్చినట్లు వివరించారు. నోట్ల మార్పిడికి తగ్గిన ఏర్పాట్లు చేసుకోవాలని బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు సోమవారం మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. సెప్టెంబరు 30 నాటికి చాలా వరకు రూ.2వేల నోట్లు ఖజానాకు చేరతాయని తాము ఆశిస్తున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. నోట్ల మార్పిడి సమయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బిఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బిఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు హడావుడి పడాల్సిన అవసరం లేదని సూచించారు. నాలుగు నెల సమయం ఉందని, ప్రజలు దీన్ని సీరియస్‌గా తీసుకొని నోట్లన్నీ వాపస్ చేస్తారనే ఉద్దేశంతోనే అంత సమయం ఇచ్చామని తెలిపారు. కొందరు వ్యాపారులు గత కొంత కాలం నుంచే రూ.2వేల నోట్లను తిరస్కరిస్తున్నారన్నారు. ఉపసంహరణ ప్రకటన తర్వాత అది మరింత ఎక్కువై ఉంటుందని పేర్కొన్నారు. రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో చేసే డిపాజిట్లకు పాన్ సమర్పించాలనే నిబంధన ఇప్పటికే ఉన్నట్లు శక్తికాంత దాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ నిబంధన రూ.2వేల నోట్ల డిపాజిట్లకూ వర్తిస్తుందని స్పష్టం చేశారు. నేటి నుంచి బ్యాంకుల్లో నోట్ల మార్పిడి ప్రక్రియ ప్రారంభమవుతుందని కూడా ఆయన తెలిపారు. రూ.2వేల నోట్ల స్థానంలో ఇతర నోట్లను ఇచ్చేందుకు తగినంత నగదు అందుబాటులో ఉంచామన్నారు. ఉపసంహరణ వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తక్కువని తెలిపారు. చలామణిలో ఉన్న కరెన్సీలో రూ.2వేల నోట్ల వాటా కేవలం 10.18 శాతం మాత్రమేనని వెల్లడించారు. రూ.1000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టనున్నారని వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని కొట్టిపారేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డులు లేకుండా డిపాజిట్లను అనుమతిస్తే, నల్లధనాన్ని ఎలా గుర్తిస్తారనే ప్రశ్నకు దాస్ స్పందించారు. డిపాజిట్ల విషయంలో ఇప్పటికే అవలంబిస్తున్న నిబంధలనే రూ.2వేల నోట్ల డిపాజిట్లకూ వర్తింపచేయాలని బ్యాంకులకు సూచించినట్లు తెలిపారు.

## వాణిజ్యం

### రూ.2వేల నోట్లతో బంగారం కొనుగోళ్లు

**ముంబై, మే 22:** విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బంగారం కొనుగోలు విముఖత చూపిస్తున్నారు. ఇటీవల కాలంలో చూస్తే బంగారం కొనుగోలు పెరిగినధరల నేపథ్యంలో గణనీయంగా తగ్గాయి. అయితే తాజాగా ఆర్‌బిఐ తీసుకున్న రూ.2వేల నోట్ల ఉపసంహరణ నిర్ణయం మళ్లీ బంగారం కొనుగోళ్లను పెంచుతుందని నిపుణులు భావిస్తున్నారు. అందుకు బంగారం కొనుగోలు చేయడాన్ని ఒక మార్గంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు వేల రూపాయల నోట్లతో బంగారాన్ని కొనుగోలుచేస్తామని, బంగారు షాపు యజమానులతో బేరసారాలుచేస్తున్నారు. ఇక ఇదే అదునుగా బంగారం షాపు యజమానులు బ్లాక్‌లో డబ్బులు దాచిన బడాబాబుల నుంచి అదనంగా పిండే ప్రయత్నాలు మొదలుపెట్టిరు. షాపుల యజమానులు సహకరిస్తే దీంతో ఆర్‌బిఐ ఇచ్చిన గడువు ముగిసేలోగా బంగారం



కొనుగోళ్లు బాగా పెరుగుతాయని ఒక అంచనా. నిన్నమొన్నటి వరకు విపరీతంగా పెరిగిన బంగారం ధరలతోబంగారం కొనుగోళ్లు అంటేనే దూరం పారిపోయిన వాళ్లు ఇప్పుడు ఆర్‌బిఐ తీసుకున్న సంచలన నిర్ణయం దెబ్బకు బంగారం కొనుగోళ్లపై ఫోకస్ పెడుతున్నారు. ఇప్పటికే పలువురు బంగారం కొనుగోళ్లకు రూ.2వేల నోట్లు ఇస్తే 5శాతం నుంచి 10 శాతం వరకు అదనంగా తీసుకున్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం బంగారం ధరలు 62వేల రూపాయల వరకు ఉంటే తాజా రూ.2వేల నోట్ల మార్పిడి దెబ్బకు ఆ కష్టమర్లకు బంగారం ధర షాపుల యజమానులు వసూలు చేస్తున్న అదనపు ఛార్జీలతో కలిపి రూ.66వేలవరకు పడుతుందని తెలుస్తుంది. సాధారణంగా బంగారం కొనుగోలు చేసే వారు రూ.2లక్షలలోపు బంగారం, వెండి ఆభరణాలను, వస్తువులను కొనుగోలు చేస్తే అందుకు పాన్, ఆధార్‌సమర్పించాల్సిన అవసరంలేదు. ఈ క్రమంలో బంగారం షాపులలో లెక్క దొరక్కుండా రూ.2వేల నోట్ల మార్పిడికి చాలా మంది బడా బాబులు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కొద్దిసేపట్లోనే కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 234 పాయింట్లు లాభపడి 61,963.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 111 పాయింట్లు లాభపడి 18,314.40 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, ఐటిసి, టైటాన్, మారుతీ సుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు క్షీణించాయి. గ్లాండ్‌ఫార్మా షేరు విలువ గత రెండు సెషన్లలో 33శాతానికిపైగా క్షీణించింది. ఇంట్రాడేలో 861 రూపాయల వద్ద యేడాది కనిష్టానికి చేరింది. చివరికి 16.12 శాతం నష్టపోయి 893.85 రూపాయల వద్ద నిలిచింది.

## రష్యాకు 11 రెట్లు పెరిగిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, మే 22:** ఈ యేడాది ఏప్రిల్‌లో భారత్ నుంచి రష్యాకు వస్తువుల ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని గణాంకాలు వెల్లడించాయి. ఇంజినీరింగ్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ తాజా డేటా ప్రకారం గత నెలలో మన దేశం నుంచి రష్యాకు జరిగిన ఎగుమతుల విలువ భారత్ కరెన్సీలో సుమారు రూ.1,107 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు రూ.97 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో అమెరికా, చైనా మార్కెట్లకు భారత్ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయి. అమెరికాకు ఇంజినీరింగ్ ఎగుమతులవిలువ 25శాతం తగ్గాయి. చైనాకు 15.5శాతం పడిపోయాయి. ఇక రష్యా తర్వాత ఓమన్ దేశానికి భారత్ నుంచి ఇంజినీరింగ్ ఎగుమతులు రెండింతలు పెరిగి రూ.1,276




కోట్లకు చేరుకుంది. మొత్తంగా భారత్ నుంచి ఇంజినీరింగ్ ఎగుమతులు ఈయేడాదిలో క్రమంగా తగ్గుతున్నాయి. ఏప్రిల్‌లో ఈ ఎగుమతులు 7.15శాతం పడిపోయాయని ఎగుమతి ప్రమోషన్‌కౌన్సిల్ పేర్కొంది. రాగి, సంబంధిత ఉత్పత్తులు, బాయిలర్లు, పంపులు, వాల్వ్‌లు, ఎయిర్‌కండిషనర్ మెషినరీ, ఆటో విడిభాగాలు, విద్యుత్ యంత్రాలు సానుకూల వృద్ధిని సాధించాయి. ఇనుము, ఉక్కు, ఉక్కు ఉత్పత్తులు, అల్యూమినియం, జింక్, నికెల్, సీసం, ద్విచక్ర వాహనాలు, ఆటో టైర్లు వంటివి ప్రతికూల వృద్ధిని చూశాయి.

## రుణాన్ని చెల్లించనున్న అనిల్ అంబానీ!

**ముంబై, మే 22:** ఒకప్పుడు భారత వ్యాపార ప్రపంచంలో వెలుగువెలిగిన అంబానీ సోదరుడు అనిల్ కుప్పకూలటం అందరికీ తెలిసిందే. ఇదే సమయంలో సోదరుడు ముఖేష్ మాత్రం తన వ్యాపారాలను అనేక రెట్లు పెంచుకున్న దేశంలో అగ్రగామి వ్యాపారవేత్తగా కొనసాగుతున్నారు. తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ విదర్భ ఇండస్ట్రీస్ పవర్ రుణదాతలకు తన లోన్స్ క్లియర్ చేయడానికి రూ.1,200 కోట్ల వన్-టైమ్ సెటిల్‌మెంట్‌ను ప్రతిపాదించిందని అంతర్గత వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ వార్త నేపథ్యంలో రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు సోమవారం బిఎస్‌ఇలో లాభపడ్డాయి. రుణాల చెల్లింపునకు రిలయన్స్ పవర్ వన్-టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌కు గ్లోబల్ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ వెర్డే పార్ట్‌నర్స్ అంగీకరించినట్లు తెలిసింది. రిలయన్స్ పవర్ సెప్టెంబరు 2022లో రూ.1200 కోట్ల వరకు రుణాన్ని పొందేందుకు వెర్డే పార్ట్‌నర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. జూన్ 2021లో వెర్డే పార్ట్‌నర్స్ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో




రూ.550 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఈ సంస్థ అనేక ఇరత పవర్ కంపెనీల్లో కూడా తన పెట్టుబడులను కలిగి ఉంది. రిలయన్స్ పవర్ ప్రతిపాదన ప్రకారం యాక్సిస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర సహా రుణదాతలకు రిలయన్స్ పవర్ రూ.1200 కోట్లు చెల్లించాల్సి ఉంది. విదర్భ ఇండస్ట్రీస్ బ్యాంకుల నుంచి విదేశీకరెన్సీలతో పాటు దేశీయ కరెన్సీల్లో టర్మ్ లోన్స్ పొందింది. మార్చి 31, 2022నాటికి రిలయన్స్ పవర్ మొత్తం రుణ బకాయిలు రూ.2,216.43 కోట్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps